




www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక
Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
హైదరాబాద్ | 11 శనివారం | జనవరి 2025 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:3 సంచిక: 116
Navabhoomi daily fallows..







## తెలంగాణ ఆదివాసీలపై సీఎం రేవంత్ వరాల జల్లు

- ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశం
- కొమురం భీమ్ జయంతి, వర్ధంతిలను అధికారిక ఉత్సవంగా నిర్వహించాలి
- ఐటీడీఏ ప్రాంతాలకు జనాభా ప్రాతిపదికన ప్రత్యేక కోటాలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపునకు చర్యలు
- స్పెషల్ డ్రైవ్ కింద ఇందిర జలప్రభ ద్వారా ఉచితంగా బోర్లు వేసేందుకు చర్యలు చేపట్టాలి..సోలార్ పంపుసెట్లు ఉచితంగా అందించాలి



హైదరాబాద్-నవభూమిబ్యూరో
తెలంగాణ రాష్ట్రంలోని ఆదివాసీ ప్రాంతాలు, ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆదివాసీ సంఘాలు, ప్రజా ప్రతినిధులతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాల ప్రతినిధులు విద్య, ఉద్యోగావకాశాలు, రోడ్లు, రవాణా, సాగు, తాగునీటి వంటి పలు అంశాలు, సమస్యలను ముఖ్యమంత్రికి విన్నవించారు. ఆదివాసీల కోసం ఇప్పటికే చేపట్టిన పలు విషయాలను ప్రస్తావిస్తూ వారు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. కొముురం భీమ్ జయంతి, వర్ధంతిలను అధికారిక ఉత్సవంగా నిర్వహించాలని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అలాగే పలు అంశాలపై అధికారులకు సూచనలిచ్చారు. ఐటీడీఏ ప్రాంతాలకు జనాభా

## రవీంద్ర జడేజా రిటైర్మెంట్..?

- జడేజా ఇన్‌స్టాగ్రామ్ వేది కగా షేర్ చేసిన ఫొటో నెట్టింట వైరల్
- 8వ నెంబర్ జెర్సీ ఫొటోను జడే జా ఇన్‌స్టా వేదికగా అప్‌లోడ్
- టీ20 ప్రపంచకప్ 2024 విజయానంతరం పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు
- వన్డే, టెస్ట్‌ల్లో మాత్రం కొనసాగుతున్న జడేజా పేలవ ప్రదర్శన



న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో
అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికేందుకు టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా సిద్ధమయ్యాడా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. తాజాగా జడేజా ఇన్‌స్టాగ్రామ్ వేది కగా షేర్ చేసిన ఫొటో నెట్టింట వైరల్‌గా మారింది. తన 8వ నెంబర్ జెర్సీ ఫొటోను జడే జా ఇన్‌స్టా వేదికగా పంచుకున్నాడు. ఎన్నడూ లేని విధంగా జడేజా తన జెర్సీని సోషల్ మీడియా వేదికగా పంచుకోవడం చర్చనీయాం శమైంది.అంతర్జాతీయ టెస్ట్‌లకు వీడ్కోలు పలికేందుకు జడేజా సిద్ధమయ్యాడనే చర్చ మొదలైంది. టీ20 ప్రపంచకప్ 2024 విజయానంతరం పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన జడేజా.. వన్డే, టెస్ట్‌ల్లో మాత్రం కొనసాగుతున్నాడు. ఇటీవల అతను పేలవ ప్రదర్శన కనబరుస్తున్నాడు.

**అందుకే ఓడాం: గౌతమ్ గంభీర్"అందుకే ఓడాం: గౌతమ్ గంభీర్"**

ఆస్ట్రేలియా పర్యటనలో అటు బ్యాటర్‌గా.. ఇటు బౌలర్‌గా విఫలమయ్యాడు. ఈ పర్యటనలో 3 మ్యాచ్‌లు ఆడిన జడేజా 4 వికెట్లు మాత్రమే తీసి 135 పరుగులే చేశాడు. దాంతో ఈ సిరీస్‌ను టీమిండియా 1-3తో ఆసీస్‌కు కోల్పోయింది. వన్డేల్లోనూ చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయడం లేదు. ఈ క్రమంలోనే అతను రిటైర్మెంట్ ప్రకటించేందుకు సిద్ధమ య్యాడనే ప్రచారం ఊపందుకుంది.
ఈ ప్రచారానికి తగ్గట్లు జడేజా జెర్సీ ఫొటోను పంచుకోవడం హాట్ టాపిక్‌గా మారింది. ఈ ఫొటోపై అభిమానులు తమదైన శైలిలో కామెంట్ చేస్తున్నారు. హ్యాపీ రిటైర్మెంట్ డే జడేజా అని విష్ చేస్తున్నారు.ఇంగ్లండ్‌తో 3 వన్డేల సిరీస్, ఛాంపియన్స్ ట్రోఫీ 2025లకు ఎంపికయ్యే భారత జట్లలో జడేజా కు చోటు దక్కదనే ప్రచారం కూడా ఊపం దుకుంది. అతనికి బదులు అక్షర్ పటేల్ ను తీసుకోనే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వస్తు న్నాయి. ఈ క్రమంలోనే జడేజా తన రిటైర్మెం ట్‌పై తుది నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు 80 టెస్ట్‌లు ఆడిన జడేజా 3, 370 పరుగులు చేసి 323 వికెట్లు పడగొట్టాడు.

## కేటీఆర్‌పై మరో కేసు


- ఏసీబీ విచారణ అనంతరం బంజారాహిల్స్‌లోని బీఆర్ఎస్ కార్యాలయం వరకు అనుమతి లేకుండా ర్యాలీ
- ట్రాఫిక్ పోలీసుల ఫిర్యాదు మేరకు కేటీఆర్‌తోపాటు గెల్లు శ్రీనివాస్, బాల్క సుమన్, మున్నె గోవర్ధన్, క్రిశాంక్, జైసింహాలపై కేసు
- అనుమతి లేకుండా ర్యాలీ తీసి వాహనదారులకు ఇబ్బంది కలిగించడమే కాకుండా ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించారని ట్రాఫిక్ పోలీసుల ఫిర్యాదు



హైదరాబాద్-నవభూమిబ్యూరో
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై హైదరాబాద్ బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. గురువారం ఏసీబీ విచారణ అనంతరం బంజారాహిల్స్‌లోని బీఆర్ఎస్ కార్యాలయం వరకు అనుమతి లేకుండా ర్యాలీ నిర్వహించారని ట్రాఫిక్ పోలీసులు ఫిర్యాదు చేశారు. ట్రాఫిక్ పోలీసుల ఫిర్యాదు మేరకు కేటీఆర్ తోపాటు గెల్లు శ్రీనివాస్, బాల్క సుమన్, మున్నె గోవర్ధన్, క్రిశాంక్, జైసింహా, తదితరులపై 305, r/w 62 బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదైంది. కాగా, ఫార్ములా ఈ రేస్ కేసులో గురువారం కేటీఆర్‌ను ఏసీబీ అధికారులు దాదాపు 7 గంటలపాటు విచారిం చారు. విచారణ అనం తరం ఏసీబీ ఆఫీసు నుంచి బంజారాహిల్స్‌లోని బీఆర్ఎస్ ఆఫీస్ వరకు కేటీఆర్ ర్యాలీగా వెళ్లారు. అయితే, అనుమతి లేకుండా ర్యాలీ తీసి వాహనదా రులకు ఇబ్బంది కలిగించడమే కాకుండా ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించినందుకు కేటీఆర్‌పై ట్రాఫిక్ పోలీసులు ఫిర్యాదు చేశారు. మరోవైపు, గురువారం విచారణ అనంతరం బయటకు వచ్చిన కేటీఆర్ ఏసీబీ ఆఫీస్ దగ్గర మీడియాతో మాట్లాడుతుండగా డీసీపీ అడ్డుకున్నారు. ఇక్కడ మాట్లాడొద్దని.. పార్టీ ఆఫీసుకు వెళ్లి ప్రెస్‌మీట్ పెట్టి మాట్లాడుకోవాలని కేటీఆర్‌కు ఆయన సూచించారు. దీంతో మీడియాతో మాట్లాడితే మీకెందుకు భయపమంటూ డీసీపీపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ తర్వాత

## లాక్‌డౌన్ భయం లేదు

- చైనా వైరస్ దెబ్బకు లాక్ డౌన్ ఉండదని కేంద్రం క్లారిటీ
- ఇప్పటికే బయటపడుతున్న హెచ్ఎంపీవీ వైరస్ కేసులు
- వైరస్ వ్యాప్తిని అంచనా వేస్తున్న ఐసీఎంఆర్
- కేంద్రం కూడా అప్రమత్తంగా ఉండాలని సూచనలు
- అసత్య ప్రచారాలను నమ్మొద్దని పీఐబీ సూచనలు



న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో
చైనా వైరస్ హెచ్ఎంపీవీ ప్రభావం భారత్ లో కనిపిస్తోంది. ఇప్పటికే బెంగళూరులో రెండు, అహ్మదాబాద్‌లో ఓ కేసు నమోదయ్యాయి. చైనా వైరస్ లక్షణాలతో ఆస్పత్రుల్లో చేరిన చిన్నారుల నుంచి సేకరించిన శాంపిల్స్ ను ల్యాబ్స్‌కు పంపి పరీక్షలు చేస్తున్నారు. వైరస్ వ్యాప్తిని ఐసీఎంఆర్ అనుక్షణం అంచనా వేస్తూ కేంద్రానికి తగు సూచనలు చేస్తోంది. దీంతో కేంద్రం కూడా రాష్ట్రాల్ని అప్రమత్తంగా ఉండాలని సూచిస్తోంది. ఇలాంటి సమయంలో చైనా వైరస్ మరింత విజృంభించే అవకాశం ఉందని, దీంతో కేంద్రం గతంలో విధించినట్లుగా మరోసారి లాక్ డౌన్ విధిస్తుందన్న చర్చ జోరుగా సాగుతోంది. చైనాలో వైరస్ ప్రభావానికి సంబంధించిన పలు వీడియోలు కూడా సోషల్ మీడియాలో దర్శనమిస్తు న్నాయి. దీంతో భారత్ లోనూ ఒక్కసారిగా ఈ వైరస్ విరుచుకుపడే ప్రమాదం ఉందని, దీంతో కేంద్రం కూడా లాక్ డౌన్ కు మొగ్గు చూపుతుందనే ప్రచారం జరుగుతోంది.

## ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ

హైదరాబాద్-నవభూమిబ్యూరో: తెలంగాణలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలకు బీజేపీ అభ్యర్థులను ప్రకటించింది. అందరి కంటే ముందుగానే 3 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించి ప్రత్యర్థి పార్టీలకు బీజేపీ షాక్ ఇచ్చింది. రాష్ట్రంలో ఒక గ్రాడ్యుయేట్, రెండు టీచర్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు నిర్వహిం చాలని ఎన్నికల సంఘం ప్రకటన జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు నిజామాబాద్-ఆదిలాబాద్- కరీంనగర్- మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి పేరును బీజేపీ ఖరారు చేసింది. నిజామాబాద్-అదిలాబాద్-కరీంనగర్- మెదక్-టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్క కోమరయ్య పేరును ప్రకటించింది. అలాగే వరంగల్- ఖమ్మం-నల్గొండ టీచర్స్



ఎమ్మెల్సీ అభ్యర్థిగా సర్వోత్తం రెడ్డిని కాషాయం పార్టీ ప్రకటించింది. అన్ని ప్రధాన పార్టీల కంటే ముందే తమ అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ.. ప్రచారంలోనూ దూకుడు పెంచేలా కసరత్తు చేస్తోంది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మెరుగైన స్థానాలు సాధించడంతో ఎమ్మెల్సీ ఎన్నికలపైనా ప్రస్తుతం ఫోకస్ పెట్టింది. ముందుగానే అభ్యర్థులను ప్రకటించి ప్రజల దృష్టిని ఆకర్షించేలా చేస్తోంది. ఈ మూడు స్థానాలను సైతం కైవసం -2లో




## రోడ్డు ప్రమాదంలో ఐదుగురి మృతి

సూర్యాపేట-నవభూమిప్రతినిధి: చివ్వెంల మండలం ఐలాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి చెందారు. వీరు ఒడిశాలోని రాయగడ ప్రాంత కూలీలు.మరో 16 మందికి గాయాలయ్యాయి. కూలీలు కూలి పనుల కోసం హైదరాబాద్‌కు వెళ్తుండగా ఆగి ఉన్న లారీని ప్రైవేటు బస్సు ఢీకొంది. గాయపడిన వారంతా సమీప ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

## కూటమికి వరుస దెబ్బలు

- తిరుమల ఘటన కూటమికి నష్టమేనంటున్న విశ్లేషకులు
- ప్రధాని మోడీ రూ.2 లక్షల కోట్ల పనులకు శంకుస్థాపనచేసిన ఆనందం క్షణాల్లో ఆవిరి
- ప్రపంచబ్యాంకు,ఏడీబీ బ్యాంకు నుండి వేల కోట్ల అప్పులు తెచ్చి, రాజధానిని నిర్మిస్తున్నా తొక్కిసలాట ఘటనతో ఘనత వెనక్కి



అమరావతి-నవభూమిబ్యూరో
ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు అయింది. అయితే కూటమి ప్రభుత్వం ఈ ఏడు నెలలలో చేసింది చేస్తోంది చాలానే ఉంది. అయితే సర్కార్ కి మైలేజ్ దక్కే కీలక సమయంలో సరిగ్గా అనూహ్య సంఘటలకు చోటు చేసుకుంటున్నాయి. దాని కంటే ఎక్కువగా ఇతర అంశాలే జనంలోకి పోతున్నాయని అంటున్నారు. దానికి ఉదాహరణలు కూడా కళ్ళకు కట్టినట్లుగా కనిపిస్తున్నాయని చెబుతున్నారు. విశాఖలో దాదాపుగా రెండు లక్షల పది వేల కోట్లతో భారీ పెట్టుబడులను ఏపీలో కూటమి ప్రభుత్వం సాధించింది. అది ఒక పెట్టుబడుల పండుగగా ప్రధాని మోడీ సమక్షంలో సాగింది. విశాఖలో ప్రధాని మోడీ అటెండ్ అయిన ఈ సభ ఫుల్ సక్సెస్ అయింది. అయితే దాని గురించి మాట్లాడుకునే అవకాశం ఇవ్వకుండా తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మరణించడంతో మొత్తం వ్యవహారం ఆ వైపు టర్న్ అయింది. ఒక్కసారిగా ప్రభుత్వం డిఫెన్స్ లో పడిపోయింది. దాంతో గుక్క తిప్పుకునేలోగా వేగంగా పరిణామాలు జరిగిపోయాయి. మరో వైపు చూస్తే తిరుపతిలో తొక్కిసలాట ఘటన

## వాస్తవాల దర్పణం నవభూమి

- ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య
- ప్రభుత్వానికి, ప్రజలకు పత్రికలు వారధిగా ఉండాలి
- నవభూమి దినపత్రిక దూరదృష్టి కొనియాడిన ఎమ్మెల్యే కోరం

**ఇల్లెందు జనవరి 10 నవభూమి ప్రతినిధి:** నవభూమి దినపత్రికలో ప్రతిరోజు వస్తున్న వార్తలు వాస్తవాల దర్పణం అని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కొనియాడారు. నవభూమి దినపత్రిక 2025 క్యాలెండర్ ను శు క్రవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య ఇల్లెందులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండాలని అన్నారు. నవభూమి దినపత్రికలో వస్తున్న వార్తలు ఎంతో దూరదృష్టితో, వాస్తవాలకు దగ్గరగా ఉన్నాయని కొనియాడారు. అందుకే రాష్ట్రంలో నవభూమి దినపత్రిక రోజు రోజుకూ ప్రజాధరణతో వెలుగొందుతున్నదని అన్నారు. నవభూమి దినపత్రిక క్యాలెండర్ ను ఎంతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారని ఈ సందర్భంగా పత్రికా యాజమాన్యాన్ని కొనియాడారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో నవభూమి దినపత్రిక ప్రతినిధులు తుమ్మలపల్లి ప్రసాద్, పసుమర్తి లక్ష్మణరావు, లారీ యాజమానుల సంఘం నాయకులు వడియాల చిట్టిబాబు, నేలవెల్లి నర్సింహారావు, కౌన్సిలర్ కొక్కు నాగేశ్వరరావు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే కోరం స్వగ్రామం టేకులపల్లి మండలం కోయగూడెం గ్రామంలో ఎమ్మెల్యే కోరం సతీమణి కోరం లక్ష్మీ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఇక్కడ ఆవిష్కరణలో సీనియర్ జర్నలిస్ట్, నవభూమి టేకులపల్లి మండల రిపోర్టర్ ధర్మపురి





శ్రీనివాసాచారి, ఇల్లెందు టౌన్ రిపోర్టర్ పసుమర్తి లక్ష్మణరావు లు పాల్గొన్నారు.

## చెవిరెడ్డికి అరెస్టు తప్పదా!?

- చెవిరెడ్డి కేసును కొట్టివేయాలన్న క్వాష్ పిటిషన్‌ను కొట్టేసిన హైకోర్టు
- ఏపీ హైకోర్టులో వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డికి ఎదురుదెబ్బ
- చెవిరెడ్డిపై నమోదైన పోక్సో కేసును కొట్టివేయాలన్న పిటిషను కొట్టివేత
- సుప్రీంకోర్టును ఆశ్రయించిన చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి
- యర్రావారిపాలెం మండలానికి చెందిన బాలికపై అత్యాచారం జరిగిందని చెవిరెడ్డి ఆరోపణ: దీనిపై చెవిరెడ్డిపై ఫోక్సో కేసు నమోదు



అమరావతి-నవభూమిబ్యూరో
హైకోర్టు ఇప్పుడు చెవిరెడ్డి క్వాష్ పిటీషన్ పిటిషనును హైకోర్టు కొట్టి వేయడంతో పోలీసులు ఆయనను అరెస్టు చేసేందుకు ప్రయత్నించవచ్చని అంటున్నారు. ఏపీ హైకోర్టులో వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డికి ఎదురుదెబ్బ తగిలింది. ఆయనపై నమోదైన పోక్సో కేసును కొట్టివేయాలని వేసిన పిటిషనును హైకోర్టు కొట్టివేసింది. దీంతో చెవిరెడ్డి అరెస్టుకు పోలీసులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లైంది. మరోవైపు హైకోర్టు తీర్పుపై చెవిరెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించే అవకాశాలు ఉన్నాయంటున్నారు. తిరుపతి జిల్లా యర్రావారిపాలెం మండలానికి చెందిన 14 ఏళ్ల బాలికపై అత్యాచారం జరిగిందని మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డితోపాటు ఆయన అనుచరులు, వైసీపీ నాయకులు ఆరోపించారు. దీనిపై బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదుతో చెవిరెడ్డిపై బాలలపై లైంగిక నేరాల నిరోధం (పోక్సో)తోపాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, ఐటీ చట్టాల కింద కేసులు నమోదు చేశారు. ప్రతిపక్ష నేతగా ఉన్న గొంతు అణచివేసేందుకే ప్రభుత్వం తప్పుడు కేసులు నమోదు చేసిందని, ఎఫ్ఐఆర్ రద్దు చేయాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటీషనును విచారించిన హైకోర్టు చెవిరెడ్డికి షాకిస్తూ ఆయన పిటిషనును డిస్మిస్ చేస్తూ శు క్రవారం తీర్పునిచ్చింది. %ూశ్రీంశీ =ఝు౦% - ప్రపంచంలో అత్యధికంగా తినే పండ్లు ఏంటో తెలుసా..! బాలికపై అత్యాచారం జరిగిందని చెవిరెడ్డితోపాటు వైసీపీ నేతలు సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. ఈ నేపథ్యంలో వైసీపీ అధినేత జగన్ కూడా బాలిక కుటుంబాన్ని పరామర్శించారు. అయితే బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించిన



# నాకు ఆ భూమితో సంబంధం లేదు.. బీర్ల అయిలయ్య షాకింగ్ కామెంట్స్



**యాదాద్రి -నవభూమి:** తనపై మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత చేసిన ఆరోపణలు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సవాల్ చేశారు. నిరూపించకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటావా.? అని ప్రతి సవాల్ విసిరారు. యాదాద్రి జిల్లాలో బీర్ల అయిలయ్య పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో బీర్ల అయిలయ్య మాట్లాడుతూ... గొంగిడి సునీత మతి స్థిమితం కోల్పోయి ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. బీర్ల అయిలయ్య బదులు నీళ్ల అయిలయ్య అని ఆలేరు ప్రజలు తన పేరు మార్చారని అన్నారు. కొలనుపాక ల్యాండ్ ఇష్యూతో తనకు సంబంధం లేదని అన్నారు. తన బినామీలు ఎవరో నిరూపించాలని సవాల్ విసిరారు. 150 డాక్యుమెంట్లలో తన అనుచరుల పేర్లలో ఒక్కటి ఉన్నా రాజీనామా చేస్తానని అన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ తప్పు చేసిండు కాబట్టే ప్రశ్నించానని అన్నారు. బీసీ ఎమ్మెల్యేను కాబట్టే ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. దమ్ముంటే పది రోజుల్లో నిరూపించాలి....బహిరంగ చర్చకు రావాలని అన్నారు. ఎర్రగడ్డకు వెళ్లి చూపించుకో.. రెఫర్ చేస్తానని బీర్ల అయిలయ్య విమర్శించారు.

## తెలంగాణలో ఇండ్లు లేనివారికి 'స్పెషల్' గుడ్‌న్యూస్.. మంత్రి పొంగులేటి



**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణలో ఇండ్లులేని పేదలకు రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ వినిపించింది. నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ప్రక్రియను ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్న ప్రభుత్వం.. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా సర్వే నిర్వహిస్తోంది. ఆ సర్వే కూడా 95 శాతం పూర్తికాగా.. అతిత్వరలోనే నిర్మాణ ప్రక్రియ మొదలుపెట్టనున్నట్టు ప్రభుత్వం చెబుతోంది. ఈ క్రమంలోనే.. మరో కీలక అప్డేట్ ఇచ్చారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఫిర్యాదు కోసం ప్రత్యేక వెబ్ సైట్ తీసుకొచ్చినట్టు తెలిపారు.తెలంగాణలో ఇండ్లులేని నిరుపేదలకు రేవంత్ రెడ్డి సర్కార్ మరో తీపికబురు వినిపించింది. ఇండ్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ఇప్పటికే నిర్ణయించింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. రెండు దశల్లో ఇండ్ల పంపిణీ చేయాలని నిర్ణయించిన ప్రభుత్వం.. మొదటగా మాత్రం స్థలాలు ఉన్నవారికి ఇండ్లు మంజూరు చేయనున్నట్టు ప్రకటించింది. రెండో దశలో మాత్రం ఇండ్ల స్థలంతో పాటు ఇండ్ల కూడా నిర్మించి ఇస్తామని ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు సర్కార్ కసరత్తు కూడా చేస్తోంది. లబ్ధిదారుల ఎంపిక కోసం సర్వే చేపట్టగా.. దాదాపు 95 శాతం పూర్తయింది. త్వరలోనే ఇదిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియను కూడా ప్రారంభించనున్నట్టు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ఈ క్రమంలోనే మరో కీలక అప్డేట్ కూడా ఇచ్చారు.

ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపిక విషయంలో పారదర్శకంగా ఉండాలన్న లక్ష్యంతో రేవంత్ రెడ్డి సర్కార్.. మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ విషయంలో ఫిర్యాదుల కోసం ఇందిరమ్మ ఇండ్ల గ్రీవెన్స్ మాడ్యూల్‌ను తీసుకొచ్చామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఏమైనా సమస్యలు ఎదురైతే వెంటనే.. %ఱఅఎఱ-తీఖఎఖఱఅఎశ్రీబ్.వశ్రీఖఅస్త్రఖఖ.ఔశజ.ఱఅ% అనే వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయొచ్చని తెలిపారు. ఈ ఫిర్యాదుపై ఎప్పటికప్పుడు తీసుకున్న చర్యల వివరాలు ఫిర్యాదుదారుని మొబైల్‌కు మెసేజ్ ద్వారా తెలిజేస్తారని మంత్రి తెలిపారు.గ్రామాల్లో ఎంపీడీవో, పట్టణాల్లో మున్సిపల్ కమిషనర్ ద్వారా సంబంధిత అధికారులకు ఫిర్యాదు వెళ్తుందని.. వాళ్లు వెంటనే ఆ ఫిర్యాదుపై దృష్టి సారిస్తారమని మంత్రి పొంగులేటి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఎలాంటి మధ్యవర్తులకు చోటివ్వకుండా.. అర్హులైన వారికే ఇండ్లు మంజూరయ్యేలా పారదర్శకంగా చర్యలు తీసుకుంటుందన్నారు. వీలైనంత త్వరితగతిన ఇండ్ల నిర్మాణ ప్రక్రియను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.ఇదిలా ఉంటే.. తెలంగాణలో ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన ఈనెల 8వ తేదీ నాటికి హైదరాబాద్ మినహా 32 జిల్లాలలో 95 శాతం పూర్తికాగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 88 శాతం పూర్తయినట్టు తెలుస్తోంది. త్వరలోనే లబ్దిదారుల ఎంపిక పూర్తిచేసి ఇండ్ల నిర్మాణానికి చేపట్టాల్సిన కార్యాచరణపై దృష్టి సారించాలని.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులు సూచించారు. అర్హులైన లబ్దిదారులకే ఇండ్లు అందేలా తగిన జాగ్రత్తలు తీసుకోవా లన్నారు.మొదటి విడతలో నివాస స్థలం ఉన్నవారికి ఇండ్లు నిర్మించి ఇస్తామని.. రెండో దశలో ప్రభుత్వమే నివాస స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తుందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరించారు. మొదటి విడతలో వికలాంగులు, ఒంటరి మహిళలు, అనాధలు, వితంతువులు, ట్రాన్స్ జెండర్లు, సఫాయి కార్మికులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు.

## షాకింగ్ న్యూస్.. పది అడుగుల లోతులో పడ్డ భారీ ట్రక్

**హైదరాబాద్-నవభూమి:** నగరంలోని ఓ ప్రాంతంలో పదే పదే రోడ్డు కుంగుబాటుకు గురవుతోంది. ఎన్ని సార్లు రోడ్డు వేసినప్పటికీ అదే ప్రాంతంలో వరుసగా రోడ్డు కుంగుబాటుకు గురవడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఆ ప్రాంతంలో నడిచి వెళ్లాలంటేనే ప్రజలు వణికిపోయే పరిస్థితి.. ఎక్కడ రోడ్డు కుంగుబాటుకు గురవుతుందో.. ఎలాంటి ప్రమాదం జరుగుతుందో అని స్థానికులు భయపడిపోతున్నారు. తాజాగా ఈరోజు (శుక్రవారం) కూడా భారీ శబ్ధంతో రోడ్డు కుంగిపోయింది. దీంతో ప్రజలు భయంతో అక్కడి నుంచి పరుగులు తీశారు. ఇంతకీ ఆ రోడ్డు ఎక్కడ.. అక్కడ పరిస్థితి ఏంటి.. తాజాగా జరిగిన ఘటన ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. నగరంలోని గోషామహల్‌లో మరోసారి చాక్నావాడికి నాలా కుంగుబాటుకు గురైంది. దారుసలామ్ రోడ్డు నుంచి చాక్నావాడికి వెళ్లే రోడ్డులో ప్లైవుడ్ దుకాణాల ముందు నాలా కుంగింది. గతంలో కుంగిన నాలా పనులు కొనసాగుతుండగా ప్రక్కనే ఉన్న మరో నాలా కుంగుబాటుకు గురైంది.

ఈ సమయంలో నాలాపై ఉన్న క్రషర్ లారీ అందులో పడిపోయింది. దాదాపు పది అడుగుల లోతులో భారీ ట్రక్కు దిగబడిపోయింది. అయితే ట్రక్కులో ఉన్న లారీ డ్రైవర్ సురక్షితంగా బయటపడ్డారు. పెను ప్రమాదం తప్పడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. ఇప్పటికే చాక్నావాడికి నాలా కుంగుబాటుకు గురవడం ఇది మూడో సారిగా చెప్పుకోవచ్చు. అయితే ప్రతీసారి ఇలా నాలా కుంగుబాటుకు గురవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అతిపురాతనమైన నాలా కావడంతో కుంగినట్లుగా స్థానికులు చెబుతున్నారు. నాలా మొత్తాన్ని పునరుద్దరించాలని ఎన్నిసార్లు చెప్పినా అధికారులు పట్టించుకోకపోవడం వల్లే ఇలా వరుసగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు మండిపడుతున్నారు. అంతే కాకుండా ప్రతీ సారి నాలా కుంగడంతో ఆ ప్రాంతంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని చెబుతున్నారు. ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని.. కానీ ఇలా జరిగి ఎవరైనా ప్రాణాలు కోల్పోతే ఎవరు బాధ్యత వహిస్తారని అక్కడి స్థానికులు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే అధికారులు స్పందించి నాలా పునరుద్దరణ పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**బ్రాండ్ ఏపీ ముందుకెళ్తోంది**

కాగా గత ఏడాది అక్టోబర్‌లో చాక్నివాడికి వెళ్లే మార్గంలో భారీగా రోడ్డు కుంగింది. ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. అంతుకు ముందు 2022లో కూడా ఇదే ప్రాంతంలో నాలా కుంగింది. భారీ శబ్ధంతో నాలా కుంగడంతో భూకంపం వచ్చిందేమో అని స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఆ సమయంలో పదుల సంఖ్యలో వాహనాలు అందులో పడిపోయాయి.

# పంట వేసినా వేయకున్నా, ఆ భూములకు కూడా రైతు భరోసా.. సీఎం రేవంత్ కీలక నిర్ణయం..!



**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణలో అన్నదాతలకు రైతు భరోసా కింద.. ఎకరానికి రూ.12 వేల పెట్టుబడి సాయం అందించేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమైంది. జనవరి 26న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల హామీలతో పాటు రైతు భరోసా పథకాన్ని అమలు చేయనున్నారు. ఈ మేరకు.. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో సీఎం రేవంత్ రెడ్డి కీలక సమావేశం నిర్వహించారు. అయితే.. ఈ సమావేశంలో రైతు భరోసా గురించి కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి కీలక సూచనలు చేశారు.తెలంగాణ రైతులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన రైతు భరోసా పథకం అమలుకు రేవంత్ రెడ్డి సర్కార్ ముహూర్తం ఖరారు చేసిన విషయం తెలిసిందే. జనవరి 26వ తేదీన రైతు భరోసాతో పాటు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ హామీలను కూడా అమలు చేయేనున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి ఇటీవలే ప్రకటించారు. కాగా.. ఈరోజు (జనవరి 10న) సచివాలయంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా.. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీపై కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి కీలక సూచనలు చేసినట్టు తెలుస్తోంది.ఈ క్రమంలోనే రైతు భరోసా అమలుపై సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. రైతు పంట వేసినా.. వేయకున్నా.. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరానికి రైతు భరోసా కింద పెట్టుబడి సాయం అందించాలని కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ప్రతి మండలంలోని ఎమ్మార్వో, ఏఈవో.. లబ్దిదారుల ఎంపిక ప్రక్రియలో భాగస్వాములుగా ఉండాలని రేవంత్ రెడ్డి సూచించారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా చెల్లించాలని తెలిపిన సీఎం రేవంత్.. సాగు అక్కరకు రాని భూములకు మాత్రమే పెట్టుబడి సాయం ఇవ్వకూడదని కలెక్టర్లకు స్పష్టం చేశారు. అలాంటి సాగు యోగ్యంకాని భూములను గుర్తించి రైతు భరోసా నుంచి మినహాయించాలని కలెక్టర్లను సీఎం రేవంత్ ఆదేశించారు.

రియల్ ఎస్టేట్‌కు సంబంధించిన భూములు, లే అవుట్ స్థలాలు, నాలా కన్వర్ట్ అయిన భూములు, మైనింగ్ స్థలాలు, గోదాములు నిర్మించిన స్థలాలు, వివిధ ప్రాజెక్టులకు ప్రభుత్వం సేకరించిన భూముల వివరాలను ముందుగానే సేకరించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల రెవెన్యూ రికార్డులు, సంబంధిత విభాగాల రికార్డులన్నీ క్రోడీకరించుకోవాలన్నారు. వీటితోపాటు విలేజ్ మ్యాప్‌లను పరిశీలించి అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి.. ధ్రువీకరించుకోవాలని అధికారులను రేవంత్ రెడ్డి ఆదేశించారు.

వ్యవసాయ యోగ్యంకాని భూముల జాబితాలను పక్కాగా తయారు చేసి గ్రామ సభల్లో ప్రచురించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఆ భూముల గురించి గ్రామ సభల్లో చర్చించి రైతులకు వెల్లడించాలన్నారు. ఎలాంటి అనుమానాలు అపోహలకు తావు లేకుండా రైతు భరోసాను అమలు చేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.ఇదిలా ఉంటే.. సమావేశంలో కలెక్టర్లపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లలో వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటనలు చోటుచేసుకోవటంపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. ప్రభుత్వం డైట్ ఛార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలు పెంచినా ఇలాంటి ఘటనలు జరగటం వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కలెక్టర్లు పర్యవేక్షణ చేయకపోవడమే ఇలాంటి ఘటనలకు కారణం అవుతున్నాయన్నారు. ఇక నుంచి వారం వారం ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లను కలెక్టర్లు సందర్శించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# తెలంగాణలో మరో ఎన్నికల సంబురం..



**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల జరిగే అవకాశం ఉండగా.. అంతకుముందే ఎమ్మెల్సీ ఎన్నికలు కూడా జరగనున్నాయి. రాష్ట్రంలోని మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనుండగా.. అందులో రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు కాగా.. ఒకటి పట్టభద్రులు ఎమ్మెల్సీ. అయితే.. ఈ మూడు ఎమ్మెల్సీ స్థానాలకు బీజేపీ తమ అభ్యర్థులను ప్రకటించింది. ఈ మేరకు తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి.. అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. తెలంగాణ మరో ఎన్నికల సంబురానికి సిద్ధమవుతోంది. రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించ నున్నారు. ఇందులో రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీలతో పాటు ఒకటి పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి. కాగా.. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం రాజకీయ పార్టీలు సంసిద్ధమవుతున్నాయి. అయితే.. ఈసారి అన్ని పార్టీల కంటే ముందే.. బీజేపీ సిద్ధమవుతోంది. ఇందులో భాగంగానే.. ఈ మూడు ఎమ్మెల్సీ స్థానాల కోసం బీజేపీ తన అభ్యర్థులను ప్రకటించేసింది. ఈ మేరకు శుక్రవారం (జనవరి 10న) బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి.. ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లను విడుదల చేశారు.నల్గొండ- ఖమ్మం- వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సరోత్తం రెడ్డి, కరీంనగర్- మెదక్- ఆదిలాబాద్- నిజామాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్కా కొమరయ్యను ప్రకటించగా.. కరీంనగర్- మెదక్- ఆదిలాబాద్- నిజామాబాద్ పట్టభద్రుల అభ్యర్థిగా కిషన్ రెడ్డి ప్రకటించారు. బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ఆదేశాలతో అభ్యర్థులను ప్రకటించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి వెల్లడించారు.

అయితే... కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ, నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల స్థాయి ఉపాధ్యాయ నియోజకవర్గం ఎమ్మెల్సీల పదవీకాలం ఈ ఏడాది మార్చి 29వ తేదీతో ముగియనుండగా.. ఆయా స్థానాల్లో ఎన్నికల కోసం ఇప్పటికే ఓటరు నమోదు ప్రక్రియ ప్రారంభమైంది. ఈ ఎన్నికలకు సంబంధించి ఫిబ్రవరిలో ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉండనుందని అంచనాలు వేస్తున్నారు.అయితే.. ఫిబ్రవరిలోనే ఎన్నికలు జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో బీజేపీ అధిష్ఠానం ముందుగానే తమ అభ్యర్థులను ప్రకటించింది. మరోవైపు 12 జిల్లాల నుంచి ఓటు హక్కు కోసం మొత్తం 28 వేల మందికి పైగా ఉపాధ్యాయులు, అధ్యాపకులు దరఖాస్తు చేసుకోగా.. పరిశీలన అనంతరం మొత్తం 22,554 మంది ఓటర్లతో ముసాయిదా ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం ఫైనల్ చేసింది. అర్హులైన ప్రతి ఒక్కరూ తిరిగి ఓటరుగా నమోదు చేసుకోవాల్సిందేనని.. గతంలో ఓటు ఉన్నా మరోసారి ఓటు నమోదు చేసుకోవాల్సిందేనని ఎన్నికల అధికారులు స్పష్టం చేసింది.

# తెలంగాణ ఆదివాసీలపై సీఎం వరాల జల్లు

(1వపేజీ తరువాయి)ప్రాతిపదికన ప్రత్యేక కోటాలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపునకు చర్యలు తీసుకోవాలి. స్పెషల్ డ్రైవ్ కింద ఇందిర జలప్రభ ద్వారా ఉచితంగా బోర్లు వేసేందుకు చర్యలు చేపట్టాలి. ఆదివాసీ రైతుల వ్యవసాయ బోర్లకు సోలార్ పంపుసెట్లు ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకోవాలి. ఆదివాసీ గూడాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి అని సీఎం రేవంత్ ఆదేశించారు. ఇంద్రవెల్లి అమరుల స్తూపాన్ని స్మృతి వనంగా మార్చాలని, అమరుల కుటుంబాలకు ఇండ్లు మంజూరు చేయడం వంటి చర్యలు ఇప్పటికే తీసుకున్నాం. రాజకీయంగానూ ఆదివాసీలకు న్యాయం చేస్తూ ముందుకు వెళుతున్నాం. అలాగే ఆదివాసీలు విద్య, ఉద్యోగ, ఆర్థిక అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామన్నారు సీఎం రేవంత్. ఆదివాసీల మాతృ భాషలో విద్యను అందించడం, గోండు భాషలో ప్రాథమిక విద్యను అందించే అంశంపై అధ్యయనం చేసి నివేదిక అందించాలి. ఆదివాసీల కోసం ప్రత్యేకంగా స్టడీ సర్కిల్, మౌలిక సదుపాయాలను వెంటనే మంజూరు చేస్తున్నాం. విదేశాల్లో చదువుకునే ఆదివాసీ విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్ షిప్పులకు సంబంధించి పెండింగ్ బిల్స్ క్లియర్ చేయాలి. ఇప్పటికే మంజూరైన బీఈడీ కళాశాలకు టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ ఆదేశించారు. ఆదివాసీ రాయి సెంటర్లకు భవనాలు నిర్మించేందుకు అధ్యయనం చేసి నివేదిక తయారు అందించాలి. కేస్లాపూర్ జాతరకు నిధులు మంజూరుకు చర్యలు తీసుకోవాలి. ఉద్యమాల్లో ఆదివాసీలపై పెట్టిన కేసులు తొలగించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రి ధనసరి సీతక్క, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే వెద్మ బొజ్జు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆదివాసీ సంఘాల నేతలు ఆత్రం సక్కు, గోడం గణేష్, మేస్రం మనోహర్, మర్స్ కోల తిరుపతి, టేకం భాస్కర్, జుగున్క దేవు సర్మేది, కొడప హన్నుపటేల్, ఆద అమృతరావు, మేస్రం మోతీరాం, ఆత్రం సుగుణ, ప్రొ. గుమ్మడి అనురాధ, ప్రొ. అప్క నాగేశ్వర రావు, ప్రొ. రేగ రాజేందర్, ప్రొ. సిదం కిశోర్, సిదం జగ్ను, ఆత్రం లక్ష్మణ్, సోయం భీంరావు, సిదం అర్జు, బుర్సా పోచయ్య, మేస్రం గంగారాంతో పాటు పలువురు ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## కేటీఆర్‌పై మరో కేసు

(1వపేజీ తరువాయి)అక్కడ్నుంచి తెలంగాణ భవన్‌కు వెళ్లిపోయారు. ఇది ఇలావుండగా, ఏసీబీ విచారణ అనంతరం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. ఏసీబీ అధికారులు అడిగిన ప్రశ్నలే మళ్లీ మళ్లీ అడిగారని.. అలా 82 ప్రశ్నలు అడిగారని చెప్పారు. రాజకీయ కక్షతోనే తనపై తప్పుడు కేసు పెట్టించారని ఏసీబీ అధికారులకు కూడా అర్థమైందన్నారు. కేసులో ఎలాంటి విషయం లేదని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ఫార్ములా ఈ రేస్ అనేదాన్ని తొలిసారి ఇండియాకు తీసుకొచ్చామని కేటీఆర్ తెలిపారు. హైదరా బాద్‌లో కొనసాగించాలని భావించామన్నారు. అనుకున్నది అనుకున్నట్లు జరిగితే తెలంగాణకు భవిష్యత్తులో ఈవీ రంగంలో పెట్టుబడులు వస్తాయనే సదుద్దేశంతో పనిచేశామని తెలిపారు. ఫార్ములా ఈ రేస్ వ్యవహారంలో ఎలాంటి అవినీతి లేదని.. అవినీతి పనులు తాము చేయమని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ఎన్నిసార్లు విచారణకు పిలిచినా తప్పకుండా వస్తానని తెలిపారు. తనకు ఎలాంటి ఇబ్బంది లేదని ఏసీబీ అధికారులకు చెప్పినట్లు వెల్లడించారు. ఇలాంటివి మరో వంద కేసులు పెట్టినా ఎదుర్కొంటామన్నారు. తమపై ఎవరెన్ని కుట్రలు చేసినా.. ఎన్ని విధాలుగా ఇబ్బందులకు గురిచేసినా ఈ ఏడాదంతా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూనే ఉంటామని కేటీఆర్ చెప్పారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ నేతృత్వంలో ఎంతో నిబద్ధతతో, ఎక్కడా అవినీతి లేకుండా పనిచేశామని చెప్పారు.

## పెండ్లి చేసుకున్న గంటల్లోనే ఆత్మహత్య

**మునిపల్లి-నవభూమి:** ఒకరినొకరు ప్రేమించుకున్నారు. వారి ప్రేమను ఇరు కుటుంబాలు ఒప్పుకోలేదు. ఎలాగైనా పెండ్లి చేసుకోవాలని ఆ ప్రేమజంట గట్టిగా నిర్ణయించుకుంది. అందులోభాగంగానే సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని బుసారెడ్డిపల్లి శివారులోని తెలంగాణ హరిత రెస్టారెంట్‌లో ఇద్దరు కలిసి గురువారం ఉదయం 11గంటలకు రూమ్ బుక్ చేసుకొని పసుపుతాడుతో పెండ్లి చేసుకున్నారు.అనంతరం ఆత్మహత్య చేసుకున్నారు. సంగారెడ్డి జిల్లా మునిపల్లి ఎస్సై రాజేశ్‌నాయక్ వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రాంతంలోని నిజాంపేటకు చెందిన కర్నే ఉదయ్(21), మంగళి రోహిత(20) ఒకరినొకరు కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. పెద్దల సమక్షంలో పెండ్లి చేసుకుందామని, ఇరు కుటుంబాలకు చెప్పడంతో పెద్దలు ఒప్పుకోలేదు. దీంతో ఇద్దరు కలిసి పెండ్లి చేసుకొని ఆత్మహత్య చేసుకోవడం ఇరు కుటుంబాల్లో తీరని విషాదాన్ని మిగిల్చింది.

కలిసి బతకలేంవిడిచి ఉండలేమన కల పెండ్లి చేసుకోవడం అనుకున్నారు ఇద్దరు ప్రేమికులు. అద్దెకు తీసుకున్న గదిలోనే పెండ్లి చేసుకున్న తర్వాత కొన్ని గంటల్లోనే ఆత్మహత్య చేసుకున్న ఘటన సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం బుసారెడ్డిపల్లి లో శుక్రవారం కలకలం రేపింది.

## లాక్‌డౌన్ భయం లేదు

(1వపేజీ తరువాయి)దీనిపై ఇవాళ కేంద్ర ప్రభుత్వ సంస్థ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) వివరణ ఇచ్చింది. దేశవ్యాప్తంగా కొన్ని యూట్యూబ్ ఛానల్స్ సైతం 'లాక్డౌన్' పేరుతో థంబ్నెయిల్స్ పెట్టి అసత్యపు ప్రచారం చేస్తుండటంతో కేంద్రానికి చెందిన పీఐబి స్పందించింది. ఇలాంటివి నమ్మి ఆందోళన చెందొద్దని, కేంద్రం అలాంటి నిర్ణయం తీసుకోలేదని పేర్కొంది. ప్రభుత్వం నుంచి ప్రకటన వెలువడే వరకూ ఏదీ నమ్మొద్దని తెలిపింది. దీంతో హెచ్ఎంపీవీ వైరస్ ప్రభావం ఉన్నప్పటికీ లాక్ డౌన్ దిశగా ఎలాంటి ప్రయత్నాలు జరగడం లేదని తెలుస్తోంది. కాబట్టి ఇకపై ఇలాంటి ప్రచారాలకు చెక్ పడుతుందో లేదో చూడాలి.

## కూటమికి వరుస దెబ్బలు

(1వపేజీ తరువాయి)జాతీయ స్థాయిలోనూ హైలెట్ అయింది. ఏకంగా ప్రధాని రాష్ట్రపతి రాష్ట్రపతి రాహుల్ గాంధీ వంటి వారు ఈ ఘటన మీద దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. దేశమంతా ఉలిక్కిపడింది. దాంతో ఏపీ ప్రభుత్వం కష్టపడి రెండు లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చిందన్న విషయం పక్కన పోయింది. ఒక విధంగా ప్రభుత్వానికి రావాల్సిన పాజిటివ్ మైలేజ్ కంటే ఇదే ఎక్కువగా జనంలోకి పోయింది అని అంటున్నారు. దీంతో ప్రభుత్వ పెద్దలు కూడా చాలా ఇబ్బందులో పడాల్సి వచ్చిందని అంటున్నారు. ఇక ఇదే విధంగా మరో ఎపిసోడ్ చూస్తే గత ఏడాది అగస్ట్ చివరిలో విజయవాడలో వచ్చిన భారీ వరదలు. ఏకంగా బుడమేరు పొంగి పొరలి విజయవాడ వీధులన్నీ కూడా నదీ ప్రవాహం కావడం కొందరు చనిపోవడం సీఎం స్థాయి వ్యక్తి పడవలేసుకుని విజయవాడలో పర్యటన చేయడం ఇవన్నీ కూడా ఆనాడు జాతీయ మీడియాను అట్రాక్ట్ చేశాయి. ఇక కల్తీ లడ్డూ ఇష్యూలో తప్పు ఎవరిది అన్నది ఒక పక్కన పెడితే అది కాస్తా సుప్రీం కోర్టు దాకా వెళ్ళి జాతీయ చర్చలలో నలిగింది. అలా కూడా కొంత ఇబ్బందికరమైన పరిస్థితి కూటమి పెద్దలు ఎదుర్కోవాల్సి వచ్చింది అని అంటున్నారు. నిజానికి చూస్తే ఏపీలో ప్రభుత్వం గత ఆరేడు నెలలుగా బాగా కష్టపడుతోంది. పెట్టుబడులు రప్పించేందుకు అభివృద్ధి చేసేందుకు కూడా చర్యలు తీసుకుంటోంది. కానీ అవన్నీ హైలెట్ కాకుండా ఇలాంటి ఇష్యూస్ ముందుకు వస్తున్నాయని అంటున్నారు. దాంతో ఏడు నెలల కూటమి ప్రభుత్వం విషయంలో రావాల్సిన మైలేజ్ దక్కడం లేదా అన్న చర్చ మొదలైంది. అంతే కాదు కూటమి ప్రభుత్వానికి దిష్టి ఏమైనా తగిలిందా అన్న చర్చ కూడా సాగుతోంది. %ూశ్రీంశీ =ఖుఎ% - కాంగ్రెస్-బీఆర్ఎస్ మధ్య ఏసీబీ 'బ్లాక్ బ్యాగ్'.. ఆ కేసును కెలికినట్లే బలమైన ప్రభుత్వం ఏపీలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఏర్పాటు అయింది. మొత్తం అసెంబ్లీ నిండా కూటమి ఎమ్మెల్యేలే ఉన్నారు. ఇక సుదీర్ఘ అనుభవం ఉన్న చంద్రబాబు అలాగే ప్రజాకర్షణ కలిగిన నాయకుడిగా పవన్ కళ్యాణ్ ఉన్నారు. ఈ కూటమికి కేంద్రంలోని నరేంద్ర మోడీ ఆశీస్సులు గట్టిగా ఉన్నాయి. మరి ఇన్ని ఉండి కూడా అనుకున్న విధంగా జనంలో కష్టానికి తగిన విధంగా పాజిటివిటీని ప్రభుత్వం ఎందుకు సంపాదించుకోలేకపోతోంది అన్నదే చర్చగా మారింది. వరదలు కానీ తిరుమల తొక్కిసలాట కానీ ఇతర అంశాలు కానీ అనుకోని వచ్చినవి కాదు కానీ ప్రభుత్వ ఇమేజ్ ని వీటిని బట్టి కూడా చూస్తారు. దాంతోనే కూటమి పెద్దలు ఈ దిష్టి పోవడానికి ఏమి చేయాలన్నది ఆలోచించాలేమో అని అంటున్నారు.

## చెవిరెడ్డికి అరెస్టు తప్పదా!?

(1వపేజీ తరువాయి)పోలీసులు మాత్రం అత్యాచారం జరగలేదని చెబుతున్నారు. వైద్య నివేదికలను చూపుతున్నా, బాలికపై అసత్య ప్రచారం చేశారని చెవిరెడ్డి ప్రభుతులపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పుడు చెవిరెడ్డి పిటిషనును హైకోర్టు కొట్టి వేయడంతో పోలీసులు ఆయనను అరెస్టు చేసేందుకు ప్రయత్నించవచ్చని అంటున్నారు. అయితే దీనిపై సుప్రీంకోర్టుకు వెళ్లాలనే యోచనలో ఉన్న చెవిరెడ్డి తన న్యాయవాదులతో సంప్రదిస్తున్నారు. తిరుమల దర్శనం టికెట్ల కోసం తొక్కిసలాట జరిగి ఆరుగురు భక్తులు మరణించిన నేపథ్యంలో ఇప్పటికే అధికార, ప్రతిపక్షాల మధ్య వాడివేడి రాజకీయం నడుస్తోంది. ఇలాంటి సమయంలో చెవిరెడ్డి అరెస్టుకు ప్రభుత్వం ప్రయత్నిస్తే వాతావరణం మరింత వేడెక్కే అవకాశాలు ఉన్నాయంటున్నారు.

## ఆల్ఫాజోలం పట్టివేత.. ఇద్దరి అరెస్టు

### నగరంలోని కల్లు కాంపౌండ్‌లకు సరఫరా

**హైదరాబాద్-నవభూమిబ్యూరో;** మూతపడిన కోళ్ల ఫారంలో గుట్టుచప్పుడు కాకుండా ఆల్ఫాజోలం మత్తు పదార్థాన్ని తయారు చేసి, నగరంలోని కల్లు కాంపౌండ్‌లకు సరఫరా చేస్తున్న ఓ ముఠా గుట్టును అబ్కారీ ఎస్‌టీఎఫ్ పోలీసులు రట్టు చేశారు. అబ్కారీ ఈడీ వి.బి.కమలాసన్‌రెడ్డి కథనం ప్రకారం.. ఏపీ నుంచి పెద్దఎత్తున నగరానికి ఆల్ఫాజోలం సరఫరా అవుతున్నట్లు సమాచారం అందుకున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు శుక్రవారం దాచ్‌పల్లి, అద్దంకి, నార్కట్‌పల్లి, మిర్యాలగూడ చౌరస్తా తదితర ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టాయి. ఇందులో భాగంగా అద్దంకి నుంచి నగరం వైపు వస్తున్న మారుతి కారును తనిఖీ చేయగా.. అందులో 700 గ్రాముల ఆల్ఫాజోలం లభించింది.


దీంతో కారులో ప్రయాణిస్తున్న రాజశేఖర్‌రెడ్డిని అదుపులోకి తీసుకుని విచారించగా.. ఏపీలోని ప్రకాశం జిల్లా, దర్శి తాలుక, ముల్లమూరు మండలంలోని ఉమామహేశ్వరం అనే మారుమూల గ్రామంలో మూతపడి ఉన్న కోళ్ల ఫారంలో ఆల్ఫాజోలం తయారు చేస్తున్నట్లు తేలింది. నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు ఎస్‌టీఎఫ్ బృందాలు ఆ కోళ్లఫారంపై దాడులు జరిపారు. ఈ దాడుల్లో ఆల్ఫాజోలం తయారు చేస్తున్న చైతన్యకృష్ణను అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి 5.535కిలోల ఆల్ఫాజోలం, రసాయన తయారీ పరికరాలను సీజ్ చేశారు. పట్టుబడిన మత్తు పదార్థం విలువ రూ.55లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు.

అయితే నిందితుడు ఏడు దశల్లో ఉండే ఆల్ఫాజోలంను ఐదు దశల్లో తయారు చేసి సికింద్రాబాద్‌లో కల్లు కాంపౌండ్‌లు నిర్వహించే బిచ్చు వెంకటేశం, కామారెడ్డిలో కల్లు కాంపౌండ్‌లు నిర్వహించే ప్రసాద్‌గౌడ్‌లకు విక్రయిస్తాదని నిందితులు విచారణలో వెల్లడించినట్లు అధికారులు తెలిపారు. నిందితులిద్దరిని అరెస్టు చేసి కల్లు కాంపౌండ్‌లకు సరఫరా చేస్తున్న బిచ్చు వెంకటేశం, ప్రసాద్‌గౌడ్‌లపై కేసులు నమోదు చేసినట్లు ఈడీ కమలాసన్‌రెడ్డి తెలిపారు. ఎస్‌టీఎఫ్ ఈఎస్ నంద్యాల అంజిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ దాడుల్లో సీఐ నాగరాజు బృందం పాల్గొన్నది.



## తప్పిపోయిన పెంపుడు కుక్కలు.. సెక్యూరిటీ ఏజెన్సీ, సిబ్బందిపై రిటైర్డ్ నేవీ అధికారి కేసు

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3 | హైదరాబాద్
శనివారం
11 । జనవరి । 2025



**లక్నో-నవభూమి:** రిటైర్డ్ నేవీ అధికారికి చెందిన రెండు పెంపుడు కుక్కలు తప్పిపోయాయి. దీంతో సెక్యూరిటీ గార్డులతోపాటు సెక్యూరిటీ ఏజెన్సీపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని బారాబంకీలో ఈ సంఘటన జరిగింది. సఫేదాబాద్‌లోని షాలిమార్ ప్యారడైజ్ రెసిడెన్షియల్ కాలనీలో రిటైర్డ్ నావికాదళ అధికారి అజయ్ కుమార్ పాండే నివసిస్తున్నారు. ఆయనకు లైలా, సింబా అనే రెండు పెంపుడు కుక్కలు ఉన్నాయి. లక్నో మున్సిపల్ కార్పొరేషన్‌లో వాటిని




నమోదు చేయించారు.కాగా, డిసెంబర్ 28న అజయ్ కుమార్ పాండే ముంబై వెళ్లారు. అదే రోజున ఆయన రెండు పెంపుడు కుక్కలు మాయమయ్యాయి. దీంతో ముంబై నుంచి తిరిగి వచ్చిన తన ఇల్లు, కుక్కల భద్రతకు బాధ్యత వహించే సెక్యూరిటీ గార్డులు, ప్రైవేట్ సెక్యూరిటీ సంస్థపై పోలీసులకు ఆయన ఫిర్యాదు చేశారు. అక్కడి సీసీటీవీ కెమెరాలను నిలిపివేసి తన పెంపుడు కుక్కలను అపహరించినట్లు ఆరోపించారు.
దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆ కాలనీలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలించారు. అయితే పెంపుడు కుక్కల మాయంపై వారికి ఎలాంటి ఆధారం లభించలేదు.

## మహారాష్ట్రలో బీజేపీ విజయానికి ఆర్ఎస్ఎస్ ప్రధాన కారణం.. శరద్ పవార్ ప్రశంస



**ముంబై - నవభూమి:** ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)ను ఆయన ప్రశంసించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అనూహ్య విజయానికి ఆ సంస్థ ప్రధాన కారణమని అన్నారు. ముంబైలో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి శరద్ పవార్ మాట్లాడారు. గత ఏడాది నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడానికి ఆర్ఎస్ఎస్ పని విధానం, దాని దూకుడు, హిందూత్వ ప్రచారం వంటివి కీలక స్తంభాలని తెలిపారు. అందుకే 149 స్థానాల్లో పోటీ చేసిన బీజేపీ 132 సీట్లు గెలుచుకున్నదని అన్నారు.కాగా, అంకితభావంతో పనిచేసే ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు బీజేపీ విజయానికి ఒక ఉదాహరణ అని శరద్ పవార్ తెలిపారు. అట్టడుగుస్థాయి వరకు ఆ సంస్థ కీలకంగా పని చేసిందని ఆయన కొనియాడారు. 17 కొత్త కార్పొరేషన్ల ఏర్పాటు, ఇతర వెనుకబడిన తరగతుల (ఓబీసీ) ఓటు బ్యాంకు విశ్వాసాన్ని బీజేపీ తిరిగి పొందడం కూడా ఎన్డీయే విజయానికి కారణాలని అన్నారు.

## ఉగ్రవాదులున్న జైలు వద్ద డ్రోన్.. 8 రోజుల తర్వాత గుర్తింపు



**భోపాల్-నవభూమి:** ఉగ్రవాదులను ఉంచిన జైలు వద్ద డ్రోన్ ల్యాండ్ అయ్యింది. కెమెరాలున్న దీనిని 8 రోజుల తర్వాత భద్రతా సిబ్బంది గుర్తించారు. ఈ నేపథ్యంలో ఆ జైలులోని భద్రతా ప్రమాణాలపై విమర్శలు వెల్లువెత్తాయి. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో ఈ సంఘటన జరిగింది. అక్కడి కేంద్ర కారాగారంలో కరుడు గట్టిన 69 మంది ఉగ్రవాదులను ఉంచిన ప్రత్యేక సెల్ బీ బ్లాక్ సమీపంలో ఒక డ్రోన్ పడి ఉంది. జనవరి 8న భద్రతా సిబ్బంది దీనిని గుర్తించారు.కాగా, కెమెరాలున్న చైనా తయారీ డ్రోన్ భోపాల్ జైలు వద్ద కనిపించడం కలకలం రేపింది. డిసెంబర్ 31న అది అక్కడ ల్యాండ్ అయినట్లు సీసీటీవీ ఫుటేజ్ ద్వారా భద్రతా సిబ్బంది తెలుసుకున్నారు. గత ఎనిమిది రోజులుగా జైలు ప్రాంగణంలో ఆ డ్రోన్ ఉన్నప్పటికీ ఎవరూ గమనించలేదు. ఈ నేపథ్యంలో ఆ జైలులో భద్రతా లోపాలు, సిబ్బంది నిర్లక్ష్యంపై విమర్శలు వెల్లువెత్తాయి.మరోవైపు ఆ డ్రోన్ యజమాని స్థానిక డాక్టర్ స్వప్నిల్ జైన్‌గా పోలీస్ అధికారులు గుర్తించారు. అతడి కుమారుడి కోసం కొన్న ఆ డ్రోన్ డిసెంబర్ 31న నియంత్రణ కోల్పోయి జైలు సమీపంలో పడినట్లు తెలుసుకున్నారు.కాగా, ఐఎస్‌వో సర్టిఫైడ్ భోపాల్ జైలులో జామర్లు, సీసీటీవీలు సహా బహుళ స్థాయి భద్రత ఉన్నప్పటికీ వారం రోజులకు పైగా ఆ డ్రోన్‌ను భద్రతా సిబ్బంది గుర్తించకపోవడం ఆందోళన రేపింది. ఈ నేపథ్యంలో జైలు వద్ద భద్రతను మరింత పటిష్టం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జైలు, పరిసర ప్రాంతాలను 'నో-ఫ్లై జోన్'గా పరిగణించాలని యోచిస్తున్నది.

## రైలు ప్రయాణికుడ్ని బెల్టుతో కొట్టిన కోచ్ అటెండెంట్స్, టీటీఈ.. వీడియో వైరల్‌తో సస్పెండ్



**ముంబై - నవభూమి:** కోచ్ అటెండెంట్స్, టీటీఈ కలిసి రైలు ప్రయాణికుడ్ని దారుణంగా కొట్టారు. కోచ్ అటెండెంట్ అతడ్ని బెల్ట్‌తో బాదాడు. ఆ తర్వాత వారంతా కలిసి కిందపడిన ప్రయాణికుడి మీదకు ఎక్కి కాళ్లతో తొక్కి తన్నారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో ఆ ముగ్గురు రైల్వే ఉద్యోగులను సస్పెండ్ చేశారు. అమృత్‌సర్-కతిహార్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లో ఈ సంఘటన జరిగింది. కదులుతున్న రైలులో ప్రయాణికుడు షేక్ తాజుద్దీన్‌తో కలిసి టీటీఈ రాజేష్ కుమార్, కోచ్ అటెండెంట్ విక్రమ్ చౌహాన్ మద్యం సేవించారు.కాగా, మద్యం మత్తులో టీటీఈపై దాడికి ప్రయాణికుడు షేక్ తాజుద్దీన్ ప్రయత్నించాడు. దీంతో కోచ్ అటెండెంట్ విక్రమ్ చౌహాన్ రెచ్చిపోయాడు. బెల్ట్‌తో అతడ్ని చితకబాదాడు. మరో కోచ్ అటెండెంట్ సోను మహతో కూడా అక్కడకు చేరుకున్నాడు. వారంతా కలిసి తాజుద్దీన్ మీదకు ఎక్కి కాళ్లతో తన్నారు.మరోవైపు రిజర్వేషన్ కంపార్ట్‌మెంట్‌లో జరిగిన ఈ సంఘటనను కొందరు ప్రయాణికులు మొబైల్ ఫోన్లలో రికార్డ్ చేశారు. రైల్వేకు ట్యాగ్ చేయడంతోపాటు సోషల్ మీడియాలో షేర్ చేశారు. దీంతో ఈ వీడియో క్లిప్ వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో రైల్వే పోలీసులు స్పందించారు. మద్యం సేవించిన ప్రయాణికుడు షేక్ తాజుద్దీన్‌ను స్టేషన్‌లో రైలు నుంచి దించివేశారు.కాగా, డ్యూటీలో మద్యం సేవించిన టీటీఈని రైల్వే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే కోచ్ అటెండర్లు పరారయ్యారు. ఈ ముగ్గురు రైల్వే సిబ్బందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. రైల్వే కూడా ఈ సంఘటనపై స్పందించింది. ఆ ముగ్గురు రైల్వే ఉద్యోగులను సస్పెండ్ చేసింది.

### 'ఇండియా' బ్లాక్ శాశ్వతం.. కేవలం ఎన్నికల్లో పోటీ కోసం కాదు: ఫరూక్ అబ్దుల్లా

**ముంబై - నవభూమి:**పతిపక్షాల కూటమి 'ఇండియా' బ్లాక్ శాశ్వతమని జమ్ముకశ్మీర్ మాజీ సీఎం, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా అన్నారు. ఈ కూటమి కేవలం ఎన్నికల్లో పోటీ చేయడం కోసమే కాదని తెలిపారు. దేశాన్ని బలోపేతం చేయడం, ద్వేషాన్ని తొలగించడం కోసమని చెప్పారు. 'ఇండియా' బ్లాక్‌లో భాగమైన ఆప్, కాంగ్రెస్ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పరస్పరం తలపడుతున్నాయి. ఈ కూటమికి చెందిన టీఎంసీ, శివసేన (యూబీటీ) వంటి పార్టీలు ఆప్‌కు మద్దతు ప్రకటించాయి. ఈ నేపథ్యంలో 'ఇండియా' కూటమి ఐక్యత, మనుగడపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కేవలం లోక్‌సభ ఎన్నికల కోసమే అయితే ఈ కూటమిని ముగించవచ్చని ఫరూక్ అబ్దుల్లా కుమారుడు, జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా గురువారం సూచించారు.

# రైలు ప్రమాదాల నివారణకు కేంద్రం బిగ్ ప్లాన్.. 10 వేల రైళ్లలో కవచ్ వ్యవస్థ




**ముంబై - నవభూమి:**రైలు ప్రమాదాల నివారణకు కేంద్రం సరికొత్త ప్రణాళికతో ముందుకువస్తోంది. రైలు ఢీకొట్టుకోకుండా ఉండేందుకు ప్రవేశపెట్టిన కవచ్ వ్యవస్థ సక్సెస్ కావడంతో దాన్ని అన్ని రైళ్లలో అమర్చేందుకు రైల్వే శాఖ ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే దేశంలో 10 వేల లోకోమోటివ్‌లలో కవచ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు. దేశంలో గతేడాది జరిగిన రైలు ప్రమాదాలు ఎంతటి ఆస్తి, ప్రాణ నష్టాన్ని మిగిల్చాయో మనందరం చూశాం. అయితే ఈ రైలు ప్రమాదాల నివారణకు కవచ్ అనే అత్యాధునిక రక్షణ వ్యవస్థ అందుబాటులోకి వచ్చిన తర్వాత కూడా.. ప్రమాదాలు జరగడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. ప్రమాదం జరిగిన మార్గంలో కవచ్ వ్యవస్థ అందుబాటులో లేదని.. దేశవ్యాప్తంగా అమల్లోకి తీసుకు వచ్చేందుకు ఇంకా సమయం పడుతుందని రైల్వే శాఖ వెల్లడించింది. క్రమంగా కవచ్ వ్యవస్థను దేశం మొత్తం విస్తరింపజేస్తామని ఇప్పటికే రైల్వే శాఖ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలోనే తాజాగా రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కీలక ప్రకటన చేశారు. కొత్తగా 10 వేల లోకోమోటివ్‌లలో కవచ్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.రైలు ప్రయాణాలను మరింత సురక్షితంగా మార్చేందుకు కవచ్ అనే సాంకేతిక వ్యవస్థను అందుబాటులోకి తీసుకొస్తోంది. ప్రమాదాలకు అడ్డుకట్ట వేసేందుకు దేశవ్యాప్తంగా అన్ని రైళ్లల్లో ఆటోమేటిక్ రైలు రక్షణ వ్యవస్థ-ఏటీపీ కవచ్‌ను తీసుకువచ్చేందుకు కేంద్రం చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగానే 10 వేల రైళ్లలో ఈ కవచ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తాజాగా వెల్లడించారు. 15 వేల కిలోమీటర్ల మేర ట్రాక్‌సైడ్ ఫిట్టింగ్‌లు చేస్తున్నామని.. ఇంజిన్ల ముందు కెమెరాలు అమర్చుతున్నట్లు వివరించారు. కొత్తగా డిజైన్ చేసిన బోల్ట్‌లను బిగిస్తున్నారని.. ఈ బోల్ట్‌లను బయటకు తీయడం సాధ్యం కాదని వెల్లడించారు.
తమిళనాడు రాజధాని చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీని సందర్శించిన మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ విషయాలను వివరించారు. ఇటీవల రైలు ప్రమాదాలు, కొందరు దుండగులు పట్టాలపై సిలిండర్లు, సైకిళ్లు, ఇనుప రాడ్లు, సిమెంట్ దిమ్మెలు సహా వివిధ వస్తువులను ఉంచి.. రైళ్లు పట్టాలు తప్పేలా అనేక దుర్మార్గాలకు పాల్పడుతున్నారని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం.. రైలు ప్రయాణాలను మరింత సురక్షితంగా మార్చేందుకు ఈ చర్యలు చేపట్టింది.విస్టాడోమ్ (అద్దాల బోగీ) కోచ్‌లలో మరికొన్ని మార్పులు చేసినట్లు అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. పర్యాటకులను దృష్టిలో ఉంచుకుని మరిన్ని సౌకర్యాలను మెరుగుపరిచినట్లు చెప్పారు. పనోరమిక్ వ్యూలను ఆస్వాదిస్తూనే ప్రయాణికులు ఈ విస్టాడోమ్ కోచ్‌లలో డిన్నర్ చేయవచ్చని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఈ కొత్త కోచ్‌లను జమ్మూ కాశ్మీర్ సర్వీసుల్లో ప్రవేశపెట్టనున్నట్లు రైల్వే మంత్రి వివరించారు. ఇక అమృత్ భారత్ రైలు జనరల్ కోచ్‌లోను ప్రీమియం కోచ్‌లో ఉండే సౌకర్యాలు ఉంటాయని.. వందే భారత్‌తో రైళ్లలో నిరంతరం సౌకర్యాలను మెరుగుపరుస్తూనే ఉంటామని అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు.ఇక ఈ కవచ్ రక్షణ వ్యవస్థ ప్రధానంగా జీపీఎస్ ఆధారంగా పనిచేస్తుందని రైల్వే వర్గాలు వెల్లడించాయి. పట్టాలపై ఏవైనా వస్తువులు అడ్డుగా ఉంటే.. రెడ్ సిగ్నల్‌ను పట్టించుకోకుండా లోకో పైలెట్ రైలును ముందుకునడిపితే.. కవచ్ వ్యవస్థ అలర్ట్ చేసి.. బ్రేక్‌లు వేసి ప్రమాదాలు జరగకుండా నియంత్రిస్తుందని పేర్కొన్నాయి. ఇక ఆ మార్గంలో.. ఆ రైలుకు నిర్దేశించిన వేగాన్ని మించి రైలు ప్రయాణించకుండా ఈ కవర్చ వ్యవస్థ ఉపయోగపడుతుందని వివరించాయి.

# రూ.250 ఖర్చుతో ఎన్నికల్లో గెలిచాడు..



**ముంబై - నవభూమి:** రాజకీయాల్లోకి రావాలంటే బాగా డబ్బు ఉండాలా అనే ప్రశ్నకు ప్రధాని నరేంద్ర మోదీ తన బాల్యంలో జరిగిన ఒక సంఘటనను గుర్తు చేసుకున్నారు. ఒక డాక్టర్ కేవలం రూ.250 ఖర్చు చేసి ఎన్నికల్లో స్వతంత్ర్య అభ్యర్థిగా గెలుపొందారని చెప్పారు. అయితే ఆ రూ.250 కూడా అతని వద్ద లేకపోతే.. తన వద్దకు చికిత్సకు వచ్చే వారు, తన దగ్గరి వారి వద్ద తీసుకుని పోటీ చేసి విజయం సాధించినట్లు వెల్లడించారు. రాజకీయాలు ప్రస్తుతం చాలా ఖరీదు అయిపోయాయి అనే మాట మనం తరచూ వింటూనే ఉన్నాం. సర్పంచ్ ఎలక్షన్స్ నుంచి మొదలుపెడితే పార్లమెంటు ఎన్నికల వరకు డబ్బు ఉంటేనే ఓట్లు పడతాయి అని.. అందుకు ధనవంతులు మాత్రమే ఎన్నికల్లో పోటీ చేస్తారు అనేది మనం వినడమే కాదు.. చాలా సందర్భాల్లో చూస్తున్నాం కూడా. పార్టీలు టికెట్ ఇచ్చే దగ్గరి నుంచి ఓటర్లు ఓటు వేసేవరకు అంతా డబ్బు చుట్టే తిరుగుతూ ఉంటుంది. అయితే ఇద్దరు అభ్యర్థులు డబ్బులు ఇచ్చినా.. ఎక్కువగా ఖర్చు పెట్టే వ్యక్తికే ఓట్ల పడి గెలిచిన సందర్భాలు కూడా చూస్తూనే ఉన్నాం. రాజకీయాల్లో డబ్బు ప్రభావం గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని.. ఓ పాడ్‌కాస్ట్‌లో అడిగిన ప్రశ్నకు ఆయన ఒక ఆసక్తికరమైన కథను చెప్పారు.ఫేమస్ బిజినెస్?మెన్, జిరోదా కో ఫౌండర్ నిఖిల్ కామత్ నిర్వహించిన పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. తన మనసులో ఉన్న భావాలను పంచుకున్నారు. అదే సమయంలో నిఖిల్ కామత్ అడిగిన ప్రశ్నలకు కూడా ఆయన సమాధానం చెప్పారు. ప్రస్తుతం రాజకీయాల్లోకి అడుగుపెట్టాలంటే బాగా డబ్బు ఉండాలా అని నిఖిల్ కామత్ అడిగిన ప్రశ్నకు మోదీ ఆసక్తికర సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా తన చిన్నతనంలో చూసిన ఒక విషయాన్ని ప్రధాని గుర్తు చేసుకున్నారు. రాజకీయాల్లోకి వచ్చేందుకు ఆసక్తి ఉందా అని ఎవరైనా యువతను అడిగితే అందుకు చాలా డబ్బు కావాలి అని వారు సమాధానం ఇస్తున్నారని.. సాధారణంగా వ్యాపారంలో ఒక స్టార్టప్ కంపెనీ పెట్టాలంటే ఫ్రెండ్స్, ఫ్యామిలీలో ఎవరైనా డబ్బులు అడుగుతామని.. అదే రాజకీయాల్లో ఎలా నిఖిల్ కామత్ ప్రధానిని అడిగారు.
అందుకు సమాధానం ఇచ్చిన ప్రధాని.. తన చిన్నతనంలో ఉన్నపుడు జరిగిన ఓ నిజమైన కథను చెప్పారు. తమ గ్రామంలో ఒక కంటి డాక్టర్ ఉండేవాడని.. ఆయన తన వద్దకు వచ్చే వారిని ఎంతో ప్రేమగా పలకరించి.. జాగ్రత్తగా చూసుకుని వైద్యం చేసేవారని గుర్తు చేసుకున్నారు. అయితే చాలా బాగా మాట్లాడేవారని చెప్పారు. ఒకసారి ఆయన ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేయాలనుకున్నారని.. అప్పుడు తాను బాలసేనలో పనిచేస్తున్నట్లు తెలిపారు. అయితే ఆ డాక్టర్ వద్ద డబ్బులు లేకపోవడంతో ఆయనకు తెలిసిన వారందరి వద్దకు విరాళాలు సేకరించి వాటితో ఎన్నికల్లో పోటీ చేసి గెలిచినట్లు చెప్పుకొచ్చారు. కేవలం రూ.250 మాత్రమే ఖర్చు చేసి ఆయన విజయం సాధించారని మోదీ వెల్లడించారు.సమాజం నిజాలను అంగీకరించదు అనేది వాస్తవం కాదని.. ప్రతీ ఒక్కరికి ఓపిక, అంకితభావం ఉండాలని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఓట్ల కోసం ఏదైనా చేస్తామనుకునే మైండ్‌సెట్‌ను వదిలేయాలని హితవు పలికారు. అలాంటి వైఖరితో ఎవరూ విజయం సాధించలేరని చెప్పారు. ఈ ప్రజాస్వామ్య దేశంలో ప్రతీ ఓటరు కూడా ఒక రాజకీయ నాయకుడేనని.. వారు ఓటు వేసేటప్పుడు ఎంతో ఆలోచించి నిర్ణయం తీసుకుంటారని మోదీ వెల్లడించారు.

## రాంచీలో ఆల్‌ఖయిదా సభ్యుడి అరెస్టు



**రాంచీ- నవభూమి:**అల్‌ఖయిదా ఉగ్రవాద సంస్థతో లింకున్న వ్యక్తినిరాంచీలో అరెస్టు చేశారు. ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు షాహబాజ్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అల్ ఖయిదా ఏక్యూఐఎస్ సంస్థతో అతనికి లింకు ఉన్నట్లు అనుమానిస్తున్నారు. షాహబాజ్‌తో లింకున్న అనేక మందిని ఇప్పటికే అరెస్టు చేశారు. పరారీలో ఉన్న అతని లొకేషన్‌ను రాంచీలో ట్రేస్ చేశారు. ఆ తర్వాత ఏటీఎస్ పోలీసుల సాయంతో స్పెషల్ సెల్ పోలీసులు అతన్ని పట్టుకున్నారు.

### దేశ నిర్మాణమే మా ప్రధాన లక్ష్యం.. చైర్మన్ వ్యాఖ్యలపై వివరణ ఇచ్చిన ఎల్ అండ్ టీ సంస్థ



**న్యూఢిల్లీ-నవభూమి:**ఉద్యోగులు వారానికి 90 గంటల పాటు పని చేయాలని , ఆదివారాలు సైతం కార్యాలయాలకు వెళ్లాలని ఎల్అండ్‌టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ చేసిన వ్యాఖ్యలు చర్చకు దారి తీస్తున్నాయి. ముఖ్యంగా 'ఎప్పుడూ ఇంట్లోనే ఉంటూ ఏం చేస్తారు..? ఎంతసేపని భార్య ముఖం తదేకంగా చూడగలరు? ' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ఆయన వ్యాఖ్యలపై నెట్టింట తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. పలువురు సెలబ్రిటీలు సైతం ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎల్ అండ్ టీ చైర్మన్ చేసిన వ్యాఖ్యలపై కంపెనీ స్పష్టతనిచ్చింది.దేశ నిర్మాణమే తమ సంస్థ ప్రధాన లక్ష్యం అని పేర్కొంది. గత ఎనిమిది దశాబ్దాలకు పైగా భారతదేశ మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, సాంకేతిక సామర్థ్యాలను ఎల్ అండ్ టీ మెరుగుపరిచిందని వివరించింది. అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే క్రమంలో అసాధారణ ఫలితాలు సాధించాలంటే అసాధారణమైన కృషి అవసరమని పేర్కొంది. ఈ విస్తృత లక్ష్యాన్నే చైర్మన్ వ్యాఖ్యలు ప్రతిబింబిస్తాయని వివరణ ఇచ్చింది.

**వారానికి 90 గంటలు పని చేయాలన్న ఎల్‌అండ్‌టీ చైర్మన్**

ఉద్యోగులు వారానికి 90 గంటల పాటు పని చేయాలని, ఆదివారాలు సైతం కార్యాలయాలకు వెళ్లాలని ఎల్‌అండ్‌టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఎల్‌అండ్‌టీ ఉద్యోగులతో ఇటీవల ఆన్‌లైన్‌లో సుబ్రహ్మణ్యన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సంస్థలో వారానికి ఆరు రోజుల పని విధానాన్ని అమలు చేయడాన్ని ఓ ఉద్యోగి ప్రశ్నించారు. దీనికి సమాధానంగా.. 'ఆదివారాలు కూడా మీతో పని చేయించలేకపోతున్నందుకు నేను బాధపడుతున్నాను. మీతో ఆదివారాలు సైతం పని చేయిస్తే చాలా సంతోషపడతాను. ఎందుకంటే, నేను ఆదివారాలు కూడా పని చేస్తున్నాను. ఎంత సేపు ఇంట్లో కూర్చుంటావు? ఎంతసేపు నీ భార్యను అలా తదేకంగా చూస్తూ ఉండగలవు? ఆఫీసుకు వెళ్లి పని చేయడం ప్రారంభించు' అని ఆయన వ్యాఖ్యానించారు.అంతటితో ఆగని సుబ్రహ్మణ్యన్.. వారానికి 90 గంటలు పని చేయాలని సైతం ఆయన సెలవిచ్చారు. తాను ఒక చైనా వ్యక్తితో మాట్లాడానని, చైనా కార్మికులు వారానికి 90 గంటలు పని చేస్తారని, అమెరికన్లు 50 గంటలే పని చేస్తారు కాబట్టి కొన్ని రోజుల్లో అమెరికాను చైనా దాటేస్తుందని ఆ వ్యక్తి చెప్పినట్టు సుబ్రహ్మణ్యన్ చెప్పుకొచ్చారు. 'మీరు కూడా ప్రపంచంలో ఉన్నత స్థాయిలో ఉండాలంటే వారానికి 90 గంటలు పని చేయాల్సిందే. ముందుకొచ్చి పని చేయండి' అని ఆయన పిలుపునిచ్చారు. ఆయనపై నెటిజన్లు మండిపడుతున్నారు. ఉద్యోగుల వ్యక్తిగత జీవితాలను చిన్నచూపు చూసేలా ఆయన మాట్లాడుతున్నారని విమర్శిస్తున్నారు.


### దేశంలో పెద్దల్లో తొలిసారి హెచ్ఎంపీవీ వైరస్ నిర్ధారణ..

# 80 ఏళ్ల వ్యక్తికి పాజిటివ్




**ముంబై - నవభూమి:**చైనాలో వెలుగు చూసిన హ్యూమన్ మెటానిమోవైరస్ - హెచ్ఎంపీవీ వైరస్ అనుకున్న దాని కంటే వేగంగానే ప్రపంచంలోని అన్ని దేశాలకు విస్తరిస్తోంది. భారత్‌లో మొదటిసారి బెంగళూరులో 3, 8 నెలల వయసు కలిగిన ఇద్దరు చిన్నారులకు ఈ హెచ్ఎంపీవీ వైరస్ పాజిటివ్‌గా తేలింది. ఆతర్వాత అహ్మదాబాద్‌లో రాజస్థాన్‌కు చెందిన 2 నెలల చిన్నారికి ఈ వైరస్ సోకినట్లు నిర్ధారించారు. ఈ నేపథ్యంలో గురువారం ఎటువంటి కేసు నమోదుకాకపోగా.. శుక్రవారం ఓ కేసు బయటపడింది.చైనాలో వేగంగా విస్తరిస్తోన్న హ్యూమన్ మోటాన్యుమోవైరస్ కేసులు భారత్‌లోనూ క్రమంగా పెరుగుతున్నాయి. తాజాగా గుజరాత్‌లో మరో కేసు బయటపడింది. ఇప్పటి వరకూ బాధితులంతా చిన్నారులే కాగా.. తొలిసారి ఓ వృద్ధుడికి ఈ వైరస్ సోకింది. అహ్మదాబాద్‌కు చెందిన 80 ఏళ్ల వృద్ధుడికి హెచ్ఎంపీవీ వైరస్ నిర్ధారణ అయ్యింది. దీంతో గుజరాత్‌లో %ఎవీూఎ% కేసుల సంఖ్య మూడుకు చేరుకోగా.. దేశంలో మొత్తం బాధితుల 9కు చేరింది. అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ప్రకటన ప్రకారం.. ఆస్తమాతో బాధపడుతున్న వృద్ధుడు కొద్ది రోజుల కిందట అనారోగ్యానికి గురయ్యాడు. అతడ్ని కుటుంబసభ్యులు బుధవారం ఆసుపత్రిలో చేర్పించగా.. గురువారం నిర్వహించిన పరీక్షల్లో %ఎవీూఎ% ఉన్నట్టు తేలింది.ప్రస్తుతం అతడికి ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స కొనసాగుతోందని, ఆరోగ్యం నిలకడగా ఉందని పేర్కొన్నారు. అంతేకాదు, బాధితుడికి ఎటువంటి ట్రావెల్ హిస్టరీ లేదని తెలిపారు. అటు, ఈ వైరస్ నిర్ధారణ అయిన చిన్నారుల అందరి పరిస్థితి నిలకడగా ఉందని, వారు కోలుకుంటున్నారని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. కాగా, ఎక్కువగా వృద్ధులు, చిన్నారులపై ప్రభావం చూపుతుంది. వృద్ధులలో తేలికపాటి నుంచి తీవ్రమైన లక్షణాలు ఉంటాయి. వైరస్ సంక్రమించిన వ్యక్తిలో సాధారణంగా దగ్గు, ముక్కు దిబ్బడ, ముక్కు కారటం, గొంతు నొప్పి, శ్వాస ఆడకపోవడం, జ్వరం, అలసట వంటి లక్షణాలు ఎక్కువగా కనిపిస్తాయి.
ఇక, పిల్లల విషయానికి వస్తే సాధారణంగా తేలికపాటి జలుబు లాంటి సంకేతాల నుంచి తీవ్రమైన శ్వాసకోశ వ్యాధి లక్షణాలు గుర్తించారు. వైరస్ తీవ్రత బ్రాంకైటీస్ లేదా న్యుమోనియాకు దారితీయవచ్చని నిపుణులు చెబుతున్నారు. రోగనిరోధకశక్తి బలహీనంగా ఉండేవారికి ప్రమాదం ఎక్కువ. ఇక, దేశంలో మొదటిసారి బెంగళూరులో సోమవారం ఇద్దరు చిన్నారులకు హెచ్ఎంపీవీ వైరస్ నిర్ధారణ అయ్యింది. తర్వాత చెన్నై, గుజరాత్, నాగ్‌పూర్, ముంబయిలో కేసులు బయటపడ్డాయి.కాగా, భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తి చెందుతోందని ఐసీఎంఆర్ తెలిపింది. ఈ వైరస్ కేసులు చైనాను దాటేసి ఇతర దేశాల్లోనూ ఇప్పుడు కేసులు నమోదు అవుతున్నాయని స్పష్టం చేసింది.

# ఇదేందమ్మా తల్లీ.. మరదలు కులాంతర వివాహం చేసుకుంటే భర్తకు విడాకులా?





**అహ్మదాబాద్-నవభూమి:**ఈ మధ్య కాలంలో విడాకులు తీసుకోవడం చాలా కామన్ అయిపోయింది. చిన్న చిన్న విషయాలకే భార్యాభర్తలు గొడవ పడి విడాకులు తీసుకుంటున్నారు. ఇదంతా మనకు తెలిసిందే. కానీ గుజరాత్‌కు చెందిన ఓ యువతి మాత్రం.. భర్త సోదరి కులాంతర వివాహం చేసుకుందని కట్టుకున్నవాడికి విడాకులు ఇచ్చేందుకు సిద్ధం అయింది. ముఖ్యంగా సోదరి పెళ్లి గురించి తన వద్ద దాచినందుకు భర్తకు దూరం కావాలని ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించగా.. న్యాయస్థానం విడాకులు మంజూరు చేసింది. ఆ పూర్తి వివరాలు ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం. ఈ మధ్య ప్రేమ వివాహాలు చాలా ఎక్కువ అవుతున్నాయి. కుల మత భేదాలు లేకుండా అనేక మంది యువతీ యువకులు మనసుకు నచ్చిన వాళ్లతో ప్రేమలో పడుతున్నారు. పెద్దలు ఒప్పుకోకపోయినా పెళ్లి బంధంతో ఒక్కటి అవుతూ.. హాయిగా జీవిస్తున్నారు. ఓ యువతి కూడా అలాగే చేసింది. కానీ ఆమె చేసుకున్న ఈ కులాంతర వివాహమే తన అన్న జీవితాన్ని నాశనం చేసింది. ముఖ్యంగా పెళ్లి చేసుకున్న రెండు రోజులకే అతడి భార్య అతడిని వదిలి వెళ్లడానికి కారణం అయింది. ఈ కథేంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం.గుజరాత్‌లోని అహ్మదాబాద్‌కు చెందిన ఓ యువకుడు 2018లో.. కుటుంబ సభ్యులు చూపించిన అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడు. అయితే పెళ్లి జరిగిన రెండు రోజులకే అతడి భార్య ఇంటి నుంచి పుట్టింటికి వెళ్లిపోయింది. ఇక ఎప్పటికీ తిరిగి రానని చెబుతూ.. విడాకుల కోసం కూడా దరఖాస్తు చేస్తానని కూడా వివరించింది. అది విన్న యువకుడు, అతడి కుటుంబ సభ్యులు అంతా షాక్ అయ్యారు. అసలు ఎందుకు విడాకులు తీసుకోవాలనుకుంటున్నావో చెప్పు అంటూ కొత్త కోడలిని అడిగారు. దీనికి ఆమె చెప్పిన సమాధానం విని షాక్ అయ్యారు.భర్తకు మొత్తం ముగ్గురు చెల్లెల్లు ఉండగా.. ఇద్దరే ఉన్నారని తనతో అబద్ధం చెప్పాడని వివరించింది. అయితే తన మూడో చెల్లెలు ఇతర కులానికి చెందిన అబ్బాయిని ప్రేమించి పెళ్లి చేసుకుంది. దీంతో కుటుంబ సభ్యులు ఆమెతో మాట్లాడడం మానేశారు. పెళ్లి చూపులకు వెళ్లినప్పుడు, పెళ్లి జరుగుతున్నప్పుడు కూడా కాబోయే కోడలుకు మూడో కూతురు గురించి చెప్పలేదు. ఇద్దరే చెల్లెల్లు అని వివరించారు. అయితే పెళ్లి రోజు అబ్బాయి మూడో చెల్లి అక్కడకు రావడంతో.. కొత్త పెళ్లి కూతురు విషయం తెలుసుకుంది. భర్తే కావాలని తన వద్ద నిజం దాచాడని అతడిపై కోపం పెంచుకుంది.ముఖ్యంగా భర్త చెల్లెలు కులాంతర వివాహం చేసుకుందని.. అలాంటి వాళ్లతో తాను ఎప్పటికీ కలిసుండలేనంటూ విడాకులు తీసుకోవాలని నిర్ణయించుకుంది. రెండేళ్ల పాటు అతడికి దూరంగానే ఉన్న ఆమె 2020లో భావ్‌నగర్ ఫ్యామిలీ కోర్టులో విడాకుల కోసం దరఖాస్తు చేసుకుంది. భర్త క్రూరంగా తనకు అబద్ధాలు చెప్పాడంటూ ఆరోపించగా.. న్యాయస్థానం ఈ జంటకు 2024 సెప్టెంబర్ 30వ తేదీన విడాకులు మంజూరు చేసింది. కానీ ఆ విషయం జీర్ణించుకోలేక పోయిన భర్త.. తమ వివాహ హక్కులను పునరుద్ధరించాలంటూ హైకోర్టుకు వెళ్లాడు.తన సోదరి కులాంత వివాహం చేసుకుంటే తనకు భార్య విడాకులు ఇవ్వడం.. న్యాయస్థానం దాన్ని అంగీకరించడం ఏటంటూ హైకోర్టులో తన వాదనలు వినిపించాడు. ఇదంతా విన్న హైకోర్టు.. విచారణను జనవరి 20వ తేదీకి వాయిదా వేసింది. చూడాలి మరి ఏం జరగనుంది అనేది.

## శక్తిమంతమైన పాస్‌పోర్టుల జాబితాలో దిగజారిన భారత్ ర్యాంక్..!




**న్యూఢిల్లీ-నవభూమి:**ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన పాస్‌పోర్టుల జాబితాలో భారత్ 85వ స్థానంలో నిలిచింది. గత ఏడాది 80వ స్థానంలో ఉండగా.. ఈ సారి ఐదు స్థానాలు దిగజారింది. వీసా రహితంగా ట్రావెల్ చేయగలిగిన గమ్యస్థానాల ఆధారంగా హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్ 2025 ఈ ర్యాంకింగ్స్‌ను ఇచ్చింది. మొత్తం 199 దేశాల్లో అత్యంత శక్తిమంతమైన పాస్‌పోర్టల జాబితాను ప్రకటించింది. ఈ జాబితా ప్రకారం భారత పాస్‌పోర్టుతో 57 దేశాలకు వీసా లేకుండానే ప్రయాణించే వీలుంది. ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ ఇచ్చిన డేటా ఆధారంగా ఈ ర్యాంక్‌లను ప్రకటించింది. ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన పాస్‌పోర్టల జాబితాలో సింగపూర్ (%హాఅఅస్త్రుజూశీతీవ%) తొలి స్థానంలో నిలిచింది. ఈ దేశ పాస్‌పోర్టు కలిగిన వారు వీసా లేకుండానే 195 దేశాలకు వెళ్లొచ్చు. సింగపూర్ తర్వాత జపాన్ రెండో స్థానంలో నిలిచింది. ఈ దేశ పాస్‌పోర్టుతో వీసా లేకుండానే 193 దేశాలను చుట్టేయొచ్చు. ఇక ఫిన్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, దక్షిణ కొరియా, స్పెయిన్ దేశాలు మూడో స్థానంలో నిలిచాయి. ఈ దేశాల పాస్‌పోర్టుతో వీసా లేకుండా 192 దేశాలను సందర్శించొచ్చు. ఆ తర్వాత ఆస్ట్రియా (191), డెన్మార్క్ (191) దేశాలు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.



## ఢిల్లీ మరోసారి ఆప్‌కు దక్కేనా!

నాలుగోసారి ఢిల్లీ ఎన్నికల బరిలో దిగుతున్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధినేత అరవింద్ కేజ్రీవాల్ మరోమారు సీఎం కుర్చీపై కన్నేశారు. పదకొండేండ్ల క్రితం 2013లో తొలిసారి పోటీ చేసి మెజారిటీ రాకున్నా ఆయన సీఎం అయ్యారు. అయితే, 48 రోజులు మాత్రమే అధికారంలో ఉన్నారు. ఆ తర్వాత వరుసగా 2015, 2020 ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించారు. అయితే, ఈసారి మాత్రం బీజేపీ రూపంలో ఆయనకు పెనుసవాలు ఎదురు కాబోతున్నది. ఫిబ్రవరి 5న జరుగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం బీజేపీ అన్ని అస్త్రాలను సిద్ధం చేసుకొని పెట్టుకున్నది. 1998 డిసెంబర్‌లో ఓడిన తర్వాత బీజేపీ ఇప్పటివరకు అక్కడ అధికారంలోకి రాలేక పోయింది. పార్లమెంట్ ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధిస్తున్నా ఢిల్లీ సీఎం పీఠం మాత్రం ఆ పార్టీకి అందని ద్రాక్షగా మారింది. ఈ నేపథ్యంలో ఈసారి గెలుపు కోసం సర్వశక్తులు ఒడ్డుతున్నది. 'ఆప్' ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు ప్రజల నుంచి విశేష మద్దతు లభిస్తున్నది. ఇక, 1998-2013 మధ్య 15 ఏండ్లపాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఒక్క సీటూ గెలువలేకపోయింది. మరోవైపు, అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా విజయాలు సాధిస్తున్న 'ఆప్'కు పార్లమెంటు ఎన్నికలు మాత్రం కొరుకుడుపడటం లేదు. 7 స్థానాల్లో ఒక్కటంటే ఒక్క దాంట్లోనూ విజయం సాధించలేక చతికిలపడుతున్నది. గత ఎన్నికల్లో విజయం సాధించిన కేజ్రీవాల్‌ను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇబ్బందులు పెడుతూ వస్తున్నది. కేంద్రపాలిత ప్రాంతంగా ఉన్న ఢిల్లీలో అంతంత మాత్రంగానే ఉండే అధికారాలను కూడా అడ్డుకుంటున్నది. తనకు అనుకూలమైన లెఫ్టినెంట్ గవర్నర్లను నియమించుకొని అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నది. 'ఆప్'లో నంబర్ టూగా పరిగణించే ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాను అవినీతి కేసులో నెలలపాటు నిర్బంధించింది. మరోవైపు ఢిల్లీ మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్‌ను కూడా అరెస్ట్ చేసి జైలుకు పంపింది. లోక్‌సభ ఎన్నికలకు ముందు అరెస్ట్ అయిన ఆయన 5 నెలలపాటు జైలులో గడిపారు. బెయిలుపై బయటకు వచ్చాక సెప్టెంబర్ 17న ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి క్యాబినెట్‌లో కీలక సభ్యురాలు ఆతిశీ మార్లెనాకు ప్రభుత్వ పగ్గాలు అప్పగించారు. కేజ్రీవాల్‌కు అత్యంత నమ్మకస్థురాలు, విధేయురాలైన మంత్రిగా పనిచేసిన ఆమె నేతృత్వంలోని 'ఆప్' సర్కారు పాత సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే కొత్త వాటిని ప్రకటించింది. వాటిలో ముఖ్యమైనది 'ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజన'. ఈ పథకం కింద అర్హులైన మహిళలకు ప్రతినెల రూ. 1000 చొప్పున అందిస్తారు. కాంగ్రెస్, బీజేపీ కూడా ఇలాంటి నగదు బదిలీ పథకాలనే పోటాపోటీగా ప్రకటించాయి. ప్రజా సంక్షేమ పథకాలతోపాటు విద్య, వైద్య రంగాల్లో పేద, దిగువ మధ్య తరగతి ప్రజలకు చేసిన మేలు కారణంగా ఈ ఎన్నికల్లో సైతం విజయంపై 'ఆప్' ధీమాగా ఉన్నది. అయితే, రాజకీయ పండితులు మాత్రం ఈ అసెంబ్లీ ఎన్నికలు పాలకపక్షమైన 'ఆప్'కు అత్యంత కఠిన పరీక్షగా మారనున్నాయని అంచనా వేస్తున్నారు. 'ఆప్' అగ్రనేతల్లో చాలామంది నిన్నమొన్నటి వరకు వివిధ అవినీతి కేసుల్లో నిర్బంధంలో ఉన్నారు. అయినా, కేజ్రీవాల్ దూకుడు, పోరాట పటిమతో ఎన్నికల ప్రచారంలో జాతీయపక్షాలైన బీజేపీ, కాంగ్రెస్ కన్నా చాలా ముందున్నట్టు కనిపిస్తున్నది. ఇప్పటికే అన్ని సీట్లకూ ఆప్ తమ అభ్యర్థులను ప్రకటించింది. 29 స్థానాల్లో బీజేపీ అభ్యర్థుల జాబితా విడుదల చేశారు. గతంలో 15 ఏండ్లపాటు అధికారంలో ఉన్నా దేశంలోని మిగతా ప్రాంతాల్లో మాదిరిగానే హస్తినలో కూడా జనం మద్దతును కాంగ్రెస్ కోల్పోయింది. గత పదేండ్లుగా ఢిల్లీ అసెంబ్లీలో ఒక్క ఎమ్మెల్యే కూడా లేని ఈ జాతీయపక్షం గతమెంతో ఘనమనే భ్రమల నుంచి ఇంకా బయటపడటం లేదు. ఒంటరి పోరుకు భయపడుతున్న ఈ పార్టీ చివరి క్షణంలోనైనా 'ఆప్'తో పొత్తు కుదరకపోతుందా అనే ఆశతో కాలం గడుపుతున్నది. కిందటి లోక్‌సభ ఎన్నికల్లో ఆప్-కాంగ్రెస్ పొత్తు మంచి ఫలితాలు ఇవ్వకపోగా 'ఆప్'కు నష్టదాయకంగా మార్చింది. పొరుగున్న ఉన్న హరియాణాలో మాదిరిగానే ఆప్, కాంగ్రెస్ మధ్య ఢిల్లీలో పొత్తు ఉండదని కేజ్రీవాల్ ఇదివరకే ప్రకటించారు. ఈడీ, సీబీఐలను 'ఆప్' నేతలపై ఆయుధాలుగా వాడిన బీజేపీ విషయానికి వస్తే కేజ్రీవాల్ మళ్లీ అధికారంలోకి రాకుండా అన్ని ప్రయత్నాలూ చేస్తున్నది. ఒకవేళ 'ఆప్' గతంలో మాదిరిగా భారీ మెజారిటీతో గెలిచినా కేజ్రీవాల్ సీఎం కావడానికి న్యాయపరమైన చిక్కులున్నాయా? లేవా? అనే విషయంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో కాస్త కోలుకుందనుకున్న కాంగ్రెస్ ఇటీవలి హరియాణా, మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో చావు దెబ్బతిన్న కారణంగా ఢిల్లీ రేసులో అసలు ఉందా? అనే అనుమానం వస్తున్నది. 'ఫిర్ లాయేంగే కేజ్రీవాల్' (కేజ్రీవాల్‌ను మళ్లీ గద్దెనెక్కిద్దాం) అనే ఆమ్ ఆద్మీ పార్టీ నినాదానికి, 'బదల్ కే రహేంగే' (పాలకపక్షాన్ని మార్చేద్దాం) అనే బీజేపీ పిలుపు మధ్య జరుగుతున్న ప్రజా సమరంలో గెలుపు ఎవరిదో?

# పోలీసుల ఆత్మహత్యలను ఇలా ఆపవచ్చు



తెలంగాణలో గత ముప్పై రోజుల్లోనే ఆరుగురు పోలీసులు తమ విలువైన ప్రాణాలను చేజేతులా నాశనం చేసుకున్నారు. మొన్న కూడా ఒక కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్నారు. ఈ పరంపర ఇంతటితో ఆగాలి. ప్రియమైన పోలీసు మిత్రులారా: గత ముప్పై ఏండ్లుగా నేనూ ఆయుధాల మధ్యనే బతుకుతున్నా. సర్వీసులో ఎన్నో చెప్పుకోలేని అవమానాలు, నిరాశలు, సహచరుల అకాల మరణాల వంటి ఎన్నో బాధలు ఎదురయ్యాయి. కొన్ని నెలల తరబడి పోస్టింగ్ ఇవ్వకుండా నన్ను ఇంట్లో కూర్చోబెట్టారు కూడా. అయినా నేను ఎన్నడూ మద్యానికి బానిస కాలేదు. నాకెన్నడూ ఆత్మహత్య చేసుకోవాలనిపించలేదు. భవిష్యత్తులో కూడా నాకు ఆ ఆలోచన రాదు. ఆ రహస్యం ఏమిటో మీకు చెప్పాలని ఉంది. దీనివల్ల మీరు, మీ కుటుంబాలు సజీవంగా, సంతోషంగా ఉంటాయనే చిన్న ఆశ, నమ్మకం నాకున్నది. నేను ఐపీఎస్ అధికారిని అయినా, నాదీ మీ అందరి లాంటి నేపథ్యమే. మారుమూల ప్రాంతాల్లో చదవడం, మంచి అవకాశాల కోసం నగరాలకు రావడం, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఏదో సాధించాలనే పట్టుదలతో రాత్రింబవళ్లు చదవడం, చివరికి విజయం సాధించడం తర్వాత పోలీసు అకాడమీలో ట్రెనింగ్ ఒక గొప్ప అనుభూతి . అది జీవితానికి ఒక గొప్ప క్రమశిక్షణను అలవాటు చేసింది. మూడు దశాబ్దాలుగా నాకు వచ్చిన ఈ అరుదైన అవకాశాన్ని (పోలీసు ఉద్యోగం) చేతనైనంత మేర ప్రజలకు మేలు చేయడానికే ఉపయోగించాను. మీరు కూడా అలాగే వాడాలి. ఈ విషయాన్ని చాలారోజుల తర్వాత విక్టర్ ఫ్రాంకెల్ రాసిన 'అర్థం కోసం అన్వేషణ' పుస్తకంలో చదివాను. మీరు కూడా చదవండి. మీకు ఆత్మహత్య చేసుకోవాలనిపించదు. నేను పోలీసు ఉన్నతాధికారి కావడం వల్ల నేను పుట్టి పెరిగిన ఊరు చివరలో ఉన్న మా కాలనీ ప్రజలకు, నా స్నేహితులకు, ఒక గుర్తింపు వచ్చింది. నేను పోలీసు వాహనంలో మా ఊరికి పోయినప్పుడు మా బస్తీ ప్రజల ఆనందానికి అవధుల్లేవు. మీ అందరికీ ఇలాంటి అనుభవాలే ఎదురై ఉంటయి. మీరందరూ, మీ మీ సమూహాల్లో సెలబ్రిటీలు. మీ తల్లిదండ్రులు మీకు తెలవకుండా మీ గురించి చాలా గొప్పగా ఊర్లో చెప్పుకుంటరు. ఒక్క మాటలో చెప్పాలంటే మీరు మీ కుటుంబాలకు, మీ సమాజానికి, సమూహానికి ఒక గొప్ప బలం. మనంతటికి మనం ఆత్మహత్యలు చేసుకుంటే వాళ్ల పరిస్థితి ఏమిటి? ఆలోచించండి. అసలు ప్రతిరోజు చావులను ఎఫ్ఐఆర్‌లు, పంచనామాలు, పోస్టుమార్టంల రూపంలో చూసే మనకు చావాలన్న ఆలోచన రావడమే విడ్డూరంగా ఉన్నది! అయినా, మనుషుల ప్రాణాలను కాపాడటానికి జీతం తీసుకునే మనం, మన ప్రాణాలు మనమే తీసుకోవడం ఏమిటి?

మీకు తెలుసా?: ప్రతిరోజూ మన వల్ల మనకు తెలియకుండా ఎన్నో జీవితాలు సురక్షితంగా ఉంటాయి. గొప్ప విలువ ఉన్న ఇలాంటి జీవితాన్ని, ఒక పిరికి ఆలోచనతో, క్షణికావేశంలో నాశనం చేసుకోవద్దు. మనం చేసే చిన్న చిన్న తప్పుల గురించి రోజుల తరబడి ఆలోచించే సమయం ఎవరికీ లేదు. తప్పులను డిలీట్ చేసుకొని మనం ముందుకు సాగాల్సిందే. నిజం చెప్పాలంటే ఎవరి బతుకుల్లో వారు బిజీగా ఉన్నారు. ఆరోగ్యం బాగా లేకపోతే డాక్టర్ దగ్గరికి పోవాలి. మరో మహిళనో/ మరో పురుషుడో మన జీవితాల్లోకి అక్రమంగా ప్రవేశిస్తే వెంటనే మన జీవిత భాగస్వామితో ఆ విషయాన్ని నిర్మొహమాటంగా పంచుకోవాలి, పరిష్కారం కనుక్కోవాలి. అంతేకానీ, అందరికీ తెలుస్తుందని భయపడి ప్రాణాలు తీసుకుంటే మీ పిల్లలు, తల్లిదండ్రులు రోడ్డు మీద పడుతారు కదా?

నా అనుభవంతో పాటు కొంతమంది నిపుణులు, పోలీసు అధికారులతో మాట్లాడి కింది సలహాలు ఇస్తున్నా ను. దయచేసి చదివి, పాటించండి. జీవిత భాగస్వామి ఎంపికలో వీలైనంత జాగ్రత్త పడండి. డేటింగ్ చేయడం చెడ్డదేం కాదు. కుదిరితే ట్రై చేయండి. వరకట్నం తీసుకోవడం ఆపండి. పెండ్లి అనేది ఒక వ్యాపారం కాదు. మీ కుటుంబం ఫొటోను మీరు పనిచేస్తున్న ప్రదేశంలో ఉంచుకోండి. మీ సెల్‌ఫోన్ వాల్‌పేపర్‌గా మార్చుకోండి. మీరు డ్యూటీలు బాగా చేయండి, డ్యూటీ అయిపోయిన తర్వాత మాత్రం కుటుంబంతో గడపండి, సెల్‌ఫోన్‌తో కాదు. వీలైనప్పుడల్లా కనీసం రోజుకు గంటసేపు వ్యాయామం చేయండి. పోలీసు అకాడమీ రోజులను గుర్తుచేసుకోండి. బిజీగా ఉన్నామని మాత్రం తప్పించుకోకండి.

బందోబస్తులో ఉన్నపుడు ఖాళీ సమయాన్ని ఫోన్‌లో బెట్టింగ్, ఈజీ లోన్, చాటింగ్ యాప్‌లకు కేటాయించ కుండా మంచి పుస్తకాలు చదువండి. దయచేసి ఏదైనా ఒక గేమ్‌ను (ఆన్‌లైన్ కాదు) అలవాటు చేసుకోండి. క్రీడాకారులు ఆత్మహత్యలు చేసుకోరు గమనించండి.

బెట్టింగ్, సట్టా, మట్కా, చీప్ లోన్, ఫేక్ క్రిప్టో కరెన్సీ ఇవన్నీ గంజాయి లాంటి వ్యసనాలు. వీటికి దూరంగా ఉండండి.

పోలీసులకు ప్రత్యేకంగా అపరిచిత వ్యక్తులతో చాటింగ్ బెడద ఉంటుంది. అలాగే మన దగ్గరికి నిస్సహాయ పరిస్థితిలో వచ్చిన వ్యక్తుల బాధను అర్థం చేసుకోవాలి, సహాయం చేయాలి. కానీ, వాళ్లతో వ్యక్తిగత సంబంధాలు కొనసాగించకూడ దు.

పై అధికారులు ఎవరైనా ఇబ్బంది పడితే సెలవు పెట్టి వెళ్లండి లేదా వేరే ప్రాంతానికి బదిలీ చేయించుకోండి. తప్పనిసరి పరిస్థితుల్లో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయండి.

మానసిక ఒత్తిడి ఉన్నపుడు కౌన్సెలర్ల వద్దకు వెళ్లి మీ సమస్యలు వారికి చెప్పుకోండి. ఉపశమనం కలుగుతుంది.

డబ్బు సంపాదించే ఆలోచన ఉండ టం తప్పు కాదు. మీ కుటుంబసభ్యులతో ఉద్యో గం లేదా వ్యాపారం చేయించండి. వాళ్లకు మీ రోజువారీ ఉద్యోగంతో, నేరస్థులతో సంబంధం లేకుండా చూసుకోండి.

ఏడాదికోసారి విపాసన (మెడిటేషన్) లేదా విహారయాత్రలకు కుటుంబంతో వెళ్లండి. మీరు పది రోజులు డ్యూటీలో లేకపోతే కొంపలేం మునిగిపోవు. పక్క పోలీసు/ ఇతర విభాగాల ఉద్యోగస్థులతో పోల్చుకోకండి. మనశ్శాంతి ఉండదు. కనిపించేదంతా బంగారం కాదు. ఎవరి బాధలు వాళ్లకుంటయి. మీకు ఇష్టమైన వ్యక్తుల పేరు మీద స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటుచేసి పేద ప్రజలకు సేవ చేయండి.

మీకు ఇష్టమైన మంచి పేరున్న పై అధికారులను (సర్వింగ్/రిటైర్డు) మార్గదర్శులుగా తీసుకోండి. వారిని తరచుగా కలవండి.

పోలీసు ఉన్నతాధికారులకు విన్నపం

పోలీసు ట్రైనింగ్‌లో ఏదో తీవ్రమైన లోపం ఉన్నది. ఔట్ డోర్‌ను కొంత కఠినతరం చేయండి. చాలామందికి సెల్యూట్ కూడా సరిగా రావడం లేదు. పోలీసు కుటుంబాలకు ఉచిత కౌన్సెలర్ సౌకర్యం కల్పించండి. సఖీ సెంటర్లు మన కుటుంబాలకు కూడా అవసరం.

తరచుగా పండుగల తర్వాత పోలీసు కుటుంబాలతో బఢాఖానా (గెట్ టు గెదర్)లు నిర్వహించండి. వాటిని నామ్‌కే వాస్తేగా పెట్టవద్దు.

చిన్న చిన్న తప్పులకు ఛార్జ్ మెమోలు, సస్పెన్షన్‌లతో ఇబ్బంది పెట్టకండి. దయచేసి కౌన్సెలింగ్ ఇవ్వండి.

బెట్టింగ్, లోన్లు, మద్యం, చాటింగ్, అక్రమ సంబంధాలకు బానిసలైన ఉద్యోగుల కోసం జిల్లాలో/ బెటాలియన్లలో 'డీ అడిక్షన్ సెంటర్లను' ఓపెన్ చేయండి.

ఆదర్శంగా బతుకుతున్న కుటుంబాలకు గుడ్ సర్వీసు ఎంట్రీ, కమెండేషన్ లెటర్, బెస్ట్ ఫ్యామిలీ ఆఫ్ ద వీక్, మెడల్స్ ఇవ్వొచ్చేమో ఆలోచించండి.

ప్రతి పోలీస్‌స్టేషన్‌లో క్రీడలకు వెసులుబాటు కల్పించండి. ఆరోగ్య భద్రత బిల్స్ రెగ్యులర్‌గా వచ్చేట్టు చూడండి. సరెండర్ లీవ్‌లు టీఏలు రెగ్యులర్‌గా చెల్లించండి.

పోలీసు ఫైనాన్స్ కార్పొరేషన్ లేదా కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఏర్పాటుచేస్తే ఈజీ లోన్‌ల బారిన పడరు.

-డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్

# సమగ్ర సర్వే సమగ్రమా?

బీసీలకు 42శాతం రిజర్వేషన్ అన్న కామారెడ్డి డిక్లరేషన్‌ను ఎన్నికలు ముగియగానే ఆరునెలల్లో అమలు చేస్తామని కాంగ్రెస్ వాగ్దానం చేసింది. ఆరునెలల కాలయాపన తర్వాత బీసీ వర్గాల డిమాండ్‌తో డెడికేటెడ్ బీసీ కమీషన్‌ను నియమించింది. డిసెంబర్ మాసానికే సర్వే పూర్తి చేస్తామని ప్రకటించింది. రూ.150కోట్ల కేటాయింపు జరిగినా, 94 వేల మంది ఎన్యుమరేటర్లు, 9000 మంది సూపర్‌వైజర్లు పని చేస్తున్నా, వంద రోజులు కావొస్తున్నా ఇంకా సర్వే పూర్తి కాలేదు. గ్రామీణ ప్రాంతాల్లో 90 శాతానికి పైగా పూర్తయ్యిందనీ, హైదరాబాద్ జీహెచ్ఎంసీ పరిధిలో సగానికి పైగా సర్వే పూర్తి కాలేదనీ అంటున్నారు.

బీసీలు సామాజిక ఆర్థిక రాజకీయ రంగాల్లో ఏ దశలో ఉన్నారు, ఏయే కులాలు ఎంతగా వెనుకబడి ఉన్నాయి, అలాగే ప్రధానంగా ఎంబీసీలు, సంచార, అర్ధసంచార, విముక్త జాతుల వారి దీనస్థితీ.. ఈ సర్వే ద్వారా వెల్లడవుతాయని బడుగులు ఆశగా ఎదురుచూస్తున్నారు. సమగ్ర కుటుంబ సర్వే తూతూ మంత్రంగా చేస్తే అది బీసీ సామాజిక వర్గాలకు తీవ్ర నష్టంగా భావించాల్సి వస్తుంది.

అన్ని జిల్లాల్లో ఈ సర్వే పూర్తయ్యిందని డెడికేటెడ్ కమీషన్ ఇంతకు ముందే తెలియజేసింది. హైదరాబాద్ నగరమంటే 1/3 తెలంగాణ. సుమారు కోటి మందికి పైగా హైదరాబాద్ నగరంలో నివసిస్తున్నారు.



హైదరాబాద్ నగరంలో సమగ్ర సర్వే అంటే కొంచెం కష్టంతో కూడుకున్న పనే. రాష్ట్ర ప్రణాళికా శాఖకు కూడా అదొక సవాలు. మా ఇళ్లకు సర్వేకు ఎవరూ రాలేదని చెబుతున్న వాళ్ళ సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఈ అంశంలో రాష్ట్ర ప్రణాళికా శాఖ చేస్తున్న కృషి కూడా అంతగా కనిపించడం లేదు. మా ఇంటికి రాలేదని చెబుతున్న వారు ఈ విషయంపై ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదంటున్నారు. ఇలా పట్టణాల్లో అసమగ్రంగా సర్వే పూర్తి చేసి ఉంటే అది బీసీలకు తీరని నష్టమే. రాష్ట్ర ప్రణాళికా శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని జీహెచ్ఎంసీ పరిధిలో క్షేత్రస్థాయికి వెళ్ళాలి. చాలామంది బీసీలలో తమ కుటుంబ




వివరాలను పూర్తిగా చెప్పేస్తే తమకు ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలు, పింఛన్లు, రేషను కార్డులు పోతాయన్న భయం ఉంది. కుటుంబానికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సర్వే బృందానికి వెల్లడించటం వల్ల ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు ఏమీ రద్దు కావని ప్రజలకు భరోసా ఇవ్వాలి. ఇందుకు సంబంధించిన విస్తృతమైన అవగాహన కల్పించాలి. కానీ ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనంగా ఉన్నది. మరో పదిరోజుల్లో డెడికేటెడ్ కమిషన్ తన సర్వే నివేదిక ఇవ్వాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. సమగ్ర సర్వే అసమగ్రంగా జరిపితే బీసీ జనాభాను తక్కువగా చూపించే ప్రమాదం ఉంది. దీని వల్ల బీసీలకు తీరని నష్టం జరుగుతుంది. బీసీ కుటుంబాల సమగ్ర కుటుంబ సర్వే లెక్కలు లోతుల్లోకి వెళ్ళి చూస్తామని చెప్పి లెక్కలు చూడకుండా వదిలేస్తున్నారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మేము సమాచారం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పేవారి దగ్గరకు సర్వే బృందం పోలేకపోతున్నదన్న విమర్శలను కూడా జయించాలి.

సర్వేను సమగ్రంగా చేయడానికి గడువును పొడిగించాలి. లేకపోతే ఈ సర్వే తూతూ మంత్రంగానే చేస్తున్నట్లు బీసీలు అనుమానించాల్సి వస్తుంది. గత 77 ఏళ్ళలో బీసీల కోసం నియమించిన అనంతరామన్ కమిషన్ (1970), మురళీధరరావు కమిషన్ (1982), పుట్టస్వామి కమిషన్ (1994%-%2002), దాళ్వ సుబ్రహ్మణ్యం కమిషన్లు (2004%-%-2011) బీసీల విద్యా ఉద్యోగాల రిజర్వేషన్ల వరకు మాత్రమే పరిమితమైన సిఫారసులు చేశాయి. ఇప్పుడు నియమించిన డెడికేటెడ్ కమిషన్ మాత్రమే స్థానిక సంస్థల్లో పొలిటికల్ రిజర్వేషన్లపై నియమించిన తొలి కమిషన్. ఈ సమగ్ర సర్వేకు సంబంధించి కర్ణాటక ప్రభుత్వం తీవ్రంగా కృషి చేసి నివేదికను ఇచ్చింది. ఒక్క బెంగుళూరు మహానగరం పైనే ప్రత్యేక శ్రద్ధతో ఎక్కువ రోజులు విస్తృతంగా తిరిగి నివేదిక తయారు చేశారు. మన ప్రణాళికా శాఖ కూడా ఏ గడప వదలకుండా సమగ్ర సర్వే చేసేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే బీసీలకు తీవ్ర నష్టం జరుగుతుంది.

# అప్పుడు ఇల్లే వైకుంఠం

భక్తి



వైకుంఠ ఏకాదశి మహాపర్వదినానికి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. ఈ రోజున సంభవించిన దైవ లీలలు ఎన్నో ఉన్నాయి. వాటిలో ఒకటి: విష్ణు సేవకులలో ఒకడైన పరమభక్తుడు ఈ భౌతిక ప్రపంచంలో తన ప్రయాణాన్ని ముగించి, విష్ణులోకానికి వెళ్ళిన సందర్భం. ఆ విశిష్ట భగవత్ సన్నిధానానికే 'వైకుంఠం' అని పేరు. 'విగత కుంఠ యస్మాద్ వైకుంఠ'... 'విగత' అంటే 'పోయినది' అనీ, 'కుంఠ' అంటే 'ఆందోళన', 'ఆత్రుత', 'ఆవేదన' అని అర్థం. ఏ ప్రదేశంలోనైతే ఆతృతకు, ఆందోళనకు, ఆవేదనలకు తావులేదో... ఆ ప్రదేశమే వైకుంఠం. వైకుంఠాలు అనేకం. మనం నృసింహ భగవానుడి పట్ల ఆకర్షితులమైతే... ఆ నృసింహ వైకుంఠానికి చేరుకుంటాం. అలాగే కేశవ, మాధవ, గోవింద, మధుసూదన, శ్రీరామ తదితర రూపాల పట్ల ఆకర్షితులైనవారు సంబంధిత వైకుంఠాలను చేరుకుంటారు. సాక్షాత్తూ వైకుంఠనాథుడైన శ్రీమహావిష్ణువు స్వయంగా వైకుంఠద్వారం వద్దకు వచ్చి, తన ప్రియభక్తుణ్ణి స్వాగతించడమే వైకుంఠ ఏకాదశి విశిష్టత. భగవత్సందేశాన్ని లోకానికి బోధించే భక్తునికన్నా తనకు ప్రియమైనవారు మరొకరు లేరని 'భగవద్గీత'లో శ్రీకృష్ణుడు వివరించాడు. ఈ శుభ తిథినాడు వైకుంఠ ద్వారంలోనికి ప్రవేశించి, ఉత్తర ద్వారం వద్ద ఆసీనుడైన భగవంతుణ్ణి దర్శనం చేసుకున్నవారు... మోక్షానికి అర్హత పొందుతారని, ప్రస్తుత దేహాన్ని త్యజించిన తరువాత వైకుంఠానికి చేరగలరని శాస్త్రోక్తి. మనమందరం ఈ భౌతిక ప్రపంచమనే అసహజమైన నివాసంలో చిక్కుకుపోయి ఇబ్బందులు పడుతున్నాం. ఆత్రుత, ఆవేదనల మధ్య కొనసాగే జీవన పోరాటంలో విసిగిపోతూ ఉంటాం. ఇలాంటివాటిని మనలో ఎవరూ కోరుకోం. ఎన్ని భోగభాగ్యాలు ఉన్నా... అంతరంగంలో ఏదో ఒక వెలితి ఉండనే ఉంటుంది. మన నిజ నివాస స్థానమైన ఆ భగవత్సన్నిధానంలో మనం లేకపోవడమే ఆ వెలితి. మరి ఎక్కడికి ఎలా చేరుకోగలం? మన అసలైన ఇంటికి తిరిగి వెళ్ళడం ఎలా? వైకుంఠనాథుడైన ఆ విష్ణుమూర్తిని లేదా నారాయణుణ్ణి లేదా శ్రీకృష్ణుణ్ణి దర్శించడం ఎలా? సామాన్య జనులకు ఈ మార్గ నిర్దేశం చేయడానికే విశుద్ధ భక్తులు ఈ లోకంలో అవతరిస్తూ ఉంటారు.

మన కర్తవ్యమేమిటి?

వైకుఠం అనేది కేవలం 'ఒక భౌతికాతీతైన లోకం' మాత్రమే కాదు. ఎలాగైతే విష్ణు భగవానుడు విస్తరించి... ఒక ఆలయంలో మూర్తిగా వెలసి, మనకు దర్శనం ఇస్తాడో... అదే విధంగా వైకుఠం కూడా విస్తరించగలదు. ఈ కలియుగంలో శ్రీకృష్ణుడి పవిత్రనామాలను ఎవరు జపిస్తారో... వారి ఇంట్లోకి వైకుంఠమే స్వయంగా ప్రవేశిస్తుంది. కాబట్టి కుటుంబ సభ్యులతో కలిసి భగవన్నామాలను జపిస్తూ... మన ఇంటినే వైకుంఠంగా తీర్చిదిద్దుకోవచ్చు. కాబట్టి 'హరే కృష్ణ హరే రామ' నామాలను జపించండి. మీ ఇంటిని వైకుంఠంగా మార్చుకోండి. తదుపరి జన్మలో దివ్య వైకుంఠ లోకానికి తిరిగి వెళ్ళండి. అదే ప్రతి జీవునికీ అంతిమ లక్ష్యం.

వైకుంఠ ఏకాదశిని ఎలా జరుపుకోవాలి?

.ఏకాదశి వ్రతాన్ని ఆచరించాలి. ధాన్యాలు, పప్పు దినుసులు భుజించకూడదు. పండ్లు, పాలు, సగ్గుబియ్యం లాంటివి తీసుకోవచ్చు

. విష్ణు ఆలయాన్ని సందర్శించాలి. విష్ణు నామాన్ని జపిస్తూ వైకుంఠ ద్వారంలోకి ప్రవేశించాలి. ఆలయంలో తీర్థ ప్రసాదాలు స్వీకరించాలి.

. హరేకృష్ణ మంత్రాన్ని జపించాలి, కనీసం నూట ఎనిమిది సార్లు పఠించడం ఉత్తమం.

. భగవద్గీత లేదా శ్రీమద్భాగవతాన్ని పఠించాలి.

. నిత్యాన్నదానానికి లేదా గోసేవకు దానధర్మాలు చేస్తే మంచిది.

# నవతార



## మొటిమలు మిమ్మల్ని వేధిస్తున్నాయా.. ఇలా వదిలించుకోండి..



మారుతున్న జీవనశైలితో పాటు ఆహారపు అలవాట్ల కారణంగా అనేక ఆరోగ్య సమస్యలు మనల్ని వెంటాడుతాయి. అమ్మాయిలు ముఖ్యంగా మొటిమల సమస్యతో ఇబ్బంది పడుతుంటారు. ముఖంపై మొటిమలు వారి అందాన్ని దెబ్బతీస్తాయి. మొటిమలు రావడానికి అనేక కారణాలు ఉండవచ్చు. ప్రస్తుతం చాలా మంది మొటిమల సమస్యతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అలాంటి వారు కొన్ని హెూం రెమెడీస్ వాడటం వల్ల మంచి ఫలితం ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.సరైన పోషకాహారాన్ని అనుసరించడం చాలా ముఖ్యం. ముఖ్యంగా చిన్న వయస్సులో హార్మోన్ల మొటిమలు ఎక్కువగా కనిపిస్తాయి. శరీరం అధికంగా సెబమ్‌ను ఉత్పత్తి చేసినప్పుడు హార్మోన్ల మొటిమలు చాలా సాధారణం. దీనికి నివారణగా చాలా మంది నేచురల్ రెమెడీస్‌ని అనుసరిస్తుంటారు. ఈ కథనంలో మొటిమలను వదిలించుకోవడానికి ఎలాంటి ఆహార పదార్థాలు తీసుకుంటే మంచిదో తెలుసుకుందాం.

ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉండే ఆహారాలు

ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు హార్మోన్ల మొటిమలను నియంత్రించడంలో ముఖ్యమైనవి. ఇది శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడుతుంది. గుమ్మడికాయ గింజలు, పొద్దుతిరుగుడు గింజలు, బాదం, వాల్‌నట్స్ వంటి ఒమేగా-3 అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకుంటే మంచిది. ఈ ఆహారాలు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి శరీరంలోని హార్మోన్లను సమతుల్యం చేయడంలో సహాయపడతాయి.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
5 హైదరాబాద్ శనివారం 11 । జనవరి । 2025

# ఇన్‌స్టా అన్నపూర్ణ.. ఆమె రోటి పచ్చడి నూరుతుంటే.. ఇంటిల్లిపాదీ నోరూరాల్సిందే







ఆమె రోటి పచ్చడి నూరుతుంటే.. ఇంటిల్లిపాదీ నోరూరాల్సిందే. వంకాయ బడితం చేస్తే.. వాడకట్టంతా ఇంటి ముందు వాలిపోతుంది. పులిహెూర కలుపుతున్నదని తెలిస్తే.. ఉపవాస దీక్ష మధ్యాహ్నానికే ముగుస్తుంది. ఆ పెద్దావిడ అమృత హస్తం గురించి చుట్టాలు, పక్కాలకే కాదు ఊరంతా తెలుసు! ఏడాది క్రితం నుంచి ఆమె తిరగమోత పెట్టినా ఇన్‌స్టాలో లైకుల మోత మోగుతున్నది. 89 ఏండ్ల పెద్దావిడ రోజుకో వెరైటీతో ఈ తరాన్ని పలకరిస్తున్నది. 'ద అయ్యర్ పాతి' పేరుతో పాకయాగం చేస్తూ ఇన్‌స్టా అన్నపూర్ణగా పేరొందిన సరస్వతి నారాయణస్వామి ఇప్పుడు ఓ సెలెబ్రిటీ. ఏడాదిలోనే 84 వేల మంది ఫాలోవర్లను సొంతం చేసుకొని.. సామాజిక మాధ్యమాల్లో దూసుకుపోతున్న బామ్మ జర్నీ ఇది..

అవే కూరగాయలు.. అదే వంట పద్ధతి. కానీ, కొందరు ఆడంబరంగా వంట చేసినా ముద్ద నోటికి దిగదు. మరికొందరు పైపైన వంట కానిచ్చినా.. 'అద్భుతః' అన్నట్టుగా ఉంటుంది పదార్థం. సరస్వతి బామ్మ రెండో రకం. వంటింటి రాజ్యాన్ని ఆమె 78 ఏండ్లుగా పరిపాలిస్తున్నది మరి. పదకొండేండ్ల వయసులో గరిటె తిప్పడం అలవాటు చేసుకున్న ఆమె.. సంప్రదాయ రుచులను చేయడంలో సిద్ధహస్తురాలు. సరస్వతి తల్లిదండ్రులకు పదకొండు మంది సంతానం. ఆరో కాన్పులో ఈమె జన్మించింది. ఆమెకు పదేండ్లు ఉండగా తల్లి కన్నుమూసింది. అప్పట్లో వీళ్ల కుటుంబం కాలికట్‌లో ఉంటుండేది. ఇల్లాలు లేని ఇల్లు. పైగా పెద్ద కుటుంబం. సరస్వతి మేనత్త వారింట్లోనే ఉండేది. వంట బాధ్యత నిర్వర్తిస్తున్న మేనత్తకు చేదోడువాదోడుగా ఉండటం అలవాటు చేసుకుంది సరస్వతి. ఆమె వంట ఎలా చేస్తుందో దీక్షగా గమనించేది. అడపాదడపా తనూ చేతులు కాల్చుకునేది. ఒకట్రెండేండ్లు గడిచే సరికి మేనత్తకే పాఠాలు చెప్పేంతగా పాకశాస్త్రంపై పట్టు సాధించింది.

**ముద్దుల కోడలు**

1959లో సరస్వతి వివాహం అయింది. భర్త బ్యాంకు ఉద్యోగి. బెంగళూరులో కొత్త కాపురం పెట్టారు. ఆమె వంటకాలకు ఆయన దాసోహం అయ్యాడు. పూటకో వెరైటీ చేయమని పురమాయించి మరీ రుచులు ఆస్వాదించేవాడు. అత్తారిల్లూ పెద్దదే! ఆరుగురు తోడికోడళ్లు. అత్తగారి పెత్తనం షరామామూలే! పైగా సనాతన వైదిక కుటుంబం. మడి, ఆచారాలు కామన్. ఆ కాలం ఇల్లాళ్లు వీటన్నిటినీ గౌరవంగా, బాధ్యతగా భావించేవారు.

సరస్వతిదీ అదే మనస్తత్వం. ఆ వైఖరే అత్తగారితో ముద్దుల కోడలు అనిపించుకునేలా చేసిందని ఇప్పటికీ సిగ్గుపడుతూ చెబుతారు సరస్వతి. 'అందరూ బాగానే వండుతారు. నువ్వు చేస్తే ఏదో మంత్రం వేసినట్టుగా ఉంటుందే కోడలా! వంట చేయడాన్ని ఏదో పనిలా కాకుండా.. క్రతువుగా భావిస్తావు' అని అత్తగారు సరస్వతికి తరచూ కితాబిచ్చేవారట. దక్షిణాది వంటకాల్లోని వెరైటీలన్నీ చిటికెలో చేసేస్తారామె. పాలక్కడ్ పాలకూర మొలకలు, మద్రాస్ రసం, బెంగళూరు సాంబారు ఇలా శాకాహార వంటకాలు వందల రకాలు చేయడంలో ఆమెది అందెవేసిన చేయి.

**అలా మొదలైంది..**

దశాబ్దాలు గడిచిపోయాయి. సరస్వతి దంపతులకు పిల్లలు, ఆ పిల్లలకు పిల్లలూ కలిగారు. 80వ పడిలోనూ మూడో తరానికి వండి వడ్డిస్తూ ముచ్చట తీర్చుకుంటున్నారామె. ఆ వంటకాలు తింటూ 'నువ్వు సూపర్ బామ్మ' అని పిల్లలు తెగ పొగిడేవారు. ఈ ప్రశంసలు విని ఆమె నవ్వి ఊరుకునేదంతే! ఇదిలా ఉండగా.. ఓసారి తన మనవరాలికి కూతురు పుట్టినప్పుడు దిష్టి దారం పేని కట్టింది సరస్వతి. ఆ వైనాన్నంతా మరో మనవరాలు వీడియో తీసి ఇన్‌స్టాలో పోస్టు చేసింది. దిష్టి దారం ప్రత్యేకతను కూడా ఆమెతోనే చెప్పించింది. ఆ వీడియోకు విపరీతంగా లైకులు వచ్చాయి. ఇదేదో బాగానే ఉందనిపించింది. 'బామ్మా! నీకెన్నో ఫుడ్ వెరైటీలు వచ్చుకదా! వాటన్నిటినీ వీడియోలు తీసి ఇన్‌స్టాలో పోస్టు చేద్దాం' అన్నదట. 'ఈ వయసులో ఇవన్నీ ఎందుకే?' అని అభ్యంతరం చెప్పారు సరస్వతి. మనవరాలు వినలేదు. చివరికి బామ్మకు ఒప్పుకోక తప్పలేదు. అలా 2024 జనవరిలో 'ద అయ్యర్ పాతి' పాకశాల మొదలైంది.

**ఏడాదిలోనే..**

రకరకాల వంటకాలు ఆమె వండే విధానం చూసి ఫాలోవర్ల సంఖ్య పెరుగుతూ వచ్చింది. ఏడాదిలో ఏకంగా 300 రకాల వంటల తయారీ వీడియోలు పోస్టు చేశారు సరస్వతి. అవన్నీ సూపర్ హిట్టే! పప్పు, పచ్చిపులుసు లాంటి సాదాసీదా వంటలు కావవి. తరాల కిందట వాళ్లు రుచిగా, శుచిగా వండుకున్న సంప్రదాయ పాకాలు. వాటిని ఈ తరానికి పరిచయం చేస్తూ.. పాత రుచులనే కొత్తగా అందిస్తున్నారు సరస్వతి. మజ్జిగ పులుసులో వెరైటీలు, వంకాయ పచ్చళ్లలో రకాలు, ముద్దపప్పు మతలబులు, మిర్చీబజ్జీ ఘుమఘుమలు, అరటికాయ మసాలా, పెరుగుతో వండే పప్పుకూరలు ఇలా వివిధ రకాల వంటలు రీల్స్ చేసి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేస్తున్నారామె. మనవరాలి సాయంతోనే కావొచ్చు! కానీ, ఆమె మాటతీరు, వంటకాలు చేసే నైపుణ్యానికి ఈ తరం ఫిదా అయింది.

ఏడాదిలోనే దాదాపు 84 వేల మంది ఆమెకు ఫాలోవర్లుగా మారారు. అంతేకాదు, 'ద అయ్యర్ పాతి' పేరుతో యూట్యూబ్ చానెల్ కూడా నిర్వహిస్తున్నారు సరస్వతి. ఇందులో పాకశాస్త్ర పాఠాలు పంచుకోవడంతో పాటు వాగ్గేయకారుల కృతులనూ రసరమ్యంగా ఆలపిస్తారు కూడా! 'నాకు పదిహేనేండ్లు వచ్చినప్పటి నుంచి వంటలు చేస్తూనే ఉన్నాను. నేను వండిన పదార్థాల్ని ఇంట్లోవాళ్లు తృప్తిగా ఆరగిస్తుంటే నా కడుపు నిండేది. కానీ, ఈ వంటకాలే నాకు ఇంతటి పేరు ప్రఖ్యాతులు తెస్తాయని ఎన్నడూ ఊహించలేదు. ఇన్నాళ్లకు నా ప్రతిభకు ఇలా గుర్తింపు రావడం చాలా ఆనందంగా ఉంద'ని చెబుతున్న సరస్వతి నారాయణస్వామి అచ్చంగా ఇన్‌స్టా అన్నపూర్ణే!

# ఫ్యాషన్ రంగవల్లిక బంజారా అల్లిక



దుస్తులంటే నాగరికత. ఆ దుస్తులే అస్తిత్వ పతాకలు. రంగులే అభిరుచుల వ్యక్తీకరణ. ఆహార్యమే గుర్తింపు, గౌరవం, వారసత్వం. అవన్నీ కోల్పోతే పరాయీకరణే. రంగురంగుల హంగులు ఉండే వస్త్రశ్రేణితో అలరించిన నిన్నటి తరం బంజారాలు.. కాల ప్రవాహంలో తమ ఆహార్యాన్ని కోల్పోయారు. ఈ నేపథ్యంలో గతించిన వైభవాన్ని తిరిగి తీసుకురావడమే కాదు.. ఆ బంజారాల వస్త్ర సౌందర్యాన్ని ఆధునిక దుస్తులకు అపాదిస్తున్నది బంజారా కసూతి సంస్థ. లంబాడీ మహిళలను ఆత్మన్యూనత నుంచి ఆత్మగౌరవం వైపు నడిపిస్తున్నది.

తెలంగాణలో లంబాడీలు ఉన్నట్టే.. కర్ణాటకలోనూ ఉన్నారు. వీరిని లంబానీలు అని పిలుస్తారు. ప్రాంతం వేరైనా వీరి కట్టూ, బొట్టూ ఒకేలా ఉంటుంది. విజయపుర ప్రాంతంలో లంబాడీ సామాజిక వర్గానికి చెందినవాళ్లు అధిక సంఖ్యలో ఉంటారు. ఇక్కడి మహిళలు చూపు తిప్పుకోలేనంత అందమైన దుస్తులు, ఆభరణాలను నిండుగా ధరించేవారు. ఒకప్పుడు వీరి ఆహార్యం చూడగానే బంజారాలని గుర్తుపట్టేవాళ్లు. కానీ, ఇప్పుడు తలపై నుంచి జారుతూ ఉండే అద్దాల అంచుల టుక్రీ మెరుపులు లేవు. సంప్రదాయ గాగ్రీ (లెహంగా) కూడా ధరించట్లేదు. కాంక్లీ (రవిక లాంటిది), దాని పైనుంచి వేసుకునే ఆభరణాలు కూడా దాదాపు కనుమరుగయ్యాయి. గాగ్రీ బదులు చీర కట్టుకుంటున్నారు. ఒకప్పుడు వస్త్రధారణ వల్ల ప్రత్యేకంగా కనిపించే ఈ బంజారా బిడ్డలు సాధారణ ప్రజల్లో కలిసిపోయారు. అందరిలా ఉండాలన్న కోరిక వాళ్లకు లేదు. సంప్రదాయ వస్త్రధారణ పట్ల ప్రేమ తప్ప వ్యతిరేకత లేదు. వారసత్వ కళ మీద మమకారమే కానీ ఛీత్కారం లేదు. వారికి లేనిదల్లా ఉపాధే! డబ్బే అన్నిటినీ శాసిస్తున్న ఈ కాలంలో వారి జీవన సౌందర్యం కనుమరుగైపోయింది.

**కనువిందు చేసే అందాలు**

చేతిలో డబ్బుల్లేని కాలం దాపురించడంతో బతుకు దెరువు కోసం కూలీనాలీ చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. గూడేల్లో దర్జాగా ఉన్న బంజారా బతుకులు పట్నాల్లో పరుగులు తీయడం మొదలుపెట్టాయి. ఈ క్రమంలో వాళ్లకే సొంతమైన అల్లికలు చిక్కుల్లో పడ్డాయి. అలా మెరిసే అద్దాలు దారాల కుట్లకు దూరమయ్యాయి. రంగురంగుల అతుకులు ఆదరించేవాళ్లు లేక గతుక్కుమన్నాయి. అల్లి'కళ'కు దూరమై సంప్రదాయ వస్త్రశ్రేణిని కాదని సింథటిక్ చీరలు చుట్టుకుంటున్నారు బంజారా మహిళలు. ఆరోగ్యవంతమైన వస్త్రధారణ వదిలి రోగాల్ని అంటించే వస్త్రాలను ఆదరిస్తున్నారు. ఈ దయనీయమైన స్థితిని ఆశా పాటిల్ గుర్తించింది. విజయపురలో పుట్టిన ఆమె చిన్నప్పటి నుంచి లంబానీల దుస్తులు, వాటి ప్రత్యేకతలను ముచ్చటపడి చూస్తూ ఉండేది. కాలక్రమంలో వచ్చిన మార్పుల వల్ల లంబాడీల దుస్తులు మాయమవడం ఆమెను కలచి వేసింది. ఆ సామాజిక వర్గంలో ఎంబ్రాయిడరీ మెలకువలు తెలిసిన మహిళల్ని చేరదీసి ఆ కళను బతికించే పనికి పూనుకున్నది. బంజారా కసూతి అనే సంస్థను ప్రారంభించింది. సృజనాత్మకమైన అల్లికల్లో చేతి వృత్తుల వారి నైపుణ్యాలను, సంప్రదాయ దుస్తులను కాపాడుకోవడం ఈ సంస్థ లక్ష్యం.

**పల్లెల్లో ఫ్యాషన్ పాఠాలు**

హస్తకళలు, సంస్కృతిని కాపాడుకోవడం కోసం పాటుపడితే కడుపునిండట్లేదనే హస్తకళాకారులు ఇతర వృత్తులకు మారిపోతున్నారు. ఈ రెండు పరిణామాలతో ఎన్నో హస్తకళలు అంతరించి పోతున్నాయి. అవసాన దశలో ఉన్న లంబాడీ ఎంబ్రాయిడరీ, చేనేత హస్తకళలను కాపాడుకోవాలంటే ఆర్థిక స్వావలంబన, సామాజిక భద్రత కల్పించడం కూడా బంజారా కసూతి లక్ష్యంగా పెట్టుకుంది. విజయపుర సమీప గ్రామాలను ఒక యూనిట్‌గా ఆశా పాటిల్ ఎంపిక చేసుకుంది. ఆ గ్రామాల్లో అల్లిక నైపుణ్యం ఉన్న 18 మంది బంజారా మహిళలను గుర్తించింది.

వారంతా కలిసి పనిచేసేందుకు, కొత్త పనులు నేర్చుకునేందుకు సిద్ధపడ్డారు. మార్కెట్‌కి అనుగుణంగా ఆధునిక దుస్తులపై లంబాడీల అల్లికల డిజైన్లు వేసేందుకు వాళ్లకు శిక్షణ ఇచ్చారు. ఎంబ్రాయిడరీలో వాళ్లకు ఉన్న నైపుణ్యంతోపాటు అందులో రాటుదేలేలా, పనిచేసేలా ప్రోత్సాహాన్ని అందించింది ఆశా. వర్క్‌షాప్‌లు నిర్వహించి ఆధునిక దుస్తులు, మార్కెట్ గురించి అవగాహన కల్పించింది. బంజారా కసూతి ప్రయాణం మొదలైన తర్వాత ఆశా పాటిల్‌తో కలిసి పనిచేసేందుకు సీమా కిశోర్ చేయి కలిపింది. ఇద్దరూ కలిసి లంబాడీ కళను, సంప్రదాయాలను కాపాడుతూ రేపటి కోసం కొత్త ప్రయోగాలకు శ్రీకారం చుట్టారు.

**అద్దాల మెరుపులెన్నో**

బంజారా కసూతి లక్ష్యం నెరవేర్చేందుకు ఖాదీ, కాటన్, లినెన్, మిక్స్ ఫ్యాబ్రిక్‌లతో రూపొందించిన దుస్తులపై అల్లికల డిజైన్లను వేయించడం మొదలుపెట్టారు. సంప్రదాయ దుస్తులైన కుర్తా పైజామాల నెక్, హ్యాండ్ బార్డర్లపై అద్దాల మెరుపులు, రంగుల అల్లికలతో ఫ్యాషన్ మార్కెట్‌కి కొత్తందాలు పరిచయం చేశారు. చీరలు, రవికెలకు ఈ అల్లికలు మరింత సొబగుగా కుదిరాయి. ఇక పాశ్చాత్య దుస్తులపై వేసిన బంజారా కసూతి డిజైన్లకు విశేషంగా ఆదరణ లభించింది. యువత డిమాండ్‌కు అనుగుణంగా బంజారా అతివలు అద్భుతాలు చేశారు. ఈ విజయం తర్వాత వస్త్రంతో తయారుచేసిన హ్యాండ్ బ్యాగులు, కుషన్లపై కూడా బంజారా అద్దాల మెరుపులు అద్ది ఇల్లు చక్కదిద్దుకుంటున్నారు.

**ప్రౌఢ్ బంజారా**

చేనేత వస్త్రాలను, ఎంబ్రాయిడరీని ఈతరానికి నచ్చేలా తీర్చిదిద్దడంలో బంజారా కసూతి కృషి ఫలించింది. అనుకున్నట్టే వాళ్లకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరడంతో వేరే వ్యవసాయ పనులకు వెళ్లకుండా పూర్తిగా అల్లికలు, కుట్ల పనుల్లోనే ఉండిపోయారు ఆ మహిళలు. ఒక ప్రాంతంలో విజయవంతమైన ఈ ప్రయోగాన్ని మిగతా ప్రాంతాలకు విస్తరిస్తూ పోయారు ఆశా, సీమా. ఇప్పుడు మొత్తం అయిదు ప్రాంతాల్లో బంజారా కసూతి పని చేస్తున్నది. అరవై మంది మహిళలు ఎంబ్రాయిడరీనే జీవనాధారంగా ఎంచుకుని బతుకుతున్నారు. పూర్వీకుల నుంచి వారసత్వంగా వచ్చిన ఈ అల్లికను రేపటి తరం మరచిపోకుండా కాపాడుకునేందుకు వారికి బంజారా కసూతి ఓ అవకాశం కల్పించింది. అంతేకాదు లంబాడీల వేషభాషలపై సమాజంలో ఉండే చిన్నచూపు వల్ల వాళ్ల పిల్లల్లో న్యూనతాభావం పెరిగింది. సంప్రదాయ దుస్తులు ధరించడానికి ఆసక్తి చూపట్లేదు. బంజారా కసూతి ప్రయోగంతో బంజారా వస్త్ర శ్రేణికి నగరాల్లో ఆదరణ పెరిగింది. దీంతో తమ వారసత్వ దుస్తు లు ధరించడం కోసం ఆసక్తి చూపడమే కాదు గర్వంగా భావిస్తున్నారు బంజారా అతివలు.





# చలి పంజాకు గురికాకుండా



చలి పంజాకు గురికాకుండా సాధారణంగానే శీతకాలంలో రోగ నిరోధక శక్తి తగ్గితుంది. మరీ ముఖ్యంగా గర్భిణులపై చలి తీవ్ర ప్రభావం చూపుతుంది. జలుబు, దగ్గుతోపాటు కీళ్లు పట్టేయడం, పొడిచర్మం వంటి సమస్యలు వారిని ఇబ్బంది పెడతాయి. కొన్ని చిన్న జాగ్రత్తలు తీసుకుంటే.. చలికాలంలో గర్భిణులు ఇబ్బంది పడకుండా ఉంటారని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

సాధారణంగానే శీతకాలంలో రోగ నిరోధక శక్తి తగ్గితుంది. మరీ ముఖ్యంగా గర్భిణులపై చలి తీవ్ర ప్రభావం చూపుతుంది. జలుబు, దగ్గుతోపాటు కీళ్లు పట్టేయడం, పొడిచర్మం వంటి సమస్యలు వారిని ఇబ్బంది పెడతాయి. కొన్ని చిన్న జాగ్రత్తలు తీసుకుంటే.. చలికాలంలో గర్భిణులు ఇబ్బంది పడకుండా ఉంటారని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

చలి వాతావరణం, పదేపదే మూత్రానికి వెళ్లాల్సిరావడం వల్ల.. ఈ కాలంలో గర్భిణులు నీళు తక్కువగా తాగుతుంటారు. దాంతో డీహైడ్రేషన్ బారిన పడతారు. అయితే, గర్భిణుల్లో డీహైడ్రేషన్ చాలా ప్రమాదకరంగా పరిణమిస్తుంది. శరీరంలో తగినంతగా నీటి స్థాయులు లేకపోతే.. ఉమ్మనీరు తగ్గిపోయే ప్రమాదం ఉంటుంది. ఇది బిడ్డ ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. పరిస్థితి అలాగే కొనసాగితే.. ముందస్తు డెలివరీ అయ్యే అవకాశం ఉంటుంది. కాబట్టి.. ఏ కాలమైనా తగిన మోతాదులో నీళ్లు తాగడం మంచిది.

ఈ కాలంలో చర్మం పొడిబారడం సహజం. ఇక గర్భిణుల్లో పొట్ట పెరిగేకొద్దీ చర్మం సాగుతూ ఉంటుంది. దాంతో చర్మం పగిలి.. ఆ ప్రదేశంలో దురద పెడుతుంది. చలికాలంలో ఈ సమస్య మరింత ఎక్కువ అవుతుంది. అందుకే.. వైద్యుల సూచన మేరకు ప్రత్యేక క్రీములు, లోషన్లు, నూనెలు రాసుకోవాలి. రోజుకు ఒకటి రెండుసార్లు పొట్ట భాగంలో నెమ్మదిగా మసాజ్ చేసుకోవాలి. దీనివల్ల రక్త ప్రసరణ మెరుగవడంతోపాటు చర్మం తేమగా ఉంటుంది. ప్రసవం తర్వాత స్ట్రెచ్‌మార్క్స్ రాకుండా కూడా తోడ్పడుతుంది.

చలికాలంలో వేధించే మరో ప్రధాన సమస్య.. కీళ్లనొప్పులు. చలి గాలులకు శరీరంలోని రక్తనాళాలు కుంచించుకుపోయి.. రక్త ప్రసరణ నెమ్మదిస్తుంది. దాంతో కండరాలు, కీళ్లు బిగుసుకుపోతాయి. గర్భిణులను ఈ సమస్య మరింత ఎక్కువగా వేధిస్తుంటుంది. దీనినుంచి బయటపడేందుకు.. వైద్యుల సలహా మేరకు నిపుణుల ఆధ్వర్యంలో 'అరోమా థెరపీ' చేయించుకోవడం మంచిది. లావెండర్, టీ ట్రీ, యూకలిప్టస్ వంటి నూనెలతో శరీరాన్ని సున్నితంగా మసాజ్ చేయించుకోవాలి. దీనివల్ల రక్త ప్రసరణ మెరుగవుతుంది. శారీరక నొప్పుల నుంచి ఉపశమనం కలుగుతుంది.





## ఇండియా ఏఐతో మైక్రోసాఫ్ట్ జట్టు

**న్యూఢిల్లీ-నవభూమి:** కేంద్ర ప్రభుత్వానికి చెందిన కృత్రిమ మేధ (ఏఐ) ప్రాజెక్ట్ 'ఇండియాఏఐ'తో అమెరికన్ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ చేతులు కలిపింది. ఈ భాగస్వామ్యంలో దేశంలోని విద్యార్థులు, టీచర్లు, డెవలపర్లు, ప్రభుత్వ అధికారులు, మహిళా పారిశ్రామికవేత్తలు సహా మొత్తం 5 లక్షల మందికి ఏఐలో శిక్షణ ఇవ్వనున్నట్లు మైక్రోసాఫ్ట్ ఇండియా, దక్షిణాసియా ప్రెసిడెంట్ పునీత్ చందోక్ వెల్లడించారు. "భారత్‌లో 20 లక్షల మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు గత ఏడాదే ప్రకటించాం. ఇప్పటికే 24 లక్షల మందికి శిక్షణ అందించాం. వచ్చే ఐదేళ్లలో కోటి మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు తాజాగా ప్రకటించడం జరిగింది. ఇందుకోసం ఇండియాఏఐ మిషన్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకు న్నాం. ఈ ఒప్పందంలో భాగంగా 5 లక్షల మందికి శిక్షణ అందిస్తాం" అని చందోక్ పేర్కొన్నారు. తాజా ఒప్పందంలో భాగంగా మైక్రోసాఫ్ట్ 10 రాష్ట్రాలోని 20 నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్స్ (ఎన్ఎస్‌టీఐ), ఎన్ఐఈఎల్ఐటీ సెంటర్లలో ఏఐ ప్రొడక్టివిటీ ల్యాబ్స్‌ను మైక్రోసాఫ్ట్ ఏర్పాటు చేయనుంది. ఈ కేంద్రాల ద్వారా 20,000 మంది టీచర్లకు ఏఐ ఫండమెంటల్స్ శి క ్ ణ ఇవ్వడంతోపాటు 200 ఐటీఐల్లో 1,00,000 మంది విద్యార్థులకు ఫౌండేషన్ ఏఐ కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు కంపెనీ వెల్లడించింది. అలాగే, 'ఏఐ క్యాటలిస్ట్' పేరుతో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాన్ని సైతం ఏర్పాటు చేయనున్నట్లు చందోక్ వెల్లడించారు. ఈ కేంద్రం ద్వారా గ్రామాల్లో ఏఐ ఆవిష్కరణలను ప్రోత్సహించడంతోపాటు లక్ష మంది ఏఐ డెవలపర్లకు మద్దతివ్వనున్నారు. సమాజానికి పనికివచ్చే పరిష్కారాల అభివృద్ధిని ప్రోత్సహించనున్నారు.

## దేశంలో ఎక్కువ ఆదాయం వచ్చే రైల్వే స్టేషన్ ఇదే.. సికింద్రాబాద్ ర్యాంక్



**న్యూఢిల్లీ-నవభూమి:**భారతదేశంలోని రైల్వే స్టేషన్ల నుంచి ప్రతి సంవత్సరం కోట్లాది రూపాయలు వస్తున్నాయి. రైల్వేలు ప్రతి సంవత్సరం పలు రైల్వే స్టేషన్ల నుంచి భారీగా డబ్బు సంపాదిస్తున్నాయి. అయితే ఈ రైల్వే స్టేషన్లలో ఎక్కువ ఆదాయం ఏ స్టేషన్ నుంచి వస్తుందనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం. భారతీయ రైల్వేలు విస్తారమైన నెట్‌వర్క్ కల్గి ఉండటంతో ప్రపంచంలోనే నాల్గో అతిపెద్ద రైల్వే నెట్‌వర్క్‌ను కల్గి ఉన్నాయి. ఈ క్రమంలో ప్రతిరోజూ 13కి పైగా రైళ్లు పట్టాలపై నడుస్తాయి. ప్రతిరోజు 2 కోట్ల మంది రైల్వే ప్రయాణికులు రైళ్లలో ప్రయాణిస్తున్నారు.

కోట్లాది రూపాయలు..భారతీయ రైల్వేలో దేశవ్యాప్తంగా 7,308 కంటే ఎక్కువ రైల్వే స్టేషన్లు ఉన్నాయి. వీటి ద్వారా ప్రతిరోజూ వందలాది రైళు ్ల ప్రయాణిస్తున్నాయి. ఈ ఆదాయం ప్రధానంగా దుకాణాలు, ప్రకటనలు, ప్లాట్‌ఫారమ్ టిక్కెట్లు, క్లాక్ రూమ్‌లు, వెయిటింగ్ హాళ్లు వంటి వనరుల నుంచి వస్తుంది. దీంతో రైల్వే స్టేషన్ల ద్వారా ఏటా కోట్లాది రూపాయల ఆదాయం భారతీయ రైల్వేకు వస్తోంది. దీని కోసం రైల్వే స్టేషన్లలో అనేక ఆదాయ వనరులు ఉన్నాయి. వాటి ద్వారా రైల్వే శాఖ కోట్లాది రూపాయలను ఆర్జిస్తుంది.

**అత్యధికంగా సంపాదిస్తున్న రైల్వే స్టేషన్**

దుకాణాలు, ఇతర ప్రకటనల ద్వారా కూడా ఆదాయం వస్తుంది. ఈ క్రమంలోనే రైల్వే ప్రతి సంవత్సరం ఈ స్టేషన్ల నుంచి భారీ ఆదాయాన్ని ఆర్జిస్తుంది. రైల్వేలు ప్రకటనలు, దుకాణాలు, ప్లాట్‌ఫారమ్ టిక్కెట్‌లు, క్లాక్ రూమ్‌లు, వెయిటింగ్ హాళ్లు... ఇలా స్టేషన్‌లోని అన్ని వస్తువుల ద్వారా భారీ ఆదాయాన్ని పొందుతున్నాయి. దేశంలో అత్యధిక ఆదాయాన్ని ఆర్జించే రైల్వే స్టేషన్ దేశ రాజధాని న్యూఢిల్లీ రైల్వే స్టేషన్. రైల్వేలు విడుదల చేసిన డేటా ప్రకారం న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ 2023-24 ఆర్థిక సంవత్సరంలో అత్యధికంగా ఆర్జించింది. ఆ క్రమంలో న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ నుంచి రైల్వేకు రూ. 3337 కోట్ల ఆదాయం వచ్చింది.

**సంపాదనలో రెండో స్థానంలో?**

ఇది అత్యధిక ఆదాయాన్ని ఆర్జించే స్టేషన్ మాత్రమే కాదు, అత్యంత రద్దీగా ఉండే రైల్వే స్టేషన్లలో ఒకటిగా నిలిచింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఇక్కడి నుంచి 39,362,272 మంది ప్రయాణికులు రాకపోకలు కొనసాగించారు. స్టేషన్ల ద్వారా వచ్చే ఆదాయమే రైల్వేలకు ప్రధాన ఆదాయ వనరు. ఆదాయంలో హౌరా రైల్వే స్టేషన్ రెండో స్థానంలో ఉంది. ఈ స్టేషన్ వార్షిక ఆదాయం రూ.1692 కోట్లు. హౌరా రైల్వే స్టేషన్ అత్యంత రద్దీగా ఉండే రైల్వే స్టేషన్. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఇక్కడి నుంచి 61,329,319 మంది ప్రయాణికుల రాకపోకలు జరిగాయి.

**మూడో నంబర్‌లో ఏ స్టేషన్ ఉంది?**

వసూళ్ల పరంగా చెన్నై సెంట్రల్ మూడో స్థానంలో ఉంది. దక్షిణ భారత దేశంలోని ఈ రైల్వే స్టేషన్ ఒక్క ఏడాదిలో రూ.1299 కోట్లు ఆర్జించింది. ఈ కాలంలో 30,599,837 మంది ప్రయాణికులు రాకపోకలు సాగించారు. 500 కోట్ల కంటే ఎక్కువ ఆదాయం ఉన్న రైల్వే స్టేషన్లు నాన్-సబర్బన్ (గ్రూప్-) కేటగిరీ కింద చేర్చబడ్డాయి. ఈ జాబితాలో 28 రైల్వే స్టేషన్లు ఉన్నాయి.

**నాలుగో నంబర్‌లో ఏ స్టేషన్ ఉంది?**

ఆదాయం పరంగా తెలంగాణలోని సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నాలుగో స్థానంలో నిలిచింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో, ఇది రూ. 1276 కోట్లను ఆర్జించింది. ఇక్కడి నుంచి 27,776,937 రైల్వే ప్రయాణీకులు రాకపోకలు కొనసాగించారు. ఢిల్లీలోని మరో రైల్వే స్టేషన్ టాప్ 5లో నిలిచింది. ఢిల్లీలోని హర్జత్ నిజాముద్దీన్ రైల్వే స్టేషన్ ర్యాంకింగ్‌లో ఐదో స్థానంలో నిలిచింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.1227 కోట్లు ఆర్జించింది. ఇక్కడి నుంచి 14,537,687 మంది ప్రయాణికులు రాకపోకలు జరిపారు.

**ప్రయాణికుల రద్దీ పరంగా**

న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ ఆదాయాల పరంగా మొదటి స్థానంలో ఉండగా, ముంబై యొక్క CST రైల్వే స్టేషన్ ప్రయాణీకుల సంఖ్య పరంగా అగ్రస్థానంలో ఉంది, ఇక్కడ నుండి 51,652,230 మంది ప్రయాణికులు రైళ్లను పట్టుకున్నారు. న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో ఒక సంవత్సరంలో 39.36 కోట్ల మంది ప్రయాణికులు ప్రయాణించారు.

## హైదరాబాద్‌లో ఎలీ లిల్లీ జీసీసీ





**హైదరాబాద్:నవభూమి:**హైదరాబాద్‌లో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ (జీసీసీ) ఏర్పాటు చేయనున్నట్టు ఫార్మా దిగ్గజం ఎలీ లిల్లీ ప్రకటించింది. డిజిటల్ వ్యూహాన్ని పటిష్ఠం చేసుకుని మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు వీలుగా 1,000కి పైగా నియామకాలు చేపట్టనున్నట్టు తెలిపింది. లిల్లీ క్యాపబిలిటీ సెంటర్ ఇండియాగా (ఎల్‌సీసీఐ) వ్యవహరించే ఈ కేంద్రం ప్రపంచవ్యాప్తంగా తమ అవసరాలకు అనుగుణంగా ఆటోమేషన్, కృత్రిమ మేధ, సాఫ్ట్‌వేర్ ప్రోడక్ట్ ఇంజనీరింగ్, క్లౌడ్ కంప్యూటింగ్‌లో తమ సామర్థ్యాలు విస్తరించేందుకు కృషి చేస్తుందని కంపెనీ వెల్లడించింది. ఈ ఏడాది మధ్య కాలానికి ఈ జీసీసీ కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయని పేర్కొంది. కాగా నియామకాల ప్రక్రియ ఇప్పటికే ప్రారంభించినట్లు తెలిపింది. ప్రస్తుతం కంపెనీ బెంగళూరులో ఒక ఎల్‌సీసీఐ నిర్వహిస్తోంది. ప్రపంచం ఎదుర్కొంటున్న అతి తీవ్రమైన ఆరోగ్య సవాళ్లకు పరిష్కారాలు చూపే ఆధునిక టెక్నాలజీలు, సాధనాలు తయారు చేయగల వివిధ రంగాలకు చెందిన ఇంజనీర్లను ఎల్‌సీసీఐ హైదరాబాద్ సమీకరిస్తుందని కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ డియోగో రౌ చెప్పారు.ఆరోగ్య సంరక్షణ రంగంలో పెరుగుతున్న హైదరాబాద్ ప్రాబల్యానికి ఈ పెట్టుబడి నిదర్శనమని తెలంగాణ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.

# ప్రసారానికి సిద్ధమైన ఎంటీవీ రోడీస్ డబుల్ క్రాస్ అల్టిమేట్ అడ్వెంచర్!




**న్యూఢిల్లీ-నవభూమి:** ఐకానిక్‌గా 20వ ఏడాదిలోకి అడుగుపెట్టిన, అత్యంత ప్రేక్షకాదరణ పొందిన రియాలిటీషో MTV Roadies తన అభిమానులకు అత్యంత సాహసోపేతమైన, విలక్షణమైనసీజన్- MTV Roadies డబుల్ క్రాస్! అందించేందుకు సిద్ధమైంది. ఇప్పటికే చక్కని గుర్తింపుదక్కించుకున్న ఈ రియాల్టీ షో ఇప్పటి సీజన్‌తో వీక్షకుల్లో మరింత ఉత్కంఠతను పెంచుతూ, ప్రపంచంలో అన్ని చోట్లా కనిపించే ద్రోహం, అరుదుగా కనిపించే నమ్మకాల ప్రతి కదలికకు రెండు వైపులా పదునున్న కత్తిగా కొనసాగుతుంది. ఈ సీజన్‌లో, అభిమానులు ఉత్కంఠతతో కూడినప్రయాణాన్ని చేస్తారు. అవతార్ స్పోర్ట్స్ న్యూట్రిషన్, పోకో సహకారంతో రూపొందుతున్న, హీరోకరిజ్మా MTV Roadies డబుల్ క్రాస్, జనవరి 11న ప్రతి శని, ఆదివారాలు సాయంత్రం 7 గంటలకు జియోసినిమాలో ప్రసారం అవుతుంది. ఈ ఉత్సాహభరితమైన షోను, ఓజీ రోడీ రణ్విజయ్ సింఘా వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు. ఆయన హోస్ట్‌గా తిరిగి రావడంతో షో తన ఘన వారసత్వాన్ని ప్రేక్షకుల మదిలో మరింత సుస్థిరస్థానాన్ని దక్కించుకోనుంది. రియాల్టీ షోలో పాల్గొంటున్న ప్రతినిధులు ధీమాతో తమ ప్రయాణాన్ని కొనసాగిస్తూ, తమ ప్రత్యేక శైలితో ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు సిద్ధమయ్యారు. ఎంటీవీ రోడీస్‌తో అద్భుతమైన తన 10 ఏళ్ల ప్రయాణానికి సంబంధించిన వేడుకను ఆచరించుకుంటున్న గ్యాంగ్ లీడర్‌ప్రిన్స్ నరులా, మాస్టర్ వ్యూహకర్తగా, నిర్భయ పోటీదారుగా తన వారసత్వాన్ని పటిష్టంచేసుకో నున్నారు. తన ట్రేడ్‌మార్క్ జ్ఞానం, నిప్పులాంటి శక్తితో కలిపి, ఒక ఉత్తేజకరమైనపునరాగమనంతో నేహా ధూపియా తిరిగి వస్తున్నారు. ప్రస్తుత ఛాంపియన్ రియా చక్రవర్తి తనటైటిల్‌ను కాపాడుకునేందుకు ప్రయత్నించనున్నారు. అదే విధంగా, యూత్ ఐకాన్ ఎల్విష్ యాదవ్‌తన ముసుగులు లేని వ్యక్తిత్వంతో, తన ఉత్సాహాన్ని ప్రదర్శించేందుకు గ్యాంగ్ లీడర్‌గా అరంగేట్రంచేస్తున్నాడు.కఠినమైన మలుపులు, తీవ్రమైన సవాళ్లతో, పోటీదారులు తీసుకునే ప్రతి నిర్ణయం వారి విధినిమార్చుతూ, హై-స్టేక్ ఆటను ముందుకు కొనసాగేలా చేస్తుంది. పోటీదారులు, గ్యాంగ్ లీడర్లు ఇద్దరిమధ్య ఎప్పటికప్పుడు విచ్చినమయ్యే పొత్తులు, ఆటను మార్చే ఎత్తుగడలు వీక్షకులను ఉత్కంఠతకుగురిచేస్తాయి. ఈ అనుభవానికి ఉత్తేజకరమైన కొత్త కోణాన్ని జోడిస్తూ జియో సినిమాలో మాత్రమేప్రత్యేకంగా అందుబాటులో ఉన్న (గ్రూప్ డిస్కషన్) లైవ్ రా ఎక్స్‌ప్రీరియన్స్ అరంగేట్రం అనిచెప్పవచ్చు. శైలిని నిర్వచించే షో చరిత్రలో మొట్టమొదటిసారిగా, దేశంలోని అతిపెద్ద అడ్వెంచర్‌రియాలిటీ షోలో పాల్గొనే సభ్యుల మ్యాడ్‌నెస్, నాటకీయతను అభిమానులు ప్రత్యేకంగా, ఫిల్టర్‌లేకుండా వీక్షించవచ్చు.ఒక మైలురాయి రాయికి చేరుకున్న సీజన్ గురించి రణ్విజయ్ సింఘా మాట్లాడుతూ, MTVRoadies ప్రతిసారీ నాకు ఇంటిలా అనిపిస్తుంది. ఈ సీజన్‌లో పాల్గొనడాన్ని నేను నిజంగాప్రత్యేకంగా భావిస్తున్నాను. డబుల్ క్రాస్ థీమ్‌తో, ఇప్పటివరకు అత్యంత తీవ్రమైన, అనూహ్యమైనMTV Roadies ప్రయాణం కోసం అభిమానులు వేచి చూస్తున్నారు. ప్రిన్స్, నేహాతో తిరిగికలుస్తున్నందుకు నాకు ఉత్సాహంగా ఉంది. రియా, ఎల్విష్‌తో కలిసి మొదటిసారి పనిచేసేందుకు నేను ఉత్సాహంగా ఉన్నాను" హర్షాన్ని వ్యక్తం చేశారు. ఎంటీవీ రోడీస్‌తో తన ప్రయాణం దశాబ్దం పూర్తికావడం గురించి గ్యాంగ్ లీడర్ ప్రిన్స్ నరులా సంతృప్తిని వ్యక్తం చేశారు. తన సిగ్నేచర్ వ్యూహాన్ని, తీవ్రతను మరోసారి ప్రదర్శిస్తానని హామీ ఇచ్చారు. "దశాబ్దం తర్వాత కూడా MTV Roadies ఇప్పటికీ నన్ను ఆశ్చర్యపరుస్తోంది. డబుల్ క్రాస్‌అందరినీ పరీక్షించబోతోంది. ప్రతి మలుపులోనూ నా గ్యాంగ్‌ను నడిపించడానికి నేను సిద్ధంగాఉన్నాను" అని తెలిపారు.గ్యాంగ్ లీడర్‌గా తిరిగి వచ్చిన నేహా ధూపియా మాట్లాడుతూ, "అభిమానుల ప్రేమ చాలా ఎక్కువగాఉంది. నేను వారి కోరికల్ని, ఆకాంక్షలను నెరవేర్చేందుకు తిరిగి వచ్చాను. MTVRoadies ఎల్లప్పుడూ నా బలాన్ని, శక్తిని తెలియజేస్తుంది. ఒక మహిళగా, ధైర్యంతో నడిపించేందుకు, నాగ్యాంగ్‌ను సరిహద్దులను ఛేదించి ముందుకు కొనసాగేలా ప్రేరేపించేందుకు ఇక్కడకు వచ్చాను. ఈప్రయాణం నాకు అన్ని పరిస్థితులలోనూ, నా మనసులోని మాటను చెప్పేందుకు, నేను నమ్మే దానికోసం దృఢంగా నిలబడటానికి బలాన్ని ఇచ్చింది- మనం ఉత్తమంగా పోరాడుతున్నప్పుడు నాగ్యాంగ్‌కు నేను ఈ పాఠాన్ని బోధిస్తాను" అని తెలిపారు.గ్యాంగ్ లీడర్ రియా చక్రవర్తి మాట్లాడుతూ, "గత సీజన్‌లో విజయం సాధించడం చక్కగాఅనిపిస్తుంది. ఈసారి, నేను నా కిరీటాన్ని రెట్టింపు ధైర్యంతో కాపాడుకునేందుకు సిద్ధంగా ఉన్నాను.డబుల్ క్రాస్ థీమ్ ఓ సూచించే తీవ్రమైన పోటీతో సరిగ్గా సరిపోతుంది. దానినిఆస్వాదించేందుకు, నేను ఉత్సాహంతో ఎదురు చూస్తున్నాను" అని చెప్పారు.మొదటిసారి గ్యాంగ్ లీడర్‌గా చేరిన అభిమానులు ఇష్టపడుతున్న ఎల్విష్ యాదవ్, మాట్లాడుతూ,"నేను జోష్‌ను తీసుకు వచ్చేందుకు, పలు విషయాలను చర్చించేందుకే నేను ఇక్కడకు వచ్చాను!MTVRoadies డబుల్ క్రాస్ ధైర్యవంతలకు సరైన ప్రదేశం. నా గ్యాంగ్‌ను పూర్తి శక్తితోనడిపించేందుకు నేను సిద్ధంగా ఉన్నాను. కొంత బలమైన పోటీ మరియు నిజమైన క్రీడా స్ఫూర్తికి సిద్ధంగా ఉండండి!" అని పేర్కొన్నారు.ఇప్పటి 20వ సీజన్‌తో, MTVRoadies డబుల్ క్రాస్ గతంలో ఎన్నడూ లేని విధంగా అంతిమఅడ్రినలిన్ రష్, సాహసం, వ్యూహం మరియు నాటకాన్ని మిళితం చేసి అందిస్తుందని హామీ ఇస్తోంది.ఈ షో జనవరి 11న ప్రారంభమవుతుంది. ప్రతి శని, ఆదివారం సాయంత్రం 7 గంటలకు ఎంటీవీ,జియో సినిమాలో ప్రసారం అవుతుంది. నమ్మకం దుర్బలంగా ఉండే, మనుగడ కేవలం ఒక ఎంపికమాత్రమే కాని సీజన్ కోసం సిద్ధం అవ్వండి - ఇది అంతిమ సవాలు.

## బ్యాంకులకు వరుస సెలవులు.. భోగి రోజు ఉంటాయా లేదా..




**న్యూఢిల్లీ-నవభూమి:**మీరు వచ్చే వీక్ ఏదైనా బ్యాంక్ పని కోసం వెళ్తున్నారా. అయితే ముందు ఈ బ్యాంక్ హాలిడే వివరాలను తెలుసుకోండి. ఎందుకంటే రేపటి (జనవరి 11) నుంచి బ్యాంకులకు వరుస సెలవులు ఉన్నాయి. మీరు సెలవుల గురించి తెలుసుకోకుండా బ్యాంకుకు వెళితే ఇబ్బందులు పడాల్సి వస్తుంది. బ్యాంకులు మూసివేయడం వల్ల చెక్ బుక్, పాస్ బుక్‌తో సహా అనేక బ్యాంకింగ్ సంబంధిత పనులు ప్రభావితమవుతాయి. అయితే ఈ సెలవులు ఎప్పుడెప్పుడు ఉన్నాయనే వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.

ఆర్బీఐ ప్రకారం జనవరి 2025లో బ్యాంకు సెలవుల జాబితా

జనవరి 11, 2025 (శనివారం): రెండో శనివారం కావడంతో దేశవ్యాప్తంగా బ్యాంకులు మూసివేయబడతాయి

జనవరి 12, 2025 (ఆదివారం): ఆదివారం కారణంగా దేశవ్యాప్తంగా బ్యాంకులు బంద్ ఉంటాయి

జనవరి 13, 2025 (సోమవారం): భోగి పండుగ సందర్భంగా దేశవ్యాప్తంగా బ్యాంకులు తెరిచే ఉంటాయి

జనవరి 14, 2025 (మంగళవారం): మకర సంక్రాంతి సందర్భంగా ఏపీ, తెలంగాణ, తమిళనాడు, అరుణాచల్ ప్రదేశ్, గుజరాత్, కర్ణాటక, కేరళ, ఒడిశా, పంజాబ్, సిక్కిం, అసోం, యూపీ రాష్ట్రాల్లో సెలవు

జనవరి 15, 2025 (బుధవారం): తిరువళ్ళువర్ దినోత్సవం, మాఘ బిహు పూజల కారణంగా తమిళనాడు చెన్నైలో మాత్రమే బ్యాంకులు బంద్ ఉంటాయి

జనవరి 16, 2025 (గురువారం): ఉజ్జవర్ తిరునాల్ సందర్భంగా కూడా తమిళనాడు చెన్నైలో బ్యాంకులకు సెలవు

జనవరి 19, 2025 (ఆదివారం): ఆదివారం కారణంగా దేశవ్యాప్తంగా బ్యాంకులు మూసివేయబడతాయి

జనవరి 23, 2025 (గురువారం): నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా అగర్తలా, భువనేశ్వర్, కోల్‌కతాలో బ్యాంకులకు సెలవు

జనవరి 25, 2025 (శనివారం): నెలలో నాల్గో శనివారం కావడంతో దేశవ్యాప్తంగా బ్యాంకులు బంద్

జనవరి 26, 2025 (ఆదివారం): గణతంత్ర దినోత్సవం రోజు దేశవ్యాప్తంగా బ్యాంకులు మూసివేయబడతాయి

వినియోగంలో ఈ సేవలు...

మీరు బ్యాంకు పనుల కోసం వెళితే ఎలాంటి సమస్యను ఎదుర్కోకుండా ఉండాలంటే ఈ బ్యాంకు సెలవులను గుర్తుంచుకోండి. అయితే సెలవు దినాలలో బ్యాంకులు బంద్ ఉన్నప్పటికీ డిజిటల్ బ్యాంకింగ్ సేవలు ఉపయోగించుకోవచ్చు. %ఖూ×%, మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ సేవలు సెలవుల వల్ల ప్రభావితం కావు. కాబట్టి బ్యాంక్ సెలవుల సమయంలో కస్టమర్లు ఆన్‌లైన్ సేవలను వినియోగించుకోవచ్చు. దీంతోపాటు డబ్బును విత్‌డ్రా చేసుకోవడానికి, బ్యాలెన్స్ తనిఖీ చేయడానికి, మినీ స్టేట్‌మెంట్ పొందడానికి %ATM%లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయి. మీరు లో కార్డ్‌లెస్ నగదు ఉపసంహరణ లేదా డిపాజిట్ వంటి సౌకర్యాలను కూడా ఉపయోగించుకోవచ్చు.

## టీసీఎస్ లాభం రూ.12,380 కోట్లు



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25).. డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికానికి (క్యూ3) దేశీయ ఐటీ సేవల దిగ్గజం టీసీఎస్ రూ.12,380 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలానికి నమోదు చేసిన రూ.11,058 కోట్ల లాభంతో పోలిస్తే 11.95 శాతం వృద్ధి కనబరిచింది. కాగా, ఈ క్యూ3లో కంపెనీ ఆదాయం వార్షిక ప్రాతిపదికన 5.6 శాతం వృద్ధితో రూ.63,973 కోట్లకు చేరుకుంది. క్రితం ఆర్థిక సంవత్సరంలో ఇదే త్రైమాసికానికి రాబడి రూ.60,583 కోట్లుగా నమోదైంది. ఈ క్యూ3లో కంపెనీ నిర్వహణ లాభాల మార్జిన్ 24.5 శాతానికి పెరిగింది. గత క్యూ3లో ఇది 24.1 శాతంగా ఉంది. బీఎస్ఈలో టీసీఎస్ షేరు ధర గురువారం 1.72 శాతం తగ్గి రూ.4,036.65 వద్ద స్థిరపడింది.

1,020 కోట్ల డాలర్ల కొత్త ఆర్డర్లు: ఉత్తర అమెరికా సహా పాశ్చాత్య మార్కెట్లకు క్రిస్మస్ సెలవుల సీజన్ కావడంతో సాధారణంగానే క్యూ3లో ఐటీ రంగ పనితీరు బలహీనపడుతుంది. కానీ, ఈ డిసెంబరు త్రైమాసికంలో టీసీఎస్ 1,020 కోట్ల డాలర్ల విలువైన కొత్త కాంట్రాక్టులు దక్కించుకుంది. గత ఆర్థిక సంవత్సరపు క్యూ3లో లభించిన 810 కోట్ల డాలర్ల కాంట్రాక్టులతో పోలిస్తే 25.93 శాతం అధికమిది. అంతేకాదు, గత ఐదేళ్లలో మూడో త్రైమాసికానికి కంపెనీ నమోదు చేసిన అత్యధిక కొత్త ఆర్డర్ల విలువ ఇదే.

రూ.10 మధ్యంతర, రూ.66 ప్రత్యేక డివిడెండ్: ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గాను టీసీఎస్ వాటాదారులకు ఒక్కో షేరుకు రూ.10 మధ్యంతర డివిడెండ్‌తోపాటు రూ.66 ప్రత్యేక డివిడెండ్‌ను ప్రకటించింది. అంటే, ఒక్కో షేరుకు మొత్తం రూ.76 డివిడెండ్ లభించనుంది. ఇందుకు అర్హులైన వాటాదారులను ఈ నెల 17న రికార్డు చేసి, వచ్చే నెల 3న చెల్లింపులు చేపట్టనున్నట్లు కంపెనీ వెల్లడించింది. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి, రెండో త్రైమాసికాల్లో (క్యూ1, క్యూ2)నూ కంపెనీ ఒక్కో షేరుకు రూ.10 చొప్పున మొత్తం రూ.20 మధ్యంతర డివిడెండ్ చెల్లించింది.

ఉద్యోగుల్లో 5,370 మంది తగ్గుదల: క్యూ1, క్యూ2 ట్రెండ్‌కు భిన్నంగా టీసీఎసలో ఉద్యోగులు మళ్లీ తగ్గారు. క్యూ3లో కంపెనీ ఉద్యోగుల సంఖ్య 5,370 తగ్గి 6,07,354కు పరిమితమైంది. గత త్రైమాసికానికి కంపెనీ ఉద్యోగుల వలసల (అట్రిషన్) రేటు 13 శాతానికి పెరిగింది. క్యూ2 అట్రిషన్ రేటు 12.3 శాతంగా ఉంది.

25,000 మందికి ప్రమోషన్లు: గడిచిన మూడు నెలల్లో 25,000 మందికి పైగా ఉద్యోగులకు ప్రమోషన్లు ఇచ్చినట్లు టీసీఎస్ తెలిపింది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 1.10 లక్షల మందిని పైస్థాయికి ప్రమోట్ చేయడం జరిగిందని కంపెనీ వెల్లడించింది. ఈ సంఖ్య మొత్తం సిబ్బందిలో దాదాపు 20 శాతానికి సమానం.

బెంగళూరులో రూ.1,625 కోట్లకు భారీ స్థలం కొనుగోలు: ఐటీ హబ్ బెంగళూరులో భారీ స్థలాన్ని తమ గ్రూప్‌నకు చెందిన కంపెనీ నుంచి రూ.1,625 కోట్లకు కొనుగోలు చేసినట్లు టీసీఎస్ తెలిపింది.

కృత్రిమ మేధతో మరిన్ని ఉద్యోగాలు: కృత్రిమ మేధ (ఏఐ) మరిన్ని ఉద్యోగాలు సృష్టించనుందని టీసీఎస్ సారథి కృతివాసన్ అన్నారు. ఈ ఆధునిక సాంకేతికత కారణంగా ప్రస్తుత ఉద్యోగాల్లో కొన్ని క్రమంగా కనుమరుగైనప్పటికీ, సరికొత్త విధులతో కూడిన కొత్త ఉద్యోగాలు భారీ సంఖ్యలో పుట్టుకురానున్నాయని పేర్కొన్నారు.

**అన్ని మార్కెట్ల నుంచి సమృద్ధిగా ఆర్డర్లు**

గడిచిన త్రైమాసికంలో అన్ని రంగాలు, మార్కెట్ల నుంచి సమృద్ధిగా ఆర్డర్లు లభించాయని, కంపెనీ దీర్ఘకాలంలో మెరుగైన వృద్ధి కనబరిచేందుకు ఇది దోహదపడనుందని టీసీఎస్ సీఈఓ కే కృతివాసన్ అన్నారు. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ (బీఎఫఎసఐ), కన్స్యూమర్ వ్యాపారాలు మళ్లీ పుంజుకుంటున్నాయని, కొన్ని వ్యాపార విభాగాల్లో ఐటీ వ్యయాలు మళ్లీ పెరుగుతున్నాయన్న ప్రాథమిక సంకేతాలున్నాయని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ రెండు అంశాలతోపాటు స్థానిక మార్కెట్లో బలమైన పనితీరు కొనసాగడం కంపెనీ భవిష్యత్‌పై ధీమాను పెంచిందన్నారు.

**ప్రణాళికకు అనుగుణంగా ప్రాంగణ నియామకాలు**

ఫ్రెషర్ల ప్రాంగణ నియామకాలు (క్యాంపస్ హైరింగ్) ప్రణాళికకు అనుగుణంగా సాగుతున్నాయని టీసీఎస్ మానవ వనరుల చీఫ్ మిలింద్ లక్కడ్ తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ ద్వారా 40,000 మంది ఫ్రెషర్లను ఉద్యోగంలో చేర్చుకోనున్నట్లు కంపెనీ గతంలోనే ప్రకటించింది. వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26)లో మరిన్ని అధిక ప్రాంగణ నియామకాలు చేపట్టేందుకు కంపెనీ సిద్ధమవుతోందదని లక్కడ్ అన్నారు.

## వారాంతంలో కూడా భారీ నష్టాలు.. ఆల్‌టైం కనిష్టానికి రూపాయి..



**న్యూఢిల్లీ-నవభూమి:**భారత స్టాక్ మార్కెట్లు వారాంతమైన శుక్రవారం భారీ నష్టాలతో ముగిశాయి. ఈ క్రమంలో ప్రధాన సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీ సహా సూచీలు మొత్తం దిగువకు పయనించాయి. దీంతో మదుపర్లు పెద్ద ఎత్తున నష్టపోయారు. ఆ వివరాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.

దేశీయ స్టాక్ మార్కెట్లు వారాంతంలో (జనవరి 10న) భారీ నష్టాలతో ముగిశాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ 241 పాయింట్లు పడిపోయి 77,378.62 వద్దకు చేరుకోగా, నిఫ్టీ 95 పాయింట్లు తగ్గిపోయి 23,431కు చేరింది. మరోవైపు బ్యాంక్ నిఫ్టీ 769 పాయింట్లు, నిఫ్టీ మిడ్ క్యాప్ 100 సూచీ 1160 పాయింట్లు పతనమయ్యాయి. దీంతో మదుపర్లు ఒక్కరోజులోనే లక్షల కోట్ల రూపాయలను నష్టపోయారు. మధ్యాహ్నం 3 గంటలకు 779 షేర్లు పురోగమించగా, 3,173 షేర్లు క్షీణించాయి. 93 షేర్లు మారలేదు. ఈ క్రమంలోనే 52 వారాల గరిష్టాన్ని నమోదు చేసిన స్టాక్‌ల సంఖ్య 99 కాగా, 52 వారాల కనిష్ట స్థాయిని నమోదు చేసిన స్టాక్‌ల సంఖ్య 255గా ఉంది. అప్పర్ సర్క్యూట్‌లో మొత్తం 166 షేర్లు, లోయర్ సర్క్యూట్‌లో 366 షేర్లు ట్రేడయ్యాయి. US వ్యవసాయేతర పేరోల్స్ నివేదిక నేపథ్యంలో డాలర్ పుంజుకుంది. దీంతో ప్రాంతీయ కరెన్సీ బలహీనత పెరిగింది. ఈ నేపథ్యంలో డాలర్‌తో పోలిస్తే భారతీయ రూపాయి ఆల్ టైమ్ కనిష్ట స్థాయి 85.9400కి చేరుకుంది.

**టాప్ 5 లాసింగ్ స్టాక్స్**

ఈ నేపథ్యంలో మధ్యాహ్నం 3 గంటలకు NSEలో టాప్ గెయినర్లుగా TCS, టెక్ మహీంద్రా, టెక్నాలజీస్, విప్రో, ఇన్ఫోసిస్ ఉండగా, టాప్ లూజర్స్ స్టాక్స్‌లలో శ్రీరామ్ ఫైనాన్స్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, NTPC, BEL ఉన్నాయి. దీంతో నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 2.08 శాతం తగ్గి 54,585.75 వద్ద ముగిసింది. మరోవైపు, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 2.61 శాతం నష్టాలతో 17,645.55 వద్ద ముగిసింది.

**టాప్ 5 లాసింగ్ స్టాక్స్**

ఈ నేపథ్యంలో మధ్యాహ్నం 3 గంటలకు NSEలో టాప్ గెయినర్లుగా TCS, టెక్ మహీంద్రా, HCL టెక్నాలజీస్, విప్రో, ఇన్ఫోసిస్ ఉండగా, టాప్ లూజర్స్ స్టాక్స్‌లలో శ్రీరామ్ ఫైనాన్స్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, NTPC, BEL ఉన్నాయి. దీంతో నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 2.08 శాతం తగ్గి 54,585.75 వద్ద ముగిసింది. మరోవైపు, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 2.61 శాతం నష్టాలతో 17,645.55 వద్ద ముగిసింది.

**ఇక రంగాల వారీగా చూస్తే..**

రంగాల వారీగా నిఫ్టీ ఐటీ లాభాలలో అగ్రగామిగా 3.44 శాతం పెరిగింది. మీడియా (3.59 శాతం తగ్గింది), రియాల్టీ (2.77 శాతం తగ్గింది), బ్యాంక్ (2.72 శాతం తగ్గింది). హెల్త్‌కేర్ (2.21 శాతం) తగ్గింది. టెక్ స్టాక్‌లు కొంత ఉపశమనం కలిగించినప్పటికీ, బేరిష్ సెంటిమెంట్‌ను ప్రతిబింబిస్తూ మెటల్స్, ఫైనాన్షియల్స్ ఒత్తిడిలోకి వెళ్లాయి.

ఒప్పందాలు..గుజరాత్ ఫ్లోరోకెమికల్స్ లిమిటెడ్ కంపెనీ అనుబంధ సంస్థ GFCL EV ప్రొడక్ట్స్ లిమిటెడ్ ద్వారా విదేశీ అనుబంధ సంస్థను విలీనం చేయడం గురించి ఎక్స్ఛేంజీకి తెలియ జేసింది. డిష్‌మాన్ కార్బోజెన్ ఎమిసిస్ లిమిటెడ్ తన పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థగా ప్రకటించింది. బెంగళూరులో రూ. 700 కోట్ల భూ సేకరణ తర్వాత పురవంకర షేర్లు 2.22% పడిపోయాయి. NSEలో పురవంకర షేర్లు 2.22% తగ్గి రూ. 362.70 వద్ద ట్రేడయ్యాయి. రూ. 700 కోట్ల ఆదాయంతో గృహనిర్మాణ ప్రాజెక్టును నిర్మించేందుకు కంపెనీ బెంగళూరులో 3.63 ఎకరాల భూమిని సేకరించింది.

## బీ న్యూలో సంక్రాంతి ఆఫర్లు




**హైదరాబాద్-నవభూమి:** మొబైల్స్ రిటైల్ సంస్థ బీ న్యూ మొబైల్స్ అండ్ ఎలక్ట్రానిక్స్.. సంక్రాంతి సందర్భంగా పలు ప్రత్యేక ఆఫర్లను ప్రకటించింది. మొబైల్స్‌తో పాటు గృహోపకరణాలపై కూడా ఆఫర్లు అందుబాటులో ఉంటాయని సంస్థ సీఈఓ వై సాయి నిఖిలేష్ తెలిపారు. ల్యాప్‌టాప్, టీవీలపై రూ.20,000 వరకు క్యాష్‌బ్యాక్ సహా ఎంపిక చేసిన మొబైల్స్‌పై 50 శాతం వరకు, యాక్సెసరీసపై 80 శాతం వరకు డిస్కౌంట్‌ను అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే బజాజ్ ఫైనాన్స్ ద్వారా స్మార్ట్‌ఫోన్, టీవీ, ల్యాప్‌టాప్ కొనుగోలు చేస్తే రూ.5,000 వరకు క్యాష్‌బ్యాక్‌ను ఇవ్వనున్నట్లు నిఖిలేష్ తెలిపారు. ఐఫోన్ కొనుగోలుపై భారీ డిస్కౌంట్‌తో పాటు రూ.5,000 వరకు క్యాష్‌బ్యాక్‌ను పొందవచ్చని తెలిపారు. జీరో డౌన్ పేమెంట్, నో కాస్ట్ ఈఎంఐ విధానంలో స్మార్ట్‌ఫోన్‌ను తమ షోరూమ్స్‌లో కొనుగోలు చేయవచ్చన్నారు.



# 'చలిం'చాడు.. చలి నుంచి కాపాడేందుకు పశువులకు దుప్పట్లు కప్పిన రైతు



ఇబళ్లారి(బెంగళూరు):-నవభూమి: పశువులంటే అందరికి లోకువ.. గాలి, వాన, చలి ఉన్నా పట్టించుకోం... మనం మాత్రం గొడుగులు, స్వెట్లర్లతో కాపాడుకుంటాం. .అయితే పశువుల కష్టాల పైనా చలించి ఓ రైతు మానవత్వం చాటుకున్నాడు. నెల రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా చలి పెరిగిన సంగతి తెలిసిందే. మంచు కారణంగా రహదారులు సైతం మూసుకుపోతున్న సంగతి తెలిసిందే. గదగ్ జిల్లాపరిధిలోని ఓ రైతు తన జీవనానికి తోడుగా నిలిచిన పశువులను తన కుటుంబ సభ్యులతో సమానంగా చూసుకుంటున్నాడు.
లక్ష్మేశ్వర గ్రామానికి చెందిన రైతు హనుమన్న వారం రోజులుగా ఎముకలు కొరికే చలికారణంగా వసారాలోని ఎద్దులు, ఆవులు వణికిపోవడం చూశాడు. పరిస్థితిని గమనించి చలిబారినుండి రక్షించడానికి వాటిపై బెడ్‌షీట్లు ఆదర్శంగా నిలిచాడు. తనకు అన్నం పెట్టే పశువులపై ప్రేమను చాటుకుని ఔరా..అనిపించుకున్నాడు.



## ఆదాయపన్ను శాఖ తనిఖీలకు వెళ్తే..
### మాజీ ఎమ్మెల్యే ఇంట్లో బంగారం, నగదుతో పాటు మొసళ్లు లభ్యం



భోపాల్-నవభూమి:మధ్యప్రదేశ్‌కు చెందిన బీజేపీ మాజీ ఎమ్మెల్యే హరివంశ్ సింగ్ రాథోడ్ ఇంట్లో ఆదాయపన్ను శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. అయితే సోదాలకు వెళ్లిన ఐటీ అధికారులకు షాక్ తగిగిలింది. బంగారం, కోట్ల నగదు, బినామీ కార్లతో పాటు ఆ ఇంట్లో మూడు మొసళ్లను కూడా గుర్తించారు అధికారులు. మాజీ ఎమ్మెల్యే రాథోడ్‌తో పాటు మాజీ కౌన్సిలర్ రాజేశ్ కేశర్వాని నివాసాల్లో గత ఆదివారం నుంచి ఐటీశాఖ సోదాలు జరుగుతున్నాయి. సుమారు 155 కోట్ల పన్ను ఎగవేసినట్లు తెలుస్తోంది. ఆ మాజీ ఎమ్మెల్యే ఇంటి నుంచి మూడు కోట్ల నగదుతో పాటు బంగారం, వెండి ఆభరణాలను సీజ్ చేశారు. వాటి విలువ కోట్లల్లో ఉంటుందని భావిస్తున్నారు.రాథోడ్, కేశర్వాని .. ఇద్దరూ బీడీ వ్యాపారం చేసేవారు. అయితే కేశర్వాని సుమారు 140 కోట్ల పన్ను ఎగవేసినట్లు తెలిసింది. దానికి సంబంధించిన డాక్యుమెంట్లను రెయిడ్ సమయంలో గుర్తించారు. అతను నిర్మాణ రంగ వ్యాపారంలో కూడా ఉన్నాడు. అయితే మాజీ ఎమ్మెల్యే రాథోడ్ ఇంటికి వెళ్లిన ఐటీశాఖ అధికారులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఆయన ఇంట్లో 3మొసళ్లను గుర్తించారు. ఇంట్లో ఉన్న ఓ చిన్నపాటి కుంటలో వాటిని గుర్తించారు. దీంతో వాళ్లు అటవీ శాఖను అలర్ట్ చేశారు.కేశర్వాని ఇంట్లోనూ పలు బినామీ దిగుమతి కార్లను గుర్తించారు. ఒక్క కారు కూడా కేశర్వాని కుటుంబం పేరిట రిజిస్టర్ కాలేదు. ట్రాన్స్‌పోర్టు శాఖ నుంచి కార్లకు చెందిన సమాచారాన్ని సేకరిస్తున్నారు. ఆ కార్లను ఎలా కొన్నారన్న కోణంలో విచారణ కొనసా గిస్తున్నారు. సాగర్ జిల్లాలో మాజీ ఎమ్మెల్యే రాథోడ్ తొలుత వ్యాపారం చేసేవాడు. 2013 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన ఎమ్మెల్యేగా ఎన్నిక య్యారు. జిల్లా చీఫ్ పోస్టు కోసం కూడా ఆయన పోటీపడ్డారు. ఆయన తండ్రి హర్నమ్ సింగ్ రాథోడ్ ..గతంలో మధ్యప్రదేశ్ మంత్రిగా చేశారు.

## ఉత్తరాదిన దట్టమైన పొగమంచు.. ఆరు వాహనాలు ఢీ..



న్యూఢిల్లీ-నవభూమి:చలి తీవ్రతకు ఉత్తరభారతం వణుకుతోంది దేశ రాజధాని ఢిల్లీ తోపాటు యూపీ, పంజాబ్, జార్కండ్, పశ్చిమబెంగాల్ సహా పలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు పడిపోవడంతో చలి తీవ్రత పెరిగింది. ఆయా ప్రాంతాలను దట్టమైన పొగ కమ్మేసింది ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించని పరిస్థితి. ఈ క్రమంలో పొగమంచు కారణంగా ఢిల్లీ - లఖ్‌నవూ జాతీయ రహదారిపై అరడజనుకుపైగా వాహనాలు ఒకదానికొకటి ఢీ కొన్నాయి .శుక్రవారం ఉదయం ఢిల్లీ - ఎన్సీఆర్ ప్రాంతాన్ని దట్టమైన పొగమంచు కమ్మేసింది. ఫలితంగా దృశ్యమానత దారుణంగా పడిపోయింది. కొన్ని ఏరియాల్లో విజిబిలిటీ జీరోగా నమోదైంది. ఈ కారణంగా ముందు వెళ్తున్న వాహనాలు కనిపించని పరిస్థితి. ఫలితంగా ఇవాళ ఉదయం ఢిల్లీ- లఖ్‌నవూ జాతీయ రహదారిపై ఆరుకుపైగా కార్లు ఒకదానికొకటి ఢీ కొన్నాయి. ఈ ఘటనలో ఆ కార్లు పూర్తిగా దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడినట్లు సమాచారం. ఆ రహదారిపై ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రంగంలోకి దిగిన అధికారులు ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

## తొక్కిసలాట ఘటన నేపథ్యంలో టీటీడీ ధర్మకర్తల మండలి అత్యవసర సమావేశం



తిరుమల -నవభూమి: వైకుంఠ ఏకాదశి సందర్భంగా టోకెన్ల కేంద్రం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై శుక్రవారం టీటీడీ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసింది. తిరుమలలోని పాలక మండలి కార్యాలయంలో సాయంత్రం 4 గంటలకు సమావేశం కానుంది. తొక్కిసలాటలో మృతుల కుటుంబాలకు పరిహారంపై సమావేశంలో తీర్మానం చేసే అవకాశముంది.బాధిత కుటుంబ సభ్యులకు పరిహారం చెక్కులు తయారు చేసే అంశంపై , ముగ్గురు టీటీడీ బోర్డు సభ్యుల బృందం చెక్కులను శనివారం అందజేసే అంశంపై చర్చించనున్నారు. అదేవిధంగా వైకుంఠ ద్వార సర్వదర్శనం టోకెన్ల జారీ తొక్కిసలాటపై టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన చర్చ జరుగనుంది.గత బుధవారం రాత్రి తిరుపతిలోని పద్మావతి గార్డెన్‌లో నెలకొల్పిన టోకెన్ల పంపిణీ కేంద్రం వద్ద తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. ఈ తొక్కిసలాటలో ఆరుగురు మృత్యువాత పడగా 48 మంది గాయపడ్డారు. ఈ ఘటనను తీవ్రంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ గురువారం తిరుపతి ఆసుపత్రిలో ఉన్న క్షతగాత్రులను పరామర్శించారు.అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ డీఎస్పీ పాటు గోశాల డైరెక్టర్‌ను సస్పెండ్ చేశారు. జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు, టీటీడీ జేఈవో గౌతమి, సీవీఎస్‌వో శ్రీధర్‌ను అక్కడి నుంచి బదిలీ చేశారు. ఘటనలో చనిపోయిన మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ. 25 లక్షలు, తీవ్రంగా గాయపడ్డ ఇద్దరికి రూ. 5 లక్షలు, స్వల్పంగా గాయపడ్డ వారికి లక్ష చొప్పున ప్రభుత్వం పరిహారంగా ప్రకటించింది.

## నెలకు రూ.210 కోట్ల కరెంట్ బిల్లు చూసి షాక్.. ఆఫీసుకు వెళ్లిన వ్యాపారికి ఏం జరిగిందంటే?



హామీర్పూర్-నవభూమి: సాధారణంగా ఒక నెల కరెంట్ బిల్ ఎంత వస్తుంది. ఇంట్లో అయితే రూ.1000.. అదే ఏదైనా బిజినెస్ ఉంటే వేలల్లో, లక్షల్లో ఉంటుంది. కానీ ఓ వ్యాపారికి మాత్రం ఏకంగా రూ.210 కోట్ల కరెంట్ బిల్ వచ్చింది. అయితే ఇది ఏడాదికేమో అనుకుంటున్నారా కాదండీ.. ఒక్క నెలకు మాత్రమే. ఆ కరెంట్ బిల్ చూసి ఆ వ్యాపారికి గుండె ఆగినంత పనైంది. దీంతో పరుగు పరుగును కరెంట్ ఆఫీస్‌కు వెళ్లి అధికారులను అడగ్గా అసలు విషయం తెలిసింది. ఇంతకీ ఏం జరిగిందంటే?ఒక్కోసారి విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం ఎంత ఉంటుందో మనకు తెలిసిందే. చాలాసార్లు విద్యుత్ బిల్లుల విషయంలో వినియోగదారుల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తం అవుతున్న ఘటనలు చూస్తూనే ఉంటాం. అయితే ఒక బల్బు, ఒక ఫ్యాన్ ఉన్న ఇంటికి కూడా రూ.లక్షల్లో కరెంట్ బిల్ వచ్చిన సంఘటనలు సోషల్ మీడియాలో తరచూ కనిపిస్తూనే ఉంటాయి. ఈ క్రమంలోనే తాజాగా ఓ వ్యాపారికి రూ.210 కోట్ల కరెంట్ బిల్ రావడంతో అతడు అవాక్కయ్యాడు. ప్రతీ నెల రూ.3 వేల లోపు మాత్రమే వచ్చే కరెంట్ బిల్ ఈసారి మాత్రం ఏకంగా రూ.210 కోట్లు రావడంతో ఏం చేయాలో అర్థం కాలేదు. దీంతో వెంటనే దగ్గర్లో ఉన్న కరెంట్ ఆఫీస్‌కు వెళ్లి అధికారులకు తన మొర పెట్టుకున్నాడు. అతడి ఫిర్యాదుతో రంగంలోకి విద్యుత్ అధికారులు చెక్ చేయగా.. అది సాంకేతిక సమస్య అని తేల్చారు.హిమాచల్ ప్రదేశ్‌లోని హామీర్పూర్ జిల్లాలో జరిగిన ఈ సంఘటన ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. జట్టాన్ గ్రామానికి చెందిన ఓ వ్యాపారి లలిత్ ధిమాన్.. స్థానికంగా దుకాణం నడిపిస్తున్నాడు. అయితే అతడి వ్యాపారానికి నెలకు దాదాపు అటూ ఇటూగా రూ.3 వేల లోపు మాత్రమే కరెంట్ బిల్లు వచ్చేది. అయితే తాజాగా విద్యుత్ సిబ్బంది కరెంట్ బిల్ ఇచ్చి వెళ్లారు. అందులో ఉన్న బిల్లు చూసి అతడికి కరెంట్ షాక్ కొట్టినంత పనైంది. ఎందుకంటే రూ.210,42,08,405 కరెంట్ బిల్లు విద్యుత్ సిబ్బంది చేతిలో పెట్టడంతో లలిత్ ధిమాన్‌కు షాక్ కొట్టినట్లు నిలబడిపోయాడు.
తనకు రూ.210 కోట్లు కరెంట్ బిల్ రావడం ఏంటని ఆశ్చర్యపోయాడు. అనంతరం స్థానికంగా ఉన్న విద్యుత్ కార్యాలయానికి వెళ్లి అధికారులకు ఫిర్యాదు చేశాడు. దీంతో విద్యుత్ బిల్లు రికార్డులను పరిశీలించిన కరెంట్ అధికారులు.. సాంకేతిక లోపం వల్లే ఇలా జరిగి.. అధిక విద్యుత్ బిల్లు వచ్చిందని పేర్కొన్నారు. అయితే ఈ నెలకు అతడి కరెంట్ బిల్లు రూ.210 కోట్లు కాదని.. రూ.4,047 అని కరెంట్ అధికారులు చెప్పడంతో లలిత్ ధిమాన్ ఊపిరి పీల్చుకున్నాడు. ఈ వ్యవహారం కాస్తా సోషల్ మీడియాకు ఎక్కడంతో నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.అయితే గతంలో కూడా అనేకసార్లు విద్యుత్ అధికారుల తప్పిదాల కారణంగా ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. గతేడాది గుజరాత్‌లోని వల్సాద్ ప్రాంతంలో టైలరింగ్ దుకాణం నడిపే అన్సారీ అనే వ్యక్తికి రూ.86 లక్షల బిల్లు వచ్చింది. దీంతో ఆయన కరెంట్ అధికారులను ఆశ్రయించగా.. అతని టైలర్ షాప్‌కు చేరుకున్న డిస్కం అధికారులు అతడి కరెంట్ మీటర్‌ను పరిశీలించి.. సాంకేతిక లోపం వల్ల మీటర్ రీడింగ్‌కు రెండు సంఖ్యలు చేరడంతో ప్రింట్ తప్పుగా వచ్చిందని గుర్తించి మార్చేశారు.

### వారానికి 90 గంటల పని, ఎంతసేపని భార్యల ముఖాలు చూస్తారు..
## గట్టి రిప్లై ఇచ్చిన దీపికా పదుకొణె!



న్యూఢిల్లీ-నవభూమి:వారానికి 90 గంటల పాటు పని చేయాలంటూ ఎల్ అండ్ టీ ఛైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ చేసిన వ్యాఖ్యలపై పెద్ద ఎత్తునే చర్చ నడుస్తోంది. ముఖ్యంగా పని చేయమని చెబుతూనే.. ఇంట్లోనే కూర్చుని భార్యల ముఖాలు ఎంత సేపు చూస్తారంటూ వ్యాఖ్యానించడాన్ని అనేక మంది వ్యతిరేకిస్తున్నారు. తాజాగా దీనిపై బాలీవుడ్ హీరోయిన్ దీపికా పదుకొణె స్పందించారు. ఎల్ అండ్ టీ ఛైర్మన్‌కు గట్టిగా రిప్లై ఇచ్చారు. ఆ పూర్తి వివరాలు ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం.ఉద్యోగులు వారానికి 90 గంటలు పని చేయాలని చెప్పడమే కాకుండా ఆదివారాలు సైతం కార్యాలయాలకు రావాలంటూ ఎల్ అండ్ టీ ఛైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ చేసిన కామెంట్లు తీవ్ర దుమారం రేపుతున్నాయి. కేవలం పని చేయమని చెప్పడమే కాకుండా.. ఇంట్లోనే కూర్చుని భార్యల ముఖాలు ఎంత సేపు చూస్తారంటూ ఆయన వ్యాఖ్యానించడంతో నెట్టింట పెద్ద ఎత్తున తీవ్ర విమర్శలు వస్తున్నాయి. అయితే దీనిపై తాజాగా బాలీవుడ్ హీరోయిన్ దీపికా పదుకొణె ఘాటుగా స్పందించింది. ఆ పూర్తి వివరాలు ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం.ఇటీవలే ఉద్యోగులతో ఆన్‌లైన్‌లో సమావేశం అయిన ఎల్ అండ్ టీ ఛైర్మన్ సుబ్రహ్మణ్యన్‌కు ఓ ఉద్యోగి ప్రశ్న అడిగాడు. ముఖ్యంగా వారానికి 6 రోజుల పని ఏంటి సార్ అంటూ ప్రశ్నించగా.. ఆదివారాలు కూడా మీతో పని చేయించలేకపోతున్నందుకు నేను బాధపడతున్నానని సుబ్రహ్మణ్యన్ తెలిపారు. అలాగే తాను ఆదివారం పని చేస్తున్నానని చెబుతూనే.. మీరు కూడా ఆరోజు కార్యాలయాలకు వస్తే చాలా సంతోషిస్తానని వివరించారు. ఇంతటితో ఆగకుండా.. ఇంట్లోనే కూర్చుని ఎంత సేపని భార్యల ముఖాలు చూస్తారంటూ వ్యాఖ్యానించారు. ఇకనైనా ఆఫీసులకు వెళ్లమంటూ చెప్పారు.
అయితే అమెరికా పౌరులు వారానికి కేవలం 50 గంటలే పని చేస్తుండగా.. చైనీయులు వారానికి 90 గంటలు పని చేస్తున్నారని.. మరికొన్ని రోజుల్లో ఆర్థికంగా అగ్రరాజ్యాన్ని చైనా దాటుతుందంటూ వివరించారు. అందుకే మీరు కూడా 90 గంటలు పని చేయాలని కోరుతున్నానంటూ వివరించారు. సుబ్రహ్మణ్యన్ చేసిన ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అవుతుండగా... ప్రతీ ఒక్కరూ వీటిని ఖండిస్తున్నారు. 90 గంటలు పని చేయడమే ఎక్కువ అనుకుంటే ఆదివారాలు సైతం పని చేయమనడం దారుణం అని వివరిస్తున్నారు.
ప్రతీ ఒక్కరూ తమకు నచ్చిన స్టైల్‌లో కామెంట్లు చేస్తూ సుబ్రహ్మణ్యాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అయితే తాజాగా దీనిపై బాలీవుడ్ హీరోయిన్ దీపికా పదుకొణె స్పందించారు. ఇంత పెద్ద స్థాయిలో ఉన్న వ్యక్తులు ఇలా ఎలా మాట్లాడగల్గుతున్నారంటూ ప్రశ్నించారు. ఇలాంటి కామెంట్లు వినడం తనకు చాలా ఆశ్చర్యంగా అనిపించదని వ్యాఖ్యానించారు. అలాగే ఈ పోస్టుకు #%mentalhealthmatters% అనే హ్యాష్‌ట్యాగ్‌ను జోడించారు. ఈ హ్యాష్‌ట్యాగ్‌కు అర్థం మానసిక ఆరోగ్యం చాలా ముఖ్యమని. అంటే ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్‌కు మానసిక ఆరోగ్యం చాలా ముఖ్యమని దీపికా పదుకొణె అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ఫేక్ వెబ్‌సైట్లతో ఫిషింగ్ దాడులు.. ప్రజలకు సుప్రీంకోర్టు వార్నింగ్




న్యూఢిల్లీ-నవభూమి: సుప్రీం కోర్టు ఇవాళ ప్రజల కోసం ఓ వార్నింగ్ నోటీసును రిలీజ్ చేసింది. నకిలీ వెబ్‌సైట్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించింది. సుప్రీంకోర్టు యూఆర్ఎల్‌తో వివిధ రకాల ఫేక్ వెబ్‌సైట్లు.. ప్రస్తుతం ప్రజల్ని మోసం చేస్తున్నట్లు సుప్రీంకోర్టు ఆ నోటీసులో పేర్కొన్నది. ఆ వెబ్‌సైట్ల ద్వార వ్యక్తిగత, గోప్యమైన సమాచారాన్ని సేకరిస్తున్నట్లు సుప్రీం ఆరోపించింది. అత్యున్నత న్యాయస్థానానికి చెందిన రిజిస్ట్రీ ఈ విషయాన్ని ధ్రువీకరించింది. ఫిషింగ్ అటాక్ జరుగుతున్న అంశం వాస్తవమే అని సుప్రీంకోర్టు రిజిస్ట్రీ పేర్కొన్నది.కొన్ని యూఆర్ఎల్స్‌తో సైబర్ నేరగాళ్లు వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తున్నారు. అయితే ప్రస్తుతం చెలామణి అవుతున్న నకిలీ యూఆర్ఎల్స్‌కు చెందిన జాబితాను సుప్రీంకోర్టు రిలీజ్ చేసింది. వ్యక్తిగతమైన, రహస్యమైన సమాచారాన్ని ఏమాత్రం బహిర్గతం చేయవద్దు అని కోర్టు తన నోటీసులో పేర్కొన్నది. ఒకవేళ సమాచారం ఇస్తే, దాన్ని సైబర్ నేరగాళ్లు దుర్వినియోగం చేసే అవకాశం ఉన్నట్లు కోర్టు తన వార్నింగ్‌లో తెలిపింది.ఇప్రజలు ఎవరు కూడా ఆ వెబ్ లింకులను క్లిక్ చేయరాదు అని, లేదా వాటిని ఓపెన్ చేయరాదు అని సుప్రీం రిజిస్ట్రీ స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు రిజిస్ట్రీ వ్యక్తిగత సమాచారాన్ని అడగదన్న విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని ఆ నోటీసులో తెలిపారు. www.sci.gov.in అని ఉన్న వెబ్‌సైట్ మాత్రమే సుప్రీంకోర్టుకు చెందుతుందని, ఎప్పుడైనా ఏదైనా యూఆర్ఎల్ వస్తే, దాన్ని సరిచూసుకుని ఓపెన్ చేయాలని సుప్రీం తన నోటీసులో తెలిపింది.ఒకవేళ మీరు ఫిషింగ్ బాధితుడైతే, తక్షణమే పాస్‌వర్డ్‌లు మార్చుకోవాలని కోర్టు సూచించింది. ఫిషింగ్ దాడుల గురించి పోలీసులకు సమాచారం ఇచ్చామని, మరో వైపు ఆ కేసుల్లో దర్యాప్తు జరుగుతున్నట్లు కోర్టు చెప్పింది.

## స్క్విడ్‌గేమ్ సూట్‌లో పార్లమెంటుకు మోదీ, అమిత్ షా, రాహుల్, ఖర్గే, ప్రియాంక..



న్యూఢిల్లీ-నవభూమి:సాధారణంగా పార్లమెంటు సమావేశాలకు ఉభయసభల ఎంపీలు వెళ్లడం మనం చూస్తూనే ఉంటాం. అయితే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా సహా అనేక మంది ఎంపీలు.. స్క్విడ్ గేమ్‌లో కంటెస్టెంట్ల లాగా ఆకుపచ్చ రంగు దుస్తులు ధరించి.. పార్లమెంటులోకి వెళ్లారు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఇంతకీ ఏం జరిగిందంటే?
స్క్విడ్ గేమ్. ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఫేమస్ అయిన వెబ్‌సిరీస్‌లలో ఇదీ ఒకటి. అందులో నిర్వహించే గేమ్‌లో ఓడిపోయిన వారిని చంపేస్తూ ఉంటారు. ఈ స్క్విడ్ గేమ్‌లో గెలిచిన వారికి భారీగా డబ్బు లభిస్తూ ఉంటుంది. ఈ క్రమంలోనే తాజాగా ఇటీవల విడుదలైన స్క్విడ్ గేమ్ 2 బాగా పాపులర్ అవుతోంది. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఓ వీడియో అందర్నీ ఆశ్చర్యంలో ముంచెత్తుతోంది. స్క్విడ్ గేమ్ సిరీస్‌లో నటించే నటీనటులు వేసుకునే గ్రీన్ కలర్ డ్రెస్‌ను లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలు వేసుకుని.. పార్లమెంటుకు రావడం కనిపిస్తోంది. పార్లమెంటులో ప్రసంగిస్తుండటం కూడా ఆ వీడియోలో చూడొచ్చు. ఇక లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మాత్రం అందరిలా కాకుండా బ్లాక్ కలర్ డ్రెస్‌లో కనిపించారు.అయితే ఇదంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ - ఏఐ మాయ. ఏఐ ఉపయోగించి భారత రాజకీయ నాయకులకు సంబంధించి రూపొందించిన ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. దీంతో నెటిజన్ల నుంచి కామెంట్ల వర్షం కురుస్తోంది. ఇందులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ, రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా ఉన్న మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్టీ ఎంపీ ప్రియాంక గాంధీ, తృణముల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ మహువా మొయిత్రా సహా అనేక మంది లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలు ఆ వీడియోలో కనిపించారు.

## ఆలయ హుండీలో ఐ-ఫోన్.. వేలంలో మళ్లీ రూ.10 వేలకు దక్కించుకున్న భక్తుడు



తిరుపతి-నవభూమి:గత ఆగస్టులో తమిళనాడు కు చెందిన ఓ యువకుడు.. తన కుటుంబంతో కలిసి చెంగల్పట్టు జిల్లా తిరుపోరూర్‌లో ఉన్న కందస్వామి ఆలయానికి వెళ్లాడు. అక్కడ దర్శనం అనంతరం.. హుండీలో కానుక వేయడానికి ప్రయత్నించాడు. ఈ సమయంలో అతడి జేబులో ఉన్న ఖరీదైన ఐ ఫోన్‌హుండీలో పడిపోయింది. దాని కోసం అతడు కాళ్లావేళ్లా పడ్డాడు. తన ఫోన్ ఇచ్చేయాలని.. పొరపాటున పడిందని లబోదిబోమన్నాడు. కానీ, మా రూల్స్ మాత్రం అందుకు అంగీకరించవని ఆలయ నిర్వాహకులు తోసిపుచ్చారు.దాదాపు ఆరు నెలల కిందట తమిళనాడులోని మదురై సమీపం తిరుపోరూరు కందసామి ఆలయాన్ని దర్శించుకున్న దినేశ్ అనే యువకుడు ఐ-ఫోన్ పొరపాటున హుండీలో పడటంతో దానిని దేవుడికి చెందిందిగానే పరిగణిస్తామని అధికారులు తేల్చిచెప్పిన విషయం తెలిసిందే. అయితే, తాజాగా ఈ ఫోన్‌ను సొంత దారుడు రూ.10వేలకు వేలంలో దక్కించుకున్నాడు. చెన్నై అంబత్తూరు వినాయకపురానికి చెందిన దినేశ్.. గతేడాది ఆగస్టులో తన కుటుంబంతో కలిసి కందసామి ఆలయానికి వెళ్లాడు. దర్శనం అనంతరం అక్కడ హుండీలో కానుకలు వేస్తుండగా అతడి జేబులో నుంచి ఐ-ఫోన్ జారిపడింది. దీంతో అతడు ఆందోళన చెందుతూ కుటుంబ సభ్యులకు విషయం చెప్పాడు. అక్కడే ఉండి తీసి ఇవ్వమని అడిగాడు. కానీ క్యూలైన్‌లో ఎక్కువ మంది భక్తులు వేచి ఉండేసరికి అతడు త్వరగా బయటకు రావాల్సి వచ్చింది. దీనిపై ఆలయ నిర్వాహకులకు ఫిర్యాదు చేయగా.. హుండీలో పడినవన్నీ దేవుడికే సొంతమని చెప్పారు.చివరకు మొబైల్ ఫోన్‌లో ఉన్న సిమ్, మెమరీ కార్డు మాత్రమే అధికారులు అప్పగించారు. కానీ, హుండీలో పడిన ఏ వస్తువైనా దానిని ఆలయ ఖజానాలో జమచేస్తారని, అది దేవునికే చెందుతుందని అన్నారు. హుండీలో వేసిన ఏ కానుకైనా భగవంతునికే చెందడం తమ ఆలయ ఆచారమని, తిరిగి ఇవ్వాలని కోరడం తమ నిబంధనలు అనుమతించవని వివరించారు. అయినా నిబంధనల్ని క్షుణ్ణంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని అన్నారు. దీని గురించి తమిళనాడు దేవాదాయ శాఖ మంత్రి శేఖర్‌బాబు దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఈ అంశాన్ని తాను పరిశీలిస్తానని చెప్పారు.అప్పట్లో ఈ అంశం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. రాజకీయ పార్టీలు కూడా దీనిపై స్పందించాయి. హుండీలో బాంబు పడినా దేవుడుకే చెందుతుందా? అంటూ పలువురు విమర్శలు గుప్పించారు. అయితే, ఎట్టకేలకు హుండీలో వచ్చిన వస్తువులకు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. ఆలయ నిబంధన ప్రకారమే వేలంలో పాల్గొన్న దినేశ్.. రూ.10వేలకు తన ఐ-ఫోన్‌ని తిరిగి దక్కించుకోవడం విశేషం. ఆరు నెలల తర్వాత తన ఖరీదైన మొబైల్ ఫోన్ తిరిగి రావడంతో అతడి సంతోషానికి పట్టపగ్గాల్లేకుండా పోయింది.

## ట్రంప్ నైపుణ్యం కలిగిన సంధానకర్త.. ప్రజల దృష్టిని మరల్చేందుకే అలాంటి వ్యాఖ్యలు : ట్రూడో

న్యూఢిల్లీ-నవభూమి:అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, కెనడా ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. కెనడాను అమెరికా 51వ రాష్ట్రంగా చేయాలంటూ ట్రంప్ ఇటీవలే కీలక సూచన చేసిన విషయం తెలిసిందే. ఈ విషయంపై ఇద్దరు దేశాధినేతల మధ్య తీవ్ర వివాదం నెలకొంది. ట్రంప్ సూచనను ట్రూడో ఘాటుగా తిరస్కరించారు. యూఎస్‌లో కెనడా విలీనమయ్యే అవకాశమే లేదని ఇప్పటికే స్పష్టం చేసిన విషయం తెలిసిందే. మరోసారి అదే విషయంపై ట్రూడో స్పష్టతనిచ్చారు. సుంకాల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే ట్రంప్ విలీనం వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు.ఈ మేరకు ట్రంప్‌పై ట్రూడో కీలక వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ చాలా నైపుణ్యం కలిగిన సంధానకర్త అంటూ వ్యాఖ్యానించారు. అమెరికా ప్రజలు చమురు, సహజ వాయువు, విద్యుత్, స్టీల్, అల్యూమినియం, కలప, కాంక్రీట్ వంటివన్నీ కెనడా నుంచే కొనుగోలు చేస్తున్నట్లు గుర్తు చేశారు. తమ దిగుమతులపై 25 శాతం సుంకం విధిస్తానని ఆయన అంటున్నారు. అలా చేసే ముందు ప్రజల దృష్టిని మరల్చేందుకే విలీనం వ్యాఖ్యలు చేస్తున్నారంటూ ధ్వజమెత్తారు. అమెరికాలో కెనడా విలీనం ఎప్పటికీ జరగదని తేల్చి చెప్పారు. తమ ప్రజలు కెనడియన్లుగానే ఉండేందుకు ఇష్టపడతారని స్పష్టం చేశారు. టారిఫ్‌లు విధిస్తే వాటి ధరలు అకస్మాత్తుగా పెరిగే అవకాశం ఉందని ట్రూడో పేర్కొన్నారు.2018 వాణిజ్య వివాదం సమయంలో అమెరికా వస్తువులను లక్ష్యంగా చేసుకొని కెనడా కౌంటర్ టారిఫ్‌లను ఉపయోగించడాన్ని ఈ సందర్భంగా ట్రూడో ప్రస్తావించారు. అయితే, ఈ సారి తాము అలా చేయకూడదని అనుకుంటున్నట్లు స్పష్టం చేశారు. ఒకవేళ అలా చేస్తే కెనడియన్లకు ధరలను పెంచినట్లైతుందని.. వాణిజ్య సంబంధాలను కూడా దెబ్బతీస్తుందని ట్రూడో వివరించారు.
వివాదం ఏంటి..?..అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలుపొందిన ట్రంప్.. తాను అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మొదటిరోజే కెనడా, మెక్సికో, చైనా వస్తువులపై భారీ సుంకాలు విధిస్తానని ప్రకటించిన విషయం తెలిసిందే. అమెరికాలోకి అక్రమ వలసలు, మాదక ద్రవ్యాల స్మగ్లింగ్ నివారణకు ఇవి సహాయపడతాయని ఆయన చెప్పారు. మెక్సికో, కెనడాల నుంచి వచ్చే ప్రతి వస్తువుపై 25 శాతం సుంకం విధించే ఉత్తర్వులపై జనవరి 20 సంతకం చేస్తానని ట్రంప్ చెప్పారు. ఫెంటానిల్ స్మగ్లింగ్‌ను చైనా అరికట్టే వరకు ఆ దేశం నుంచి వచ్చే వస్తువులపై అదనంగా 10 శాతం సుంకం విధించాలనుకుంటున్నట్లు తెలిపారు.ఈ ప్రకటన తర్వాత ట్రంప్‌తో కెనడా ప్రధాని ట్రూడో భేటీ అయ్యారు. ఈ భేటీ సందర్భంగా ట్రూడోకు ట్రంప్ కీలక హెచ్చరికలు జారీ చేశారు. వలసలు, డ్రగ్స్ అక్రమ రవాణాలను సరిహద్దుల్లోనే కట్టడి చేయాలని, లేదంటే సుంకాలు పెంచుతామని హెచ్చరించారు. ఇందులో విఫలమైతే అమెరికాలో 51వ రాష్ట్రంగా చేరాలని సూచించారు. ఈ క్రమంలో 'గవర్నర్ ఆఫ్ కెనడా' అంటూ ట్రూడోపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు.ఇక ఇంతలో కెనడా పధాని ట్రూడో రాజీనామా చేయనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఆయన ప్రకటన తర్వాత ట్రంప్ మరోసారి కెనడాను 51వ రాష్ట్రంగా చేయాలనే ప్రతిపాదనను పునరుద్ఘాటించారు. అమెరికాలో 51వ రాష్ట్రంగా ఉండటం కెనడాలో చాలా మంది ప్రజలకు ఇష్టమేనని వ్యాఖ్యానించారు.



## ఫన్ బకెట్ భార్గవ్‌కి 20 ఏండ్ల కఠిన కారాగార శిక్ష

మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో తెలుగు యూట్యూబర్, ఫన్ బకెట్ భార్గవ్‌కి 20 ఏండ్ల జైలు శిక్ష పడింది. దీనిపై నేడు విచారణ జరిపిన విశాఖ జిల్లా పోక్సో కోర్టు భార్గవ్‌కి 20 ఏండ్ల కఠిన కారాగార శిక్షతో పాటు బాధిత బాలికకు రూ.4 లక్షల పరిహారం ఇవ్వాలంటూ తీర్పును వెల్లడించింది. టిక్‌టాక్‌లో కామెడీ వీడియోలు చేస్తూ ఫేమస్ అయ్యాడు భార్గవ్. అనంతరం ఫన్ బకెట్ అంటూ యూట్యూబ్‌లో ఫన్ వీడియోలు చేస్తూ గుర్తింపు తెచ్చుకున్నాడు. అయితే సోషల్ మీడియాలో వీడియోలు తీసే క్రమంలో మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. దీంతో ఆ బాలిక గర్భం దాల్చింది. అయితే ఈ విషయంపై బాలిక తల్లి 2021లో పెందుర్తి పోలీసులను ఆశ్రయించింది. దీంతో భార్గవ్‌పై కేసు నమోదు చేసిన పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు.గత 4 ఏండ్లుగా విశాఖ సిటీ దిశ ఏసిపి ప్రేమ్ కాజల్ ఆధ్వర్యంలో ఈ కేసు విచారణ కొనసాగగా.. బాలికను భార్గవ్.. చెల్లి పేరుతో లోబర్చుకొని గర్భవతిని చేసినట్లు తేలింది. దీంతో నేడు విశాఖ పోక్సో కోర్టు 20 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది.






## బాలకృష్ణ నా లక్కీఛార్మ్ అనేసిన ప్రగ్యాజైశ్వాల్!

ముంబై బ్యూటీ ప్రగ్యాజైశ్వాల్ తెలుగులో ఇప్పటికే చాలా సినిమాలు చేసింది. కానీ ఎన్ని సినిమాలు చేసినా నటసింహ బాలకృష్ణ సరసన నటించిన అఖండతో మాత్రం బాగా ఫేమస్ అయింది. తెలుగులో అమ్మడి క్రేజ్ పెరగడానికి కారణం బాలయ్య ఇమేజ్ అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. అమ్మడి పాపులారిటీ రెట్టింపు అయింది బాలయ్య అభిమానుల వల్లే. సంక్రాంతికి రిలీజ్ అవుతున్న డాకు మహారాజ్‌లోనూ నటించింది. అఖండ తాండవంలో కూడా హీరోయిన్‌గా ఎంపికైంది ప్రగ్యా. బాలయ్యను వదిలి వెళ్లలేక ఏడ్చేసిన పాప ఈ నేపథ్యంలో ఇటీవలే బాలయ్య కారణంగానే అవకాశాలు వస్తున్నాయనే ప్రశ్న ఆమె ముందుకు వెళ్లడంతో ఆయన తనకు ఎలాంటి రికమండీషన్లు ఇవ్వలేదని కూడా కుండ బద్దలు కొట్టేసింది. డాకు మహారాజ్‌లో ఛాన్స్‌కి కారణం దర్శకుడు బాబి అంది. కథలే తన దగ్గరకు వస్తునాయని..తాను వాటి దగ్గరకు వెళ్లడం లేదని తెలిపింది. ఈ నేపథ్యంలో తాజాగా బాలయ్య నా లక్కి ఛార్మ్ అంటూ ట్విస్ట్ ఇచ్చింది. బాలయ్యతో వరుసగా కలిసి పనిచేయడం ఓ గొప్ప అవకాశంగా భావిస్తుంది. అఖండ చిత్రం రాత్రికి రాత్రే తన రాతను మార్చేసిందంది. కోవిడ్ సమయంలో బోయపాటి పిలిచి ఇచ్చిన అవకాశంగా పేర్కొంది. ఆయన నుంచి పిలుపు రాగానే ముంబై నుంచి హ్యాండ్ బ్యాగ్‌తో హైదరాబాద్‌లో దిగిపోయానంది. కథ చెప్పిన గంటలోపే ప్రాజెక్ట్ ఖరారైందట. ఇప్పుడు అఖండ -2లోనూ తనని భాగం చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేసింది. ఇక బాలయ్యని బాల అని ముద్దుగా పిలిచే హీరోయిన్లలో ప్రగ్యాజైశ్వాల్ కూడా ఉంది.

ఆయన్ని సర్ అని పిలవడం ఇష్టం ఉండదని ఇటీవలే శ్రద్ధా శ్రీనాథ్ ఓ ఇంటర్వ్యూలో రివీల్ చేసిన సంగతి తెలిసిందే. సర్ అని పిలవడం కంటే బాల అంటేనే ఆయన ఎంతో సంతోషంగా ఫీలవుతారని తెలిపింది. ప్రగ్యా జైశ్వాల్ కూడా ఇదే విషయాన్ని గతంలో ఓ సందర్భంలో రివీల్ చేసింది.

## డాకు మహారాజ్ బిగ్ సర్ ప్రైజ్.. గేట్ రెడి



నందమూరి బాలకృష్ణ హీరోగా బాబీ దర్శకత్వంలో రూపొందిన డాకు మహారాజ్ చిత్రంపై అభిమానుల అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. బాలయ్య గత సినిమాలు వరుసగా హిట్ కావడంతో ఈ సినిమాపై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. గత ఏడాది సంక్రాంతికి ఎన్‌బికె వీరసింహ రెడ్డి సినిమాతో సాలీడ్ సక్సెస్ అందుకున్నారు. ఇక ఇప్పుడు డాకు మహారాజ్ తో తన కెరీర్ లోనే బిగ్గెస్ట్ సక్సెస్ అందుకోబోతున్నట్లు ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. ఇక శ్రద్ధా శ్రీనాథ్, ప్రగ్యా జైస్వాల్ హీరోయిన్‌గా నటించగా, ఊర్వశి రౌతేలా కీలక పాత్రలో కనిపించనుంది. ఇప్పటికే విడుదలైన పాటలు, ట్రైలర్ సినిమాపై మరింత ఆసక్తిని రేకెత్తించాయి. అయితే బాలయ్య మాస్ ఇమేజ్‌కు పూర్తి న్యాయం చేయలేదనే అభిప్రాయం ట్రైలర్‌పై వ్యక్తమైంది. అందుకే ఇప్పుడు మరో సర్ ప్రైజ్ ప్లాన్ చేశారు. నేడు గ్రాండ్ గా రిలీజ్ ఈవెంట్ కు రంగం సిద్ధమైంది. అనంతపురంలో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించాలని అనుకున్న విషయం తెలిసిందే. కానీ బుధవారం రాత్రి తిరుపతిలో జరిగిన విషాదకర ఘటన కారణంగానే ప్రీ రిలీజ్ ఈవెంట్ రద్దు చేయాల్సి వచ్చింది. దీంతో నేడు సాయంత్రం హైదరాబాద్‌లోని ఐటీసీ కోహినూర్ హోటల్‌లో కొత్త ఈవెంట్ ప్లాన్ చేశారు. ఈ ఈవెంట్‌లో మరో ట్రైలర్‌ను రిలీజ్ చేయనున్నారు. ఈ ట్రైలర్ పూర్తిగా మాస్ ఆడియన్స్‌ను లక్ష్యంగా చేసుకుని రూపొందించారని సమాచారం. బాలయ్య అభిమానుల కోసం ప్రత్యేకంగా ఈ ట్రైలర్‌లో మాస్ డైలాగ్‌లు, హై ఓల్టేజ్ యాక్షన్ సన్నివేశాలు ఉన్నాయని అంటున్నారు. డాకు మహారాజ్ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేయనున్నారు. తమన్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఇప్పటికే ట్రైలర్‌కు హైలైట్‌గా నిలిచింది. బాలయ్యను వదిలి వెళ్లలేక ఏడ్చేసిన పాప సితార ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను నిర్మించారు. రాయలసీమ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం యాక్షన్ ఎలిమెంట్స్‌తో పాటు బాలయ్య మార్క్ మాస్ మసాలాతో ప్రేక్షకులకు పండుగ వాతావరణాన్ని కలిగిస్తుందనే నమ్మకంతో ఉన్నారు. ఈరోజు విడుదల కానున్న ట్రైలర్ గురించి చిత్ర బృందం ఫుల్ కాన్ఫిడెంట్‌గా ఉంది. ఈ ట్రైలర్ బాలయ్య అభిమానులకు కిక్ ఇచ్చే విధంగా ఉండబోతుందంటున్నారు. “బాలయ్య సినిమా ట్రైలర్ అంటే ఇదీ, రియల్ రిలీజ్ ట్రైలర్ అంటే ఇదీ” అని మేకర్స్ బజ్ క్రియేట్ చేస్తున్నారు. సాయంత్రం వరకు ఈ ట్రైలర్ కోసం అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు.

ప్రస్తుతానికి డాకు మహారాజ్ విడుదలకు ముందు రాయలసీమలో ప్రత్యేకంగా నిర్వహించాల్సిన ఈవెంట్ రద్దు కావడంతో హైదరాబాద్ ఈవెంట్ ద్వారా ఆ లోటును పూడ్చాలని మేకర్స్ భావిస్తున్నారు. బాలయ్య మాస్ ఇమేజ్‌ను పక్కాగా క్యాష్ చేసుకునే విధంగా ఈ సినిమా వసూళ్లను రాబట్టబోతోందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## జిమ్‌లో గాయపడిన రష్మిక.. ఇప్పుడెలా ఉందంటే.?

నేషనల్ క్రష్ రష్మిక మందన్నాకి ప్రమాదం జరిగింది. రష్మిక జిమ్‌లో ఎక్సర్‌సైజ్ చేస్తుండగా.. కాలికి గాయం అయినట్లు సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. ఈ విషయంపై డాక్టర్‌ను కలువగా.. గాయం చిన్నదే అని.. పెద్దగా ప్రమాదం లేదని చెప్పినట్లు తెలుస్తుంది. అయితే ఒక వారం పాటు రెస్ట్ తీసుకోవాలని సూచించినట్లు సమాచారం. దీంతో రష్మిక ప్రస్తుతం ఇంట్లో ఉండి రెస్ట్ తీసుకుంటున్నట్లు సమాచారం.

ఇటీవలే పుష్ప 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ భామ బ్లాక్ బస్టర్ హిట్‌ని అందుకుంది. ఇప్పటికే యానిమల్‌తో హిట్‌ని ఖాతాలో వేసుకున్న ఈ భామకి పుష్ప 2 తోడవడంతో రష్మిక రేంజ్ ఒక్కసారిగా పెరిగిపోయింది. మరోవైపు ఈ ఏడాది రష్మిక నటిస్తున్న చిత్రాలలో చావా(సినిమా ఒకటి. విక్కీ కౌశల్ హీరోగా వస్తున్న ఈ సినిమా మహరాష్ట్ర యోధుడు ఛత్రపతి శివాజీ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమా రాబోతుంది. ఇదే కాకుండా సల్మాన్ ఖాన్ కథానాయకుడిగా వస్తున్న సికిందర్ చిత్రంలో కూడా కీలక పాత్రలో నటిస్తుంది ఈ భామ.



## వైలెంట్ మేకర్‌కు బన్నీ ఫోన్ కాల్!



అల్లు అర్జున్ ఇప్పుడు జాతీయ స్థాయిలో తన మార్కెట్‌ను మరింత విస్తరించుకుంటున్నారు. పుష్ప 2 తో 1800 కోట్ల భారీ కలెక్షన్లు రాబట్టిన బన్నీ, తన కెరీర్‌ను మరో రేంజ్ కు తీసుకెళ్లే పనిలో ఉన్నారు.ఈ జర్నీలో అతను టాలెంటెడ్ దర్శకులు, టెక్నీషియన్స్‌తో చర్చలు జరుపుతూ, వారికి ఎల్లప్పుడూ సపోర్ట్‌గా ఉండడం మరొక ఆసక్తికరమైన విషయం. ఇక మలయాళ ఇండస్ట్రీపై ప్రత్యేకమైన ఆసక్తి కలిగిన అల్లు అర్జున్, అక్కడి టాలెంట్‌ను గుర్తించి ప్రోత్సహించడం మరో విశేషం. కరణ్ జోహార్‌పై కంగన మరో దాడి లేటెస్ట్ మలయాళం చిత్రపరిశ్రమలో సంచలనం సృష్టించిన వైలెంట్ ఫిల్మ్ మేకర్ ను బన్నీ ప్రత్యేకంగా అభినందించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం మార్కో అనే సినిమా మోస్ట్ వైలెంట్ ఫిల్మ్ గా వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. ఈ చిత్ర దర్శకుడు హనీఫ్ అదేని పని తీరు, కథనం పట్ల ఓ వర్గం ఆడియెన్స్ షాక్ అవుతున్నారు. డైరెక్టర్ ఏంటీ మరీ ఇంత వైల్డ్ గా ఉన్నాడనే మీమ్స్ కూడా వస్తున్నాయి. ఇక ఈ క్రమంలో అల్లు అర్జున్ అతని మేకింగ్ విధానంపై పాజిటివ్‌గా స్పందించినట్లు తెలుస్తోంది. దర్శకుడు హనీఫ్‌కు స్పెషల్‌గా ఫోన్ చేసి మరీ అభినందించారట. చిత్రంలో ఉన్న హై ప్రొడక్షన్ వాల్యూస్, కథ బలం అలాగే ఉన్ని ముకుందన్ అదిరిపోయే నటన సినిమాను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లాయని చెప్పారని తెలుస్తోంది. ఇక మార్కో చిత్రంలో ఉన్ని ముకుందన్ ప్రధాన పాత్రలో నటిస్తూ, తన నటనతో ప్రేక్షకులను కట్టిపడేశారు. ఈ చిత్రంలో మార్కో పీటర్ అనే వ్యక్తిగా తన సోదరుడి హత్యకు ప్రతీకారం తీర్చుకోవడానికి ప్రయత్నం చేసాడు, దాని ఆసక్తికరమైన కథన శైలి ప్రేక్షకులను అగ్రెస్సివ్‌గా కుదిపేసింది. హనీఫ్ అదేని దర్శకత్వ ప్రతిభతో తెరకెక్కిన ఈ సినిమా 20 రోజుల్లోనే రూ.55 కోట్లు వసూలు చేసి బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. టెక్నికల్ విజన్, గ్రిప్పింగ్ స్క్రీన్‌ప్లేతో ప్రేక్షకులకు అదిరిపోయే అనుభవాన్ని అందించిందనే కామెంట్స్ వస్తున్నాయి. మలయాళ సినిమా ఇండస్ట్రీలో అద్భుత విజయం సాధించిన ఈ చిత్రంపై బన్నీ చూపిన ఆసక్తి, అభిమానులకు మరింత ముచ్చట కలిగించింది. ఇకపోతే, పుష్ప: ది రైజ్ తో భారీ విజయం అందుకున్న అల్లు అర్జున్, తన తదుపరి చిత్రం కోసం త్రివిక్రమ్‌తో కలిసి పనిచేయడానికి సిద్ధమవుతున్నారు.

## నాపై విషప్రయోగం జరిగింది: జోకోవిచ్



**ఇ-మెల్‌బోర్న్-నవభూమి;** టెన్నిస్ స్టార్ నోవాక్ జోకోవిచ్(సంచలన ఆరోపణ చేశారు. తనపై విషప్రయోగం జరిగినట్లు పేర్కొన్నాడు. 2022లో మెల్‌బోర్న్‌లోని ఓ హోటల్‌లో తనకు విషపూరిత ఆహారం ఇచ్చినట్లు చెప్పాడు. సీసం, పాదరసం కలిసి ఉన్న ఆహారాన్ని ఇచ్చి తనను ఇబ్బందిపెట్టినట్లు తెలిపారు. కోవిడ్ వ్యాక్సిన్ వేసుకోని కారణంగా.. ఆ ఏడాది ఆస్ట్రేలియా నుంచి అతన్ని డిపోర్ట్ చేసిన విషయం తెలిసిందే.

మాజీ నెంబర్ వన్ ప్లేయర్ జోకోవిచ్ వీసాను రద్దు చేసి అతన్ని ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో ఆడకుండా వెనక్కి పంపించేశారు. అయితే ఆ ఏడాది జరిగిన ఘటన గురించి తాజాగా జీక్యూ మ్యాగ్జిన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించాడు.కోవిడ్ టీకా వేసుకోని కారణంగా.. మెల్‌బోర్న్ హోటల్‌లో తనను నిర్బంధించారని, ఆ సమయంలో తనకు ఆరోగ్యపరమైన సమస్యలు ఉత్పన్నం అయ్యాయని, మెల్‌బోర్న్ హోటల్‌లో తనకు ఇచ్చిన ఆహారంలో కలుషితం ఉన్నట్లు గుర్తించానన్నాడు. సెర్బియాకు తిరిగి వచ్చిన తర్వాత కొన్ని గుర్తించానని, కానీ ఆ విషయాన్ని పబ్లిక్‌గా చెప్పలేదని, ఎందుకంటే తన శరీరంలో అధిక స్థాయిలో ఖనిజం ఉన్నట్లు గుర్తించానన్నాడు. తన బాడీలో అధిక మోతాదులో లెడ్, మెర్క్యూరీ ఉన్నట్లు తెలిపాడు. విషపూరిత ఆహారాన్ని ఇచ్చారా అని అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. అదొక్కటే మార్గంగా కనిపిస్తున్నట్లు అతను చెప్పాడు.

## హిందీ జాతీయ భాష కాదు : రవిచంద్రన్ అశ్విన్



**చెన్నై-నవభూమి:** భారత దిగ్గజ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఓ కార్యక్రమంలో పాల్గొన్న అశ్విన్.. హిందీ జాతీయ భాష కాదని వ్యాఖ్యా నించారు ప్రస్తుతం ఆయన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. తమిళనాడు రాజధాని చెన్నైలోని ఓ ప్రైవేటు కళాశాల స్నాతకోత్సవానికి అశ్విన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడి విద్యార్థులతో సరదాగా ముచ్చటించారు. ఇంగ్లీష్, తమిళ్, హిందీ భాషల గురించి విద్యార్థులను ప్రశ్నించారు. అయితే, హిందీ భాష గురించి ఒకరిద్దరి నుంచి మాత్రమే సమాధానం వచ్చింది. దీనిపై స్పందించిన క్రికెటర్.. 'హిందీ అధికారిక భాష మాత్రమే. జాతీయ భాష కాదు' అంటూ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి.కాగా, రవిచంద్రన్ అశ్విన్ ఇటీవలే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా బ్రిస్బేన్‌లో జరిగిన మూడవ టెస్టు చివరి రోజు అశ్విన్ తన రిటైర్మెంట్ ప్రకటించేశాడు. టెస్టు కెరీర్‌లో అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా నిలిచాడు అశ్విన్. అతను 106 టెస్టుల్లో 24 యావరేజ్‌లో 537 వికెట్లు తీసుకున్నాడు. అనిల్ కుంబ్లే తర్వాత రెండో స్థానంలో ఉన్నాడతను.

## హ్యాట్రిక్ సిరీస్ వేటలో



**రాజ్‌కోట్-నవభూమి:** గతేడాది ముగిసిన టీ20 ప్రపంచకప్ తర్వాత స్వదేశంలో న్యూజిలాండ్, వెస్టిండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లను గెలుచుకుని జోరు మీదున్న భారత మహిళల జట్టు మరో సమరానికి సిద్ధమైంది. శుక్రవారం నుంచి రాజ్‌కోట్ వేదికగా ఐర్లాండ్‌తో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భాగంగా తొలి వన్డే జరుగనుంది. గత రెండు సిరీస్‌లను దక్కించుకుని జోరు మీదున్న టీమ్‌ఇండియా.. ఐర్లాండ్‌నూ చిత్తు చేసి హ్యాట్రిక్ సాధించాలని ఉవ్విళ్లూరుతోంది. ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి భారత్‌లో జరగాల్సి ఉన్న మహిళల వన్డే వరల్డ్‌కప్ జరుగనున్న నేపథ్యంలో జట్టులో చోటు ఆశిస్తున్న యువ క్రికెటర్లకు, తమ స్థానాన్ని పటిష్ఠం చేసుకునేందుకు సీనియర్లకు ఈ సిరీస్ సదావకాశం. భారత్‌తో తొలిసారి ద్వైపాక్షిక సిరీస్ ఆడుతున్న ఐర్లాండ్.. ఆతిథ్య జట్టుకు పోటీనిచ్చేందుకు సిద్ధమైంది.

**మంధాన.. జోరు సాగనీ..**

ఈ సిరీస్‌లో రెగ్యులర్ సారథి హర్మన్‌ప్రీత్ కౌర్‌కు సెలక్టర్లు విశ్రాంతినిచ్చిన నేపథ్యంలో స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన జట్టును నడిపించనుంది. ఇటీవలి కాలంలో పరిమిత ఓవర్ల ఫార్మాట్‌లో ఆమె మంచి ఫామ్‌లో ఉంది. వరుసగా ఐదు అర్ధ శతకాలు సాధించిన ఆమె జోరు కొనసాగించాలని చూస్తోంది. షఫాలీ వర్మకు ఈ సిరీస్‌లోనూ చోటు దక్కని నేపథ్యంలో ప్రతీకతో కలిసి మంధాన ఇన్నింగ్స్‌ను ఆరంభించనుంది.


Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**